
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 28, సెప్టెంబర్ 2025 16 పేజీలు




## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీక బతుకమ్మ పండుగ



16లో...

## మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్లు

2లో..




- ఎన్నికల సంఘం జారీచేసిన జీవోల ప్రకారం రిజర్వేషన్ల ఖరారు
- రాజకీయ పక్షాల నాయకుల సమక్షంలో లాటరీ పద్ధతిలో ఖరారు చేసిన అధికారులు
- సూర్యాపేట జిల్లాలో 23 జెడ్పిటిసి 235 ఎంపీటీసీ స్థానాలు
- నల్లగొండ జిల్లాలో 33 జెడ్పిటిసి 353 ఎంపీటీసీ స్థానాలు
- రిజర్వేషన్ల ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు గ్రామాల్లో ప్రారంభమైన ఎన్నికల హడావుడి
- యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జడ్పిటిసి 178 ఎంపీటీసీ స్థానాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

## స్థానికం మరింత ఆలస్యం

2లో..

- బీసీ రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- అక్టోబర్ 8 కి విచారణ వాయిదా

*భువనగిరి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో కీలక ప్రకటన వెలువడింది .దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో శనివారం జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. గవర్నర్ వద్ద రిజర్వేషన్ బిల్లు పెండింగ్‌లో ఉండగానే ప్రభుత్వం జీవో (ఆదేశాలు) జారీ చేయడం సరైన పద్ధతి కాదని హైకోర్టు స్పష్టం చేసింది.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌పై కూడా కోర్టు స్పందించింది. అవసరమైతే ఎన్నికలను వాయిదా వేసి, చట్టపరమైన ప్రక్రియను పూర్తిచేయాలని సూచించింది.కోర్టుల జోక్యం ఉండకూడదనుకుంటే, ప్రభుత్వం ఎన్నికలను కనీసం 10 రోజులు వాయిదా వేయాలని హైకోర్టు సూచించింది.





## ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించడమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి కోమటిరెడ్డి

*నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 27 :*

పేదవారెవరు గుడిసెల్లో నివసించరాదన్నదే తమ ప్రభుత్వ లక్షని, అందుకే ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

8లో...






## ఉగ్రరూపం దాల్చిన మూసి

2లో..

- బీబీనగర్ పోచంపల్లి మధ్య రాకపోకలు బంద్
- మండలం వ్యాప్తంగా అలుగులు పోస్తున్న చెరువులు

*బీబీనగర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

వరుసగా కురుస్తున్న వర్షాలతో మూసి ఉగ్రరూపం దాల్చి ఉధృతంగా ప్రవహిస్తున్నది. మూసి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో బీబీనగర్ పోచంపల్లి మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి.



## సంస్కృతికి మకుటం.. సంబరాల పాఠం..



7లో...

- రెండో తరగతి తెలుగు వాచకంలో బతుకమ్మ పాటలు

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :*

చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువును, సంస్కృతిని నేర్పించాలనే ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలనిస్తోంది. ఈ మేరకు ప్రాథమిక తరగతుల్లోని తెలుగు పాఠ్యపుస్తకాల్లో ఒక్కో తరగతిలో ఒక్కొక్క సంస్కృతి, సంప్రదాయాలు, ప్రభుత్వ పథకాలపై విద్యార్థులకు అవగాహన కలిగించేలా పాటలు, పాఠ్యాంశాలు పొందుపరిచారు.

# మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ల ఖరారు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియ వేగవంతమైంది. ఇప్పటివరకు బీసీలకు 42!! రిజర్వేషన్లు కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లభించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వము ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల అమలు నిమిత్తం జీవో నంబర్ 9 జారీ చేయడంతో రిజర్వేషన్ల ప్రక్రియ ఊపు అందుకుంది. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వము బీసీలకు ఇచ్చిన హామీ జీవో విడుదల ద్వారా అమలు చేసింది. కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన మాట నిలుపుకున్నారు. 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి శాసనసభలో బిల్లు పెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ అమలు చేయకపోవడంతో ఇక రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసి ఎన్నికలు జరిపేందుకు సమాయత్తమైంది. బీసీలు కొంతకాలంగా చేసిన సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. ఢిల్లీలో ఆందోళనలు చేపట్టినప్పటికీ రాష్ట్రంలో బీసీలంతా ఐక్యత రాగాన్ని చాటినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీల రిజర్వేషన్లకు సంబంధించి అమలుకు అనుమతి ఇవ్వకపోవడంతో ఇక రాష్ట్ర ప్రభుత్వము బీసీలకు ఇచ్చిన హామీని నిలుపుకునేందుకు కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసేందుకు జీవో జారీ చేసి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసే దిశగా పావులు కదిపింది. ఈ నేపథ్యంలోనే శనివారము మండల స్థాయిలో మహిళా వార్డు సభ్యులకు సంబంధించి లాటరీ పద్ధతిలో వార్డుల కేటాయింపు వివిధ రాజకీయ పక్షాల నాయకుల సమక్షంలో నిర్వహించారు. ప్రత్యేక అధికారులు, మండల పరిషత్తు అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో మహిళలకు వార్డుల కేటాయింపు జరిగింది. అదేవిధంగా రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో ఎంపీటీసీలు, సర్పంచులకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియ లాటరీ పద్ధతిలో రాజకీయ పక్షాల నాయకుల సమక్షంలో పూర్తి చేశారు. ఆర్డీవోలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ప్రత్యేక అధికారులు ఆధ్వర్యంలో ఈ రిజర్వేషన్లు నిర్ణయించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎంపీపీలు, జడ్పీటీసి లకు సంబంధించి రిజర్వేషన్లను కలెక్టర్, ఇతర అధికారుల సమక్షంలో నిర్ణయించారు. ముందుగా జడ్పీటిసి, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నందున ఆయా స్థానాల రిజర్వేషన్లకు సంబంధించి ప్రతిపాదనలను సిద్ధం చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపారు. ఒక్కసారిగా రిజర్వేషన్ల ప్రతిపాదనలు ప్రకటించడంతో గ్రామాల్లో రాజకీయ వేడి ప్రారంభమైంది. ఎక్కడ చూసినా రిజర్వేషన్ల చర్చ కొనసాగుతుంది. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. ఆయా మండలాలకు సంబంధించి ఎంపీపీల రిజర్వేషన్ ప్రతిపాదనలు ఈ విధంగా ఉన్నాయి. అనంతగిరి మండల ఎంపీపీ ఎస్సీ జనరల్ కు ప్రతిపాదించారు. ఆత్మకూర్ ఎస్ బీసీ జనరల్, చిలుకూరు జనరల్, చింతలపాలెం బీసీ మహిళ, చివ్వెంల జనరల్, గరిడేపల్లి బీసీ జనరల్, హుజూర్నగర్ ఎస్సీ మహిళా, జాజిరెడ్డిగూడెం(అర్వపల్లి) జనరల్, కోదాడ బీసీ జనరల్, మద్దిరాల జనరల్ మహిళ, మఠంపల్లి బీసీ జనరల్, మేళ్లచెరువు బీసీ మహిళ, మోతే ఎస్టీ జనరల్, మునగాల ఎస్సీ జనరల్, నడిగూడెం బీసీ మహిళ, నాగారం బీసీ మహిళ, నేరేడుచర్ల బీసీ జనరల్, నూతనకల్ ఎస్సీ జనరల్, పాలకీడు జనరల్ మహిళ, పెన్పహాడ్ బీసీ మహిళ, సూర్యాపేట ఎస్సీ మహిళ, తిరుమలగిరి ఎస్టీ జనరల్, తుంగతుర్తి ఎస్టి మహిళకు రిజర్వ్ చేస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపారు. జిల్లాలో 23 జెడ్పీటిసి స్థానాలు ఉన్నాయి. వాటి రిజర్వేషన్ల ప్రతిపాదనలు ఈ విధంగా ఉన్నాయి. అనంతగిరి జెడ్పీటిసి స్థానం ఎస్సి జనరల్ కు రిజర్వ్ చేస్తూ ప్రతిపాదనలు ప్రతిపాదనలు ప్రతిపాదన పంపారు. ఆత్మకూర్ ఎస్ బీసీ మహిళ, చిలుకూరు జనరల్, చింతలపాలెం బీసీ మహిళ, చివ్వెంల జనరల్, గరిడేపల్లి బీసీ జనరల్, హుజూర్నగర్ ఎస్సీ మహిళా, జాజిరెడ్డిగూడెం(అర్వపల్లి) జనరల్ మహిళా, కోదాడ బీసీ జనరల్, మద్దిరాల ఎస్సీ జనరల్, మఠంపల్లి జనరల్ మహిళ, మేళ్లచెరువు బీసీ మహిళ, మోతే ఎస్టీ మహిళా, మునగాల ఎస్సీ జనరల్, నడిగూడెం బీసీ జనరల్, నాగారం బీసీ జనరల్, నేరేడుచర్ల బీసీ మహిళ, నూతనకల్ ఎస్సీ మహిళా, పాలకీడు జనరల్, పెన్ పహాడ్ బీసీ జనరల్, సూర్యాపేట బీసీ మహిళ, తుంగతుర్తి ఎస్టి జనరల్, తిరుమలగిరి ఎస్టీ జనరల్ కు రిజర్వేషన్ చేస్తూ ప్రతిపాదనలు పంపారు. ఇది ఇలా ఉండగా నల్లగొండ జిల్లాలో 33 మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల ఎంపీపీ, జడ్పీటిసి స్థానాల రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఎలక్షన్ సంఘానికి పంపారు. నల్లగొండ జిల్లాలో 33 జడ్పీ స్థానాల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రతిపాదనలు పంపారు. నల్లగొండ జిల్లాలో 33 జెడ్పీటిసి స్థానాలు 353 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 23 జడ్పీటిసి స్థానాలు 235 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జెడ్పీటిసి స్థానాలు 178 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 4388 వార్డులు నల్గొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు7494 వార్డులు యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు 3704 వార్డులు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 73 మండలాలు ఉన్నాయి. 1782 గ్రామపంచాయతీలు 15,586 వార్డులు ఉన్నాయి. ఎంపీటీసీ, జడ్పీటిసి రిజర్వేషన్లను జీవో నెంబర్ 41 ప్రకారం, సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్లు జీవో నెంబర్ 42 ప్రకారం నిర్ణయించారు. ఎన్నికల సంఘం వేరువేరుగా జీవోలు విడుదల చేయడంతో రిజర్వేషన్ల ప్రక్రియ ప్రతిపాదనలు రూపొందించారు. లాటరీ పద్ధతిలో రాజకీయ పార్టీల సమక్షంలో మహిళా రిజర్వేషన్లు ఖరారు చేశారు. మహిళలకు 50 శాతం సీట్లు కేటాయిస్తూ రిజర్వేషన్లు నిర్ణయించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన జీవోల్లో పేర్కొన్న అంశాల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ సంక్షేమ శాఖ జారీ చేసిన జీవోకు అనుగుణంగా చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర జనాభాలో 56.33!! బీసీ జనాభా ఉన్నట్లు గతంలో డెడికేటెడ్ బీసీ కమిషన్ నివేదిక సమర్పించిన నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తూ జీవో జారీ చేశారు. అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో లాటరీ పద్ధతిలో రిజర్వేషన్లకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేశారు.నల్లగొండ జిల్లాలో 33 మండలాలకు సంబంధించి ఎంపీపీ, జడ్పీటిసి రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. అధికారులు చేసిన రిజర్వేషన్ల ప్రతిపాదనలు విడుదల చేశారు. అడవిదేవులపల్లి ఎంపీపీ, జెడ్పీటిసి స్థానాలు జనరల్ మహిళలకు రిజర్వేషన్ చేస్తూ ప్రతిపాదించారు. అనుమల ఎంపీపీ, జడ్పీటిసి బీసీ మహిళకు, చందంపేట్ ఎంపీపీ, జడ్పీటిసి జనరల్ కు రిజర్వేషన్ చేశారు. చండూరు ఎంపీపీ జనరల్, జడ్పీటిసి జనరల్ మహిళకు, చింతపల్లి ఎంపీపీ బీసీ జనరల్, జడ్పీటిసి బీసీ జనరల్, చిట్యాల ఎంపీపీ జనరల్, జడ్పీటిసి జనరల్, దామరచర్ల ఎంపీపీ, జడ్పీటిసి జనరల్ కు రిజర్వేషన్ చేశారు. దేవరకొండ ఎంపీపీ ఎస్టీ మహిళ, జడ్పీటిసి ఎస్టీ జనరల్, గట్టుప్పల్ ఎంపీపీ బీసీ మహిళ, జడ్పీటిసి బీసీ జనరల్, గుడిపల్లి ఎంపీపీ, జడ్పీటిసి బీసీ మహిళకు, గుండ్లపల్లి ఎంపీపీ ఎస్టీ జనరల్, జడ్పీటిసి ఎస్టీ మహిళ, గుర్రంపోడు ఎంపీపీ బీసీ మహిళ జెడ్పీటిసి బీసీ జనరల్, కనగల్ ఎంపీపీ, జడ్పీటిసి జనరల్ మహిళ, కట్టంగూర్ ఎంపీపీ, జడ్పీటిసి ఎస్సీ మహిళ, కేతేపల్లి ఎంపీపీ బీసీ మహిళ, జడ్పీటిసి బీసీ జనరల్, కొండమల్లేపల్లి ఎంపీపీ, జడ్పీటిసి ఎస్టీ జనరల్, మాడుగుల పల్లి ఎంపీపీ బీసీ జనరల్, జడ్పీటిసి బీసీ మహిళ, మర్రిగూడ ఎంపీపీ, జడ్పీటిసి బీసీ మహిళ, మిర్యాలగూడ ఎంపీపీ బీసీ జనరల్ జడ్పీటిసి బీసీ మహిళ, మునుగోడు ఎంపీపీ, జడ్పీటిసి ఎస్సీ జనరల్, నకిరేకల్ ఎంపీపీ ఎస్సీ మహిళా, జడ్పీటిసి ఎస్సి జనరల్, నల్గొండ ఎంపీపీ, జడ్పీటిసి బిసి మహిళ, నాంపల్లి ఎంపీపీ బీసీ జనరల్ జడ్పీటిసి బీసీ మహిళ, నార్కెట్పల్లి ఎంపీపీ ఎస్సీ జనరల్ జడ్పీటిసి ఎస్సీ మహిళా, నేరేడు గొమ్ము ఎంపీపీ, జడ్పీటిసి జనరల్ మహిళ, నిడమనూరు ఎంపీపీ, జడ్పీటిసి ఎస్సీ జనరల్, పీఏ పల్లి ఎంపీపీ ఎస్టీ మహిళ, జెడ్పీటిసి ఎస్టీ జనరల్, పెద్దవూర ఎంపీపీ ఎస్టీ జనరల్, జడ్పీటిసి ఎస్టీ మహిళ, శాలిగౌరారం ఎంపీపీ, జడ్పీటిసి బీసీ జనరల్, తిప్పర్తి ఎంపీపీ, జడ్పీటిసి ఎస్సీ మహిళా, తిరుమలగిరి సాగర్ ఎంపీపీ జనరల్ మహిళ, జడ్పీటిసి జనరల్, త్రిపురవరం ఎంపీపీ, జడ్పీటిసి బీసీ జనరల్, వేములపల్లి ఎంపీపీ, జడ్పీటిసి బీసీ జనరల్ కు రిజర్వేషన్ చేస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేశారు.చట్టం ప్రకారం ముందుకెళ్లాలని హైకోర్టు ఆదేశం బీసీ రిజర్వేషన్ల పెంపుపై చట్టం ప్రకారమే ప్రభుత్వం ముందుకెళ్లాలని హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్లో ఉన్నప్పుడు జీవో ఇవ్వడము సరికాదని వ్యాఖ్యానించింది. జస్టిస్ విజయసేన్ రెడ్డి జస్టిస్ అభినందన్ కుమారులతో ఏర్పాటైన బెంచి విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవా ది మయూర్ రెడ్డి తన వాదనలు వినిపించారు. రిజర్వేషన్లు 50!! దాటడం రాజ్యాంగ విరుద్ధమని స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని మయూర్ రెడ్డి వివరించారు. బీసీలకు 42!! రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెం గారి మాధవరెడ్డి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత పిటిషన్లు దాఖలు అయితే కోర్టులు జోక్యం చేసుకోలేవు. ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే పిటిషన్లు దాఖలు చేసినందున విచారించవచ్చని హైకోర్టు పేర్కొంది. ప్రభుత్వం తరఫున ఎజీ కోర్టుకు హాజరయ్యారు. ప్రభుత్వ ఆలోచన ఏంటో చెప్పాలని ఏజీని కోర్టు పేర్కొంది. తదుపరి విచారణ అక్టోబర్ 8వ తేదీకి ధర్మాసనం వాయిదా వేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు అయింది.

## ఆశావహుల్లో టెన్షన్ ...టెన్షన్

గత కొంతకాలంగా రిజర్వేషన్ల ప్రకటనపై నెలకొన్న రాజకీయ నాటకీయ పరిణామాలకు శుక్రవారం ప్రభుత్వం తెరదించుతూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు సారథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాలకు సంబంధించిన ఎంపీపీ ,జడ్పీటిసి స్థానాలకు రిజర్వేషన్లను అఖిలపక్షాల నేతల సమక్షంలో ప్రకటించారు. మహిళా రిజర్వేషన్ స్థానాలను మాత్రం ప్రతి కేటగిరిలో 2019లో జరిగిన మహిళా రిజర్వేషన్ల స్థానాల్లో మినహాయించి మిగిలిన స్థానాల్లో మహిళలకు డ్రా పద్ధతిలో రిజర్వేషన్లను కేటాయించారు. ఇదే విధానంలో ఎంపీపీ, జడ్పీటిసి ,సర్పంచ్, ఎంపీటీసీ ,వార్డు సభ్యులకు రిజర్వేషన్లను ప్రకటించారు.యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాలకు మండల పరిషత్ అధ్యక్షుల స్థానాలు, జడ్పీటిసి సభ్యుల స్థానాలకు రిజర్వేషన్లు ఇలా ఖరారయ్యాయి.అడ్డగుడూరు మండలంలోఎంపిపి (బిసి), జడ్పీటిసి (బిసి జనరల్),ఆలేరు మండలంలోఎంపిపి (బిసి మహిళ)జడ్పీటిసి (బిసి మహిళ),ఆత్మకూరు (ఎం) మండలంలోఎంపిపి (బిసి జనరల్),జడ్పీటిసి (బిసి మహిళ),భూదాన్ పోచంపల్లి మండలంలోఎంపిపి (బిసి మహిళ)ఖిజడ్పీటిసి (బిసి జనరల్),భువనగిరి మండలంలోఎంపిపి (జనరల్),జడ్పీటిసి (జనరల్ మహిళ),బీబీ నగర్ మండలంలోఎంపిపి (జనరల్ మహిళ),జడ్పీటిసి (జనరల్ ),బొమ్మల రామరం మండలంలోఎంపిపి (ఎస్ టి),జడ్పీటిసి (ఎస్ టి),చౌటుప్పల్ మండలంలోఎంపిపి (బిసి మహిళ),జడ్పీటిసి (బిసి మహిళ),గుండాల మండలంలోఎంపిపి (బిసి జనరల్),జడ్పీటిసి ( బిసి జనరల్),మోటాకొండూరు మండలంలోఎంపిపి (బిసి జనరల్),జడ్పీటిసి (జనరల్ మహిళ),మోత్కుర్ మండలంలోఎంపిపి (ఎస్ సి ),జడ్పీటిసి ( ఎస్సి జనరల్),నారాయణపూర్ మండలంలోఎంపిపి ( జనరల్),జడ్పీటిసి (జనరల్ ),రాజపేట మండలంలోఎంపిపి ( ఎస్ సి మహిళ),జడ్పీటిసి (ఎస్ సి మహిళ),రామన్నపేట మండలంలోఎంపిపి (ఎస్ సి),జడ్పీటిసి ( ఏస్సి ),తుర్కపల్లి మండలంలోఎంపిపి (జనరల్),జడ్పీటిసి ( జనరల్ మహిళ)ఖివలిగొండ మండలంలోఎంపిపి (జనరల్ మహిళ),జడ్పీటిసి ( బిసి జనరల్)ఖియాదగిరిగుట్ట మండలంలో ఎంపిపి ( జనరల్ మహిళ),జడ్పీటిసి (జనరల్ )ల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ అధికారులు అఖిలపక్షాల నేతల సమక్షంలో అధికారికంగా ప్రకటన చేశారు.

## స్థానికం మరింత ఆలస్యమే

భువనగిరి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో కీలక ప్రకటన వెలువడింది .దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో శనివారం జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. గవర్నర్ వద్ద రిజర్వేషన్ బిల్లు పెండింగ్లో ఉండగానే ప్రభుత్వం జీవో (ఆదేశాలు) జారీ చేయడం సరైన పద్ధతి కాదని హైకోర్టు స్పష్టం చేసింది.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్పై కూడా కోర్టు స్పందించింది. అవసరమైతే ఎన్నికలను వాయిదా వేసి, చట్టపరమైన ప్రక్రియను పూర్తిచేయాలని సూచించింది.కోర్టుల జోక్యం ఉండకూడదనుకుంటే, ప్రభుత్వం ఎన్నికలను కనీసం 10 రోజులు వాయిదా వేయాలని హైకోర్టు సూచించింది.బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వ స్పష్టమైన నిర్ణయం ఏంటో తెలియజేయాలని హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ ఆమోదం లభించకముందే తీసుకున్న నిర్ణయాలు తరువాత వివాదాలకు దారితీయవచ్చని కోర్టు హెచ్చరించింది.విచారణలో ప్రభుత్వ తరఫు న్యాయవాదులు రిజర్వేషన్ల అమలు కోసం తీసుకున్న చర్యలను వివరించగా, పిటిషనర్ల తరఫు న్యాయవాదులు చట్టపరమైన లోపాలను ఎత్తిచూపారు. ఈ అంశంపై మరిన్ని వాదనలు విన్న హైకోర్టు, తదుపరి విచారణకు అక్టోబర్ 8కి వాయిదా వేసింది. గత వారం రోజులుగా స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం పల్లెల్లో వేడెక్కినట్లు కనిపించింది. శనివారం ఏకంగా ఏ గ్రామ పంచాయతీ ఏ కేటగిరికి ,ఏ జడ్పీటిసి స్థానం ,ఏ మండల పరిషత్ స్థానం, ఏ వార్డు స్థానం ఏ సామాజిక వర్గానికి రిజర్వేషన్లు దక్కుతుందో అఖిల పక్షాల నేతల సమక్షంలో అధికారికంగా అధికారులు ప్రకటన చేశారు .దీంతో రిజర్వేషన్లు తమకు అనుకూలంగా కలిసి వచ్చాయని భావించిన స్థానిక నేతలకు బీసీ రిజర్వేషన్ల జీవో జారీపై శనివారం సాయంత్రం హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేయడంతో కొంత నిరుత్సాహం నింపినట్లయ్యింది. దీంతో ఎన్నికల వాతావరణం ఒక్కసారి చల్లబడ్డట్లు కనిపిస్తుంది.

## ఉగ్రరూపం దాల్చిన మూసి

బీబీనగర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

వరుసగా కురుస్తున్న వర్షాలతో మూసి ఉగ్రరూపం దాల్చి ఉదృతంగా ప్రవహిస్తున్నది. భారీ వర్షాలతో మూసి ఉదృతంగా ప్రవహిస్తుండడంతో బీబీనగర్ పోచంపల్లి మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. మండల వ్యాప్తంగా ఉన్న పలు చెరువులు అలుగులు పోస్తున్నాడంతో ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. మండలంలోని మక్తనంతారం, రుద్రవెల్లి, భట్టుగూడెం గ్రామాల మీదుగా ప్రవహించే మూసి ఉగ్రరూపంతో ఎన్నడూ లేని విధంగా ఉదృతంగా పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహిస్తున్నది. మండలంలోని రుద్రవెల్లి గ్రామ శివారులో గల మూసి వంతెన పై నుండి మూసి పరవళ్ళు తొక్కుతూ ప్రవహించడంతో బీబీనగర్ పోచంపల్లి మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. ముందస్తుగా ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రుద్రవెల్లి వద్ద పోలీసులు బారికేడ్లులను ఏర్పాటు చేసి నిఘా కోసం పోలీసులను ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న పలుచెరువులు అలుగురు పోయడంతో ప్రజలు గాళాలతో చేపలు పట్టుకుంటున్నారు. ప్రజలు మూసి పరవళ్ళు తొక్కుతున్న దృశ్యాలను చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.



# దసరాకు ఊరు వెళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

### మండల ప్రజలందరికీ దసరా, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

### గుడిపల్లి ఎస్సై డి నరసింహులు



**పెద్ద అడిశర్లపల్లి, 27 సెప్టెంబర్ ప్రభాతవార్త:** దసరా, బతుకమ్మ పండుగ సెలవుల నేపథ్యంలో ప్రజలు తమ తమ స్వగ్రామాలకు వెళుతుంటారు, ఈ సమయంలో తాళాలు వేసిన ఇళ్లలోనే లక్ష్యంగా చేసుకొని దొంగలు రెచ్చిపోయే ప్రమాదం ఉంది ఇలాంటి ఘటనలు ఉమ్మడి పీఏపల్లి మండలం లో చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గుడిపల్లి ఎస్సై డి నరసింహులు సూచిస్తున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరప్రాంతాలకు వెళ్లేవారు ఇంటి అడ్రస్సు ఫోన్ నెంబర్ స్థానిక పోలీస్ స్టేషన్లలో ఇవ్వాలని మీ ఇంటిని గమనించాలని ఇరుగు పొరుగు వారికి చెప్పడం మంచిది,ఇంటికి సీసీ కెమెరాలు సెటప్ చేసి ఆన్లైన్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని డివిఆర్ ను రహస్య ప్రాంతంలో ఏర్పాటు చేయాలి, ఊరు వెళ్తే బంగారం వెండి ఇతర విలువైన ఆభరణాలు నగదు ఇంట్లో ఉంచవద్దు వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంకు లాకర్లో భద్రపరచడం లాంటివి చేయాలి, ఇల్లుకు నాసిరకం తాళాలు వాడొద్దు నాయనమైన తాళం వేసి తర్వాత తలుపు కనిపించకుండా పరదా ఏర్పాటు చేయాలి, ఇంట్లోనే ఒక గదిలో విద్యుత్తు లైట్ వెలిగేలా చూసుకోవాలి, మీ ఇంటి దగ్గర మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు స్నేహితులకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పండి, సెక్యూరిటీ వ్యవస్థ ద్వారా ఇంటర్నెట్ అను సంధానం ఉన్న మీ మొబైల్ నుంచి ఇంటి పరిసరాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించవచ్చు ప్రధాన ద్వారానికి ఇనుప గ్రిల్ ఏర్పాటు చేసుకోవాలి, ఇంటి తాళాలు కామన్ ఏరియా, డ్రెస్సింగ్ టేబుల్ లో కబోర్డ్ లో చెప్పులు స్టాండ్ పరుపులు దిండ్ల కింద అల్మారులపై ఉంచకుండా మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో ఉంచడం మంచిది, బీరువా తాళాలు బీరువాపైన గాని దుస్సుల కింద ఇంట్లో పెట్టొద్దు, వాహనాలు ఇంటి వద్దనే పార్కు చేసి ద్విచక్ర వాహనాలను హ్యాండిల్ లాక్ చేసి తాళాలు వెంట తీసుకెళ్లాలి వీలైతే చక్రాలకు చేన్లో తో కూడా లాక్ వేయడం మంచిది, సొంత ఊరు విహార యాత్రలకు వెళ్లే విషయం సోషల్ మీడియాలో పంచుకోవద్దు, కాలనీలో అనుమానా స్పదంగా తిరిగే వారి పైన 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలి. మండలంలోని ప్రజలందరూ పైన తెలిపిన సూచనలను పాటించి గుడిపల్లి పోలీస్ శాఖకు సహకరిస్తానని గుడి పల్లి ఎస్ఐ నరసింహులు కోరారు.

# ఆర్ఆర్ఆర్ కోసం రైతుల నుండి బలవంతంగా భూములు లాక్కోవద్దు

### కలెక్టరేట్ ధర్నా లో తుమ్మ ప్రభుత్వం స్పందించకుంటే

### అక్టోబర్ 6న సీఎం ఇల్లు ముట్టడి



**నల్గొండ కలెక్టరేట్ సెప్టెంబర్ 27, ప్రభాత వార్త:** రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం పేరుతో రైతుల నుండి బలవంతంగా భూములు లాక్కోవద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రీజినల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. పెద్దవారు, పలుకుబడి కలిగిన వారు, పెత్తందారుల భూముల జోలికి వెళ్లకుండా అలైన్‌మెంట్‌ను మార్చారని విమర్శించారు. దీంతో పేద రైతులు భూములు కోల్పోతున్నారని అన్నారు. రైతులతో మాట్లాడకుండా, నోటీసులు ఇవ్వకుండా సర్వే నెంబర్లను బ్లాక్ చేస్తున్నారని చెప్పారు. భూమిని నమ్ముకుని బతుకుతున్న రైతులకు సరైన భరోసా ఇవ్వడం లేదన్నారు. భూమిని కోల్పోతే వారికి పరిహారం ఏం ఇస్తారో చెప్పడం లేదని అన్నారు. అందుకే భూమిని ఇవ్వడానికి వారు సిద్ధంగా లేరని వివరించారు. ఆర్ఆర్ఆర్‌తోపాటు దానిచుట్టూ రింగ్ రైలు వస్తుందంటున్నారని చెప్పారు. దానిచుట్టూ చెట్లు నాటడానికి అదనంగా భూమి అవసరం చెప్తున్నారని అన్నారు. ఆర్ఆర్ ఆర్, రింగ్ రైలు, చెట్లు నాటేందుకు సుమారు 40 వేల నుంచి 45 వేల ఎకరాల భూమి అవసరమని అంచనాలున్నాయని వివరించారు. దీంతో వేల మంది రైతులు నిర్వాసితులవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఆమోదం లేకుండా భూమిని తీసుకోవడం సరైంది కాదన్నారు. ఎకరా రూ.2 కోట్లు, రూ.3 కోట్లు, రూ.5 కోట్లు ఉంటే, ప్రభుత్వం రూ.20లక్షలు ఇస్తామంటున్నదని అన్నారు. దాని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. ఇంకోవైపు పెత్తందారుల భూములను వదిలేసి పేదల భూముల ను తీసుకుంటున్నదని విమర్శించారు. ఇదే అమలైతే ప్రతిఘటన పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతులకు భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాధ్యం కాకుంటే బహిరంగ మార్కెట్ ధరకు అదనంగా మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని కోరారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సూచించారు. అభివృద్ధి పేరుతో ప్రజల ఆస్తులను లాక్కోవడం అన్యాయం పరిశ్రమలు, ప్రాజెక్టులు, రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పేరుతో ప్రజల ఆస్తులను వారి ఆమోదం లేకుండా లాక్కోవడం అన్యాయమని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలని అక్టోబర్ 6న సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, చిన్నపాక లక్ష్మీనారాయణ, నల్లగొండ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, కొండ అనురాధ, చింతపల్లి మర్రిగూడ, మునుగోడు మండల కార్యదర్శిలు ఉడుగుండ్ల రాములు, ఏర్పుల యాదయ్య, సాగర్ల మల్లేష్, పోలే సత్యనారాయణ అడ్వకేట్ ప్రమీల రామలింగాచారి, శ్రీనివాస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**డిండి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త,** నేటి ఆధునిక యుగానికి అనువు గా యువతకు ఉద్యోగావకాశాలు, జీవనోపాధి కల్పించే విధంగా శిక్షణ కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. డిండి మండల కేంద్రంలో ఐటిఐ కళాశాలలో ఉపాధి,శిక్షణశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సాంకేతిక కేంద్రం (టాటా టెక్నాలజీ వారి సౌజన్యంతో) నిర్మించిన నూతన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ భవనాన్ని శనివారం ఎమ్మెల్యే బాలునాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను 2,867 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం టాటా వారి సౌజన్యంతో ప్రారంభం చేసిందని, ఒక అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కు 44.42 కోట్ల ఖర్చు అయిందన్నారు. తెలంగాణ లో భారత దేశంలోనే స్కిల్ ఇండియా యూనివర్సిటీ స్థాపించిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, టిజిఐసి మేనేజర్ ప్రకాశం,మండల తహాశీల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపల్ రాధాకృష్ణ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, పార్టీ యువజన విభాగం అధ్యక్షులు గడ్డమీదిసాయి, పార్టీ నాయకులు రామ్, కిరణ్, లక్ష్మీపతి ,వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, ఖలీమ్, ఈశ్వరయ్య, పోషాల్, లక్ష్మణ్, లక్ష్మారెడ్డి, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతంగా మూసి వాగు

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27** కురుస్తున్న భారీ వర్షాల వల్ల మూసీ నది ప్రవాహం అత్యధికంగా రావడంతో నార్కెట్పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన మూసి వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. పైన కురుస్తున్న వర్షాల వల్ల మూసి ప్రవాహం పెరిగిందని అధికారులు తెలిపారు. అమ్మనుబోలు మోత్కూరు గ్రామాలను కలుపుతూ ఉన్న బ్రిడ్జి క్రింది వాగు ఉదృతంగా ప్రవహించడంతో ప్రయాణికులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు పోలీసులు కోరారు.



## నేరాలు-దారుణాలు

# వేదమంత్రాలతో గోమాత సీమంతం

### సెప్టెంబర్ 27 ప్రభాతవార్త తిప్పర్తి



గోమాతకు చీరే సారే పెట్టి సీమంత నిర్వహించిన తిప్పర్తి వాసులు దోర్నాల నగేష్ శిరీషలను పలువురి మన్ననలు అందుకున్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని నగేష్ శిరీష వృత్తిరీత్యా కిరాణా వ్యాపారం ఈ దంపతులు గత ఐదు సంవత్సరాలుగా ఆవులను పెంచుకుంటున్నారు ఇటీవల ఆవు గర్భం దాల్చడంతో తన ఇంటి ఆడబిడ్డగా భావించి తన చుట్టాలను గ్రామంలో ఉన్న మహిళలను పిలిచి ఘనంగా అర్చకులు కృష్ణయ్య ఆధ్వర్యంలో వేదమంత్రాలతో పసుపు కుంకుమ రాశి పూలు అలంకరించడమే కాక ఆవు కొమ్ములకు పూలదండలు కట్టి గాజులు వేశారు ఆపై చీర సమర్పించి పండ్లు బెల్లం కూరగాయలు శనిగ చెక్క కొబ్బెర ఒడి నింపి సీమంత వేడుక ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దోర్నాల రాజ్యం. వీర్లపాటి రజిత. రేపాలఉమామహేశ్వరి. నాలా హేమలత. గుండా శశాంత. కొండా విజయలక్షి ౘ. బ్రహ్మదేవర స్వాతి. పలువురు మహిళలు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### లయన్స్ క్లబ్ జిల్లా జిఈటి సభ్యులు ఎర్ర శంభులింగారెడ్డి



**కట్టంగూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త,** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా జిఈటి సభ్యులు ఎర్ర శంభు లింగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఈదులూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ముగ్గురు వైద్యులు 150 మంది రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. క్లబ్ సభ్యులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, ఈదులూరు మాజీ సర్పంచ్ అయితగోని నారాయణ, క్లబ్ సభ్యులు తవిడబోయిన నరసింహ, మద్ది ఉపేందర్ రెడ్డి, మంగదుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆర్ఎంపి వైద్యులు సాంబయ్య, భవాని ప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మేడి ముత్తమ్మ మృతికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఘననివాళులు

### కట్టంగూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త,



బిఆర్ఎస్ పట్టణ సీనియర్ నాయకులు మేడి రాములు(టైలర్ రాములు) మాతృమూర్తి మేడి ముత్తమ్మ ఇటీవల మృతి చెందగా శనివారం జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వేడి ముత్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నివాళులు అర్పించిన వారిలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహగౌడ్, నోముల వెంకటేశ్వర్లు, పెద్ది మల్లేష్ గౌడ్, అంతటి శ్రీను, అయితగోని సైదులుగౌడ్, కత్తుల నరేందర్, మేడి రాములు, పోతరాజు నగేష్, మేడి వెంకన్న, మునుగోటి ఉత్తరయ్య, జిల్లా యాదయ్య, మేడి శంకరయ్య, ఎరుకల శ్రీను, జూనియర్ మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించాలి

కోదాడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించాలని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. శనివారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా పట్టణంలోనీ ప్రధాన రహదారిపై గల ఆయన విగ్రహానికి అన్ని పార్టీల నాయకులు పద్మశాలి సేవా సంఘం సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారని ఆయన కొనియాడారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలన్నారు. ఈకార్యక్రమంలో పైడిమరి సత్తిబాబు, కందుల కోటేశ్వరరావు, మేదర లలిత, సంగిశెట్టి గోపాల్, కొంగర నరసింహారావు, నక్క చంద్రం, గోలి నాగరాజు, పిండిప్రోలు శ్రీను, చిట్టిప్రోలు గిరిప్రసాద్, గొర్రె రాజే ష్, నరేష్, వీరభద్రం, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

చిలుకూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గిరిబాబు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమకారుడు అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ముక్కపాటి నరసింహారావు మండల పరిషత్తు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో వార్డుల కేటాయింపు


నడిగూడెం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. మండలంలో కొత్త గ్రామపంచాయతీ తో కలుపుకొని 16 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మండల ప్రత్యేక అధికారి సతీష్, ఎంపీడీవో మల్సూ ర్ ఆధ్వర్యంలో మహిళలకు వార్డులు కేటాయింపుగాను లాటరీ పద్ధతిని అవలంబించారు. లాటరీ పద్ధతిలో వార్డులను కేటాయించారు. గ్రామపంచాయతీలలో ఉన్న వార్డులలో మహిళలకు కేటాయించాల్సి న వార్డులను లాటరీ పద్ధతిలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్కుమార్, ఎంపీఓ విజయకుమారి, మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకట్ రెడ్డి, టిడిపి అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు పల్లా నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి

నడిగూడెం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



ప్రధాని నరేంద్ర మోడి జన్మదిన వేడుకలు సందర్భంగా మండలంలోని వల్లాపురం గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో శనివారం వికలాంగులకు, వృద్ధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి, కన్వీనర్ వంగవీటి శ్రీనివాస్రావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశం లోని ప్రతి పౌరుడికి సంక్షేమఫలాలు అందేలా కృషిచేస్తుందని అన్నారు. దేశ రక్షణ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది తెలిపారు. నరేంద్ర మోడి జన్మదిన స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా 50 మంది వికలాంగులను శాలువలతో సన్మానించారు. బిజెపి ప్రభుత్వం వికలాంగుల సమస్యలు పరిష్కరించాడానికి ఎళ్లా వేళలా కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జ్ ఒరుగంటి పురుషోత్తం రావు, పాలకీడు పార్టీ ఇంచార్జ్ పలురెడ్డి బాస్కరరెడ్డి, దయాకర్, సుంకర లింగారెడ్డి, వట్టికూటి పాపయ్య, ఆదురి సైదిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయానికి నిదర్శనం బతుకమ్మ

కోదాడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయానికి బతుకమ్మ నిదర్శనమని, సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థి దశ నుండి తెలుసుకుని, ఆచరించాలని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అన్నారు. శనివారం కళాశాలలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ ఉత్స వాలలో అమ్మవారు రూపాలైనటువంటి తొమ్మిది అవతారాలను విద్యార్థినులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థినులు స్వయంగా బతుకమ్మలను పేర్చడం, తెలంగాణ సంస్కృతి కిని మేళవింపు చేయడం అభినందనీయమని ఆయన చరవాణి ద్వారా విద్యార్థినీలను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి కి ప్రతీకైన బతుకమ్మ ను విద్యార్థినులు స్వయంగా పేర్చడం స్త్రీ ల ఔన్నత్యాన్ని చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, వివిధ విభగాధీ పతులు, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి

నడిగూడెం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్ర మోడి జన్మ దిన వేడుకలు సందర్భంగా మండలంలోని వల్లాపురం గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో శనివారం వికలాంగులకు, వృద్ధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, కన్వీనర్ వంగ వీటి శ్రీనివాస్ రావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశం లోని ప్రతి పౌరుడికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తుందని అన్నారు. దేశ రక్షణ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది తెలిపారు. నరేంద్ర మోడి జన్మదిన స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా 50 మంది వికలాంగులను శాలువలతో సన్మానించారు. బిజెపి ప్రభుత్వం వికలాంగుల సమస్యలు పరిష్కరించాడానికి ఎళ్లా వేళలా కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జ్ ఒరుగంటి పురుషోత్తం రావు, పాల కీడు పార్టీ ఇంచార్జ్ పలురెడ్డి బాస్కర రెడ్డి ,గ్రామ నాయకులు దయాకర్, సుంకర లింగారెడ్డి, వట్టి కూటి పాపయ్య, ఆదురి సైదిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నడిగూడెం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



మండలంలోని చెన్నకేశవపురం గ్రామానికి చెందిన కాటూరు సైదమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారము రామచంద్రాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ గోసుల రాజేష్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులకు రూ 5000 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అనంతుల ఉపేందర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లయ్య, జానయ్య, పిచ్చయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శం కావాలి

నడిగూడెం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో మల్సూ ర్, కార్యాలయ సిబ్బంది లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారుడు బాపూజీ అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన ఆశయాలు ఆదర్శం కావాలన్నారు. తెలంగాణ ఉద్యమంతో పాటు క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పాల్గొన్నారని అన్నారు. చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేసి చేతివృత్తుల వారిని ఆదుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనం

మునగాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



శ్రీ లలిత త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు అమ్మవారు ఆరవ రోజు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆరు రోజులుగా వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రతిరోజు పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మునగాల మండల పరిధి లోని పలు గ్రామాల్లో కొలువైన అమ్మవారికి ప్రత్యేక శ్రద్ధతో అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కుంకుమార్చన కార్యక్రమం శాస్త్ర యుక్తంగా పూజలు చేశారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో పలుచోట్ల అన్నప్రసాదవితరణ చేపట్టారు.

## సర్పంచులు, ఎంపీటీసీల రిజర్వేషన్లు ఖరారు

చిలుకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



చిలుకూరు మండలంలోని 17 గ్రామ పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులకు సంబంధించి అధికారులు రిజర్వేషన్లు శనివారం ప్రకటించారు. వీటిలో మహిళా రిజర్వేషన్లు లాటరీ పద్ధతిలో రిజర్వేషన్ చేశారు. ఎంపీపీ, జడ్పిటిసి రెండు జనరల్ అయ్యాయి. మండలం లోని ఆచార్యులగూడెం(ఎస్సీ ), ఆర్లగూడెం(జనరల్), బేతవోలు(బిసి), చిన్నారి గూడెం(ఎస్సీ మహిళ), జేపీ గూడెం (ఎస్టీ మహిళతండా(ఎస్టీ) దూదియా తండా( జనరల్) జానకి నగర్( జనరల్ మహిళ) శీతల తండా( జనరల్) కొండాపురం( ఎస్సీ) మాధవ గూడెం( బీసీ మహిళ) నారాయణపురం( బీసీ మహిళ) పోలేని గూడెం( బీసీ) రామాపురం( బీసీ జనరల్) సీతారామపురం( బీసీ మహిళ) సర్పంచుల స్థానాలు కేటాయించారు.

**ఎంపీటీసీలు ఇలా:** ఆర్లే గూడెం(జనరల్), బేతవోలు1(బిసి), బేతవోలు 2(జనరల్)చిన్నారిగూడెం(ఎస్సీ మహిళ)చిలుకూరు 1 బీసీ మహిళ చిలుకూరు 2 ( బిసి) దూదియా తండా(జనరల్)జెర్రిపోతుల గూడెం(ఎస్టీ) కొండాపురం( బిసి)నారాయణపురం(బీసీమహిళ)రామాపురం ( ఎస్సీ) లకు కేటాయించారు.

# ప్రభుత్వం విద్యా, వైద్యానికి పెద్దపీట: ఎంపీ రఘు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:*

ప్రజా పాలనలో ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. శనివారం హాలియాలోని సుమారు 40 కోట్ల రూపాయలతో నిర్మించిన ఏటీసీ సెంటర్ ను ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి విద్యకు ప్రాముఖ్యతను ఇస్తూ ఆ శాఖను తన దగ్గరే ఉంచుకొని మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సాంకేతిక విద్యతోనే యువతకు ఉపాధి సాధ్యమని భావించి రాష్ట్రంలో నూతనంగా ప్రభుత్వం మరియు టాటా కంపెనీ సంయుక్తంగా ఏటీసీ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. దీంతో యువకులు నూతన టెక్నాలజీని నేర్చుకొని స్వయం ఉపాధి పొందడానికి దోదపడుతుందన్నారు. నా పార్లమెంట్ పరిధిలో నాలుగు ఏటీసీ సెంటర్లు ఏర్పాటు చేశారని యువకులు ఏటీసీ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా



ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం జానారెడ్డి మరియు వారి కుమారులు పనిచేస్తున్నారని ఎక్కడ ఉన్నా ఆలోచన అంతా నెల్లికల్ లిఫ్టు పనుల వేగవంతం కోసం, గిరిజనులకు పట్టా భూములు ఇవ్వడం, ఇండ్లు నిర్మాణం, తదితర సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు ఎంపీ, ఎమ్మెల్సీ ఏటీసీ సెంటర్లో ఉన్న అధునాతన పరికరాలను, ఇంజన్లను, మోటార్లను, ఎలక్ట్రికల్ వెహికల్స్ లను పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, ఇరిగి పెద్దులు, వెంపటి శ్రీనివాస్, కమిషనర్ రామదుర్గారెడ్డి, తాసిల్దార్ రఘు, గౌని రాజ రమేష్ యాదవ్, పిల్లి ఆంజనేయులు, జూపల్లి శ్రీనివాస్, పోచం వెంకట్రెడ్డి, భానుచందర్ రెడ్డి, నాగరాజు, రాజేందర్రెడ్డి, కొండారెడ్డి, పాండునాయక్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పరామర్శ: అనుముల గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుందూరు భరత్ రెడ్డి కుటుంబాన్ని ఎంపీ రఘువీర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కాకునూరి నారాయణ గౌడ్, కుందూరు వెంకటరెడ్డి, చింతల చంద్రరెడ్డి, చెరుకూరి కిరణ్ కుమార్, రాజేందర్రెడ్డి, నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, ఆంజనేయులు, ఈదయ్య, జగన్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలిమలి దశల పోరుకెరటం కొండా : ఎంపీ రఘువీర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:*

తెలంగాణ తొలిమలి దశల పోరుకెరటం, మూడు తరాల ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. అనుమల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శనివారం కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ అనే వారు మూడు తరాల ఉద్యమ వారధిగా, స్వాతంత్ర్య పోరాటం నుండి మలితర తెలంగాణ ఉద్యమం వరకు సుదీర్ఘ కాలం పని చేశారన్నారు. ఆయన దోపిడీ రహిత సమాజం,



కుల ఆధార వ్యత్యాసాలు లేనివి, ప్రాంతీయ అసమానతలు లేని ప్రజాస్వామ్యం, పీడిత బలహీనుల పక్షం, ప్రత్యేక తెలంగాణ సాధన కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, నిడమానూరు మార్కెట్ కమిటీ అధ్యక్షులు అంకతి సత్యం, మిట్టపల్లి వాసులు, గౌని రాజా రమేష్ యాదవ్, కుందూరు రాజేందర్ రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, రావుల రాంబాబు,వెంపటి శ్రీనివాస్, సభావాత్ పాండు నాయక్, చెరుపల్లి ముత్యాలు, ఉంగరాల శ్రీను , మహమ్మద్ మజారుద్దీన్ నకరే కంటి సైదులు ,గడ్డం రమణయ్య, నామని సుధాకర్, కోట నాగిరెడ్డి, గద్దె నాగరాజు, పొదిల కృష్ణ ఎస్కే అన్వర్, పోషం వెంకట్రెడ్డి, అలుగుల రమణారెడ్డి, వర్కాల శ్రీనివాస్ రెడ్డి, ఎడవల్లి సోమశేఖర్,సర్దార్ నాయక్, కందుల మదన్ రెడ్డి కొంగరి శ్రీనివాసు, గడ్డం కృష్ణయ్య, ఐటి పాముల శ్రీనివాస్, గడ్డం లింగయ్య, ముసిని యాదగిరి, వర్కాల సుధాకర్ రెడ్డి,దుండిగల్ నరసింహ, వట్టి కోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలకు వెళ్లలేని విద్యార్థులకు.ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యను సద్వినియోగం..చేసుకోండి..



*నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 27*

నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశాల మేరకు2025 26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, పెద్దవూర మండల విద్యాధికారి తరి రాములు ఆధ్వర్యంలో!!!!శనివారం నందికొండ మున్సిపల్ ఆఫీసులో!!!!ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ కు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని!!!స్థానిక వార్డ్ ఆఫీసర్స్ !!!మున్సిపల్ సిబ్బందితోకలసి సమావేశం నిర్వహించినట్టు!!!మండల విద్యాధికారి తరి రాములు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ!!!పాఠశాలకు, కళాశాలకు వెళ్లలేని అభ్యర్థులు, గృహిణిలు, ఉద్యోగం చేస్తున్న వారు ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ అనేది చక్కని అవకాశమనిఈ సర్టిఫికెట్లు సాధారణ పదో తరగతి, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లతో సమానమని అన్నారు.

అడ్మిషన్స్ కొరకు!!!దరఖాస్తు గడువును సెప్టెంబర్ 30 వరకు పెంచినట్లు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా సెప్టెంబర్ 30 వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు. పదవ తరగతిలో ప్రవేశానికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని ఇంటర్మీడియట్ లో ప్రవేశానికి పదవ తరగతి సర్టిఫికెట్ తో పాటు 15 సంవత్సరాలు నిండి ఉండాలని ఆయన అన్నారు

## లాటరీ పద్ధతిన మహిళ వార్డుల రిజర్వేషన్లు



*త్రిపురారం. ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా రెండవ సాధారణ( స్థానిక సంస్థల ) ఎన్నికలకు ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం రొటేషన్ పద్ధతిలో వార్డు మహిళ రిజర్వేషన్లను లాటరీ పద్ధతిలో ఖరారు చేసినట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి తెలిపారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలలో గల 270 వార్డులకు గాను నిర్దేశిత రేషియో ప్రకారం మహిళా రిజర్వేషన్లు నిర్ధారించినట్లు ఆమె తెలిపారు. వార్డు సభ్యుల మహిళా రిజర్వేషన్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి పారదర్శకంగా చేపట్టి ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, అనుము ల శ్రీనివాస్ రెడ్డి, పామోజు వెంకటాచారి, కార్యాలయ పర్యవేక్షకులు ఊర్మిళ, స్థానిక పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేందర్, జూనియర్ అసిస్టెంట్లు మహేష్, సరిత తదితరులున్నారు.

## ఎడమ కాలువ నీటి విడుదల ఆపివేత

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 27*

సాగర్ఎడమ కాలువకు అధికారులు గురువారం మధ్యాహ్నం నుంచి నీటి విడుదల నిలిపి వేశారు. ప్రాజెక్టు నీటి నిల్వలు పెరగడం ఒకకారణం అయితే!!!!పెద్దదేవులపల్లి!!!ఇతర ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వస్తున్న కారణంగా ఆయకట్టు రైతులకు ఎడమ కాలువ నీరు అధికమవడంతో సాగర్ ఎడమ కాలువకు!!!నీటి విడుదలను ఆపివేసినట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు ఆంధ్ర అధికారులు కుడికాలువ ద్వారా యధావిధిగా నీటి విడుదలను కొనసాగిస్తున్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

*పెద్దవూర సెప్టెంబర్ 27 ప్రభాత వార్త*



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని తాసిల్దార్ శాంతి లాల్ అన్నారు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్క రిం చుకొని శనివారం ఆయన తహసిల్దార్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వతంత్ర సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ సాధన కోసం ముందుండి పోరాడి నవ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు నాగమణి, మోనిక, అనూష, రవి, కంప్యూటర్ ఆపరేటర్ రాజశేఖర్, రాజేష్, కోట అంజి పాల్గొన్నారు

## ఘనంగా లలిత సహస్ర పారాయణం



*ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 27:*

మండల కేంద్రంలోని గ్రేట్ వే స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్స వాలల్లో భాగంగా ఆరవ రోజూ దుర్గ మాత శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి గా దర్శనం మిచ్చారు ప్రధాన అర్చకులు చిలకమర్రి మురళి ధర చార్యులు హరిప్రియ దంపతులు అమ్మవారి ని అబుర పరిచేలా శ్రీలలిత దేవిగా అలంకరించారు అనంతరం వేద మంత్రాలతో గుంటోజు బ్రహ్మ చారి జానకమ్మ దంపతులచే పూజ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి మహిళలచే లలిత సహస్రనామాలు పారాయణం చేయించారుఈ కార్యక్రమం లో వెన్నపూసల శ్రీనివాసరెడ్డి శాగం పద్మావతి వెన్నపూసల పద్మా కవిత శ్రీలత హేమలత సృజన గోపి కృష్ణ గోపి నాథ్ ప్రశాంత్ నితిన్ బ్రహ్మం సంపత్ చెన్నకేశవ రెడ్డి సందీప్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి వద్ద ఎంపీ రఘువీర్ రెడ్డి పూజలు



*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:*

బొడ్రాయి బజారు వద్ద నవగణపతి యూత్ ఆధ్వర్యంలో, బస్టాండ్ వద్ద ఫ్రెండ్షిప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు ప్రత్యేక పూజ నిర్వహించారు. అమ్మవారు కామాక్షి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం కమిటీ నిర్వాహకులు ఎంపీ రఘువీర్ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ, మాజీ నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్, ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పాండు నాయక్ , నిమ్మల జనార్దన్ రెడ్డి, వర్కల సుధాకర్ రెడ్డి, పొదిల కృష్ణ, కమిటీ సభ్యులు సురభి హరిబాబు, పిల్లి వెంకట్, కర్రెడ్ల నరసింహ, పున్న రవి, బుర్రి సందీప్, పెంచలయ్య, విజయ్ ప్రకాష్, వినయ్, వెంకట్, చింటూ, నరి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాత వార్త: హుజూర్నగర్ పట్టణంలో శనివారం పద్మశాలి కుల సంఘాల ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతిని పబ్లిక్ క్లబ్ ఎదురుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటా నికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పద్మ శాలి సంఘం జిల్లా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు మాట్లాడు తూ స్వాతంత్ర సమర యోధుడు న్యాయవాది, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ సూరీడు కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నా రు.92 ఏళ్ల వయస్సులో సైతం తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి న ధీరుడు అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో పద్మశాలి సంఘం నాయ కులునాయకులు గజ శివ, నామ ని చంద్రశేఖర్, దీకొండ వెంకటేశ్వ ర్లు పిండిప్రోలు కోటేశ్వరరావు, కలకుంట్ల సైదులు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, బీసీ సంఘం నాయకులు ధూళి పాల శ్రీనివాస్, చేపూరి నరసింహా చారి, ఇందిరా, అజీజ్ పాషా, పాల్గొన్నారు

## శ్రీ లలితా త్రిపురా సుందరి దేవి అమ్మవారి కి వైభవంగా పాల అభిషేకములు

మేళ్ళచెర్వు సెప్టెంబర్ 27 ప్రభాత వా

స్థానిక శ్రీ దుర్గా దేవి ఆలయంలో శనివారందసరా నవరాత్రుల ఉత్సవముల 6వ రోజు కార్యక్రమాలలో భాగంగా అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పాల అభిషేకములు సామూహిక కుంకుమార్చనలు శ్రీ చక్ర అర్చనలు మంగళహారతులు శ్రీ హనుమత్ మహా విద్యా హోమములు అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు భజనలు వైభవంగా జరిగాయి. అమ్మవారికి 5 రకాల తీపి పదార్థములు అల్లం గారెలు నైవేద్యముగా ఆరగింపు చేశారు. శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి శ్రీ కోదండరామాలయంలో మండలంలోని అన్ని గ్రామాలలో 6వ రోజు దసరా నవరాత్రుల ఉత్సవములు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమాలలో చండీ ఉపాసకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ లలితా ఉపాసకులు యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ విద్యా ఉపాసకులు వీణ సాయి శ్రీనివాస వెంకటరామ శర్మ కొంకపాక శివవిష్ణు వర్ధన శర్మ శివ ధనుంజయ శర్మ, సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసు దేవా చార్యులు, భట్టర్ శేషు స్వర్ణ యాజి వెంకట నారాయణ వామ దేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారా చార్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సీనియర్ సివిల్ జడ్జి కి ఘన సన్మానం

హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని బూరుగడ్డ శ్రీ శ్యాలి కంద ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి ఆలయ పాలక వర్గ సభ్యులు హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్ కు ఘన సన్మానం చేశారు . సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్ శనివారం స్వామి వారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం అర్చకులు జడ్జికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు . ఈ సంధర్భంగా ఆలయ చైర్మన్ గురవయ్య గౌడ్, ఈ వో ఎంపీ లక్ష్మణరావు లు స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు . కార్యక్రమంలో ధర్మకర్త లు హరీష్, సిబ్బంది కిరణ్, ఉపేందర్ ,రమేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సన్మానం చేసిన బిజెపి నాయకులు



చండూరు,27సెప్టెంబర్,ప్రభాతవార్త: భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ పుట్టినరోజు నుండి తలపెట్టిన సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతాపార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బిజెపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శాగ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సేవాపక్షాన్ని పురస్కరించుకొని 15రోజులపాటు మొక్కలు నాటడం, స్వచ్ఛ భారత్, కళాకారులకు, నిరుపేదలకు, దివ్యాంగులకు సన్మానం, సేవలు తదితర కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. దివ్యాంగులసమస్యలు పరిష్కరించడానికి, రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన రూ.వేల పెన్షన్ ఇప్పించేందుకు బిజెపి ఆధ్వర్యంలో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు కోమటి వీరేశం, జిల్లా నాయకుడు సుమద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, సామ వెంకట్‌రెడ్డి, ఇరిగి ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ శంకర్, తోకల రవీందర్, పల్లెగోని చంద్రమౌళి, చిట్టిప్రోలు వెంకటేశం, రామలింగం, మంచుకొండ సాగర్, ఇరిగి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 42శాతం రిజర్వేషన్లు హర్షణీయం



చింతపల్లి,27సెప్టెంబర్,ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, చింతపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ ,పూలే ఆశయాలను కొనసాగించేవిదంగా బిసి రిజర్వేషన్ సాధించినందుకు కృతజ్ఞతగా శనివారం చింతపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో కాన్సిరాం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు బొండ్లపల్లి చెన్నయ్య, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు ఎర్ర జగన్, కమ్యూనిస్టుపార్టీ సహాయ సెక్రటరీ గుండ్లపల్లి ఇద్దిరాములు, మొగిలిమోని జంగయ్య, ఏనుగుల వెంకటేశం, దామెర రామకృష్ణ, బిణమోని సాయి, బిణభూమి భిక్షం, కార్మికసంఘం నాయకులు శెట్టిమల్ల సురేష్, ఎలిమినేటి నరసింహ, నాగార్జున, యాచారం శ్రీను, వింజమూరు నరసింహ, ఎర్ర రాకేష్, బుచ్చిరాములు, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకలు



గట్టుప్పల్,27సెప్టెంబర్,ప్రభాతవార్త: గట్టుప్పల్ మండలంలో కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి సందర్బంగా శనివారం ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా చేనేతల జీవనగతులు మారలేదని, రైతు తర్వాత చేనేత కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలు పాలకులు విస్మరించారని విమర్శించారు. చేనేతన్నను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల భవిష్యత్తులో చేనేత కూలీ నేసిన బట్టలే జవాబు చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజనసంఘం నాయకులు పుణ్య కిషోర్; మండల అధ్యక్షుడు గంజి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.




## చండూరు మండల స్థానిక సంస్థల రిజర్వేషన్లు



చండూరు,27సెప్టెంబర్,ప్రభాతవార్త: చండూరు మండల ఎంపిటిసి, సర్పంచ్ రిజర్వేషన్లను ఆర్డీవో శ్రీదేవి శనివారం ప్రకటించారు.

**ఎంపిటిసి రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి.**

కస్తాల-ఎస్సీ జనరల్, పుల్లెంల బిసి మహిళ, బోడంగిపర్తి బిసి జనరల్, కొండాపురం బిసి జనరల్, దోనిపాముల జనరల్, గుండ్రపల్లి జనరల్ మహిళ. మొత్తం 8ఎంపిటిసి స్థానాలకుగాను ఎస్సీ 2, బిసి 3, ఇతరులు 3.

సర్పంచ్ రిజర్వేషన్లు: బోడంగిపర్తి ఎస్సీ జనరల్, కస్తాల ఎస్సీ జనరల్, నెర్మట ఎస్సీ మహిళ, బంగారుగడ్డ బిసి మహిళ, చామలపల్లి బిసి జనరల్, చొప్పరివారిగూడెం బిసి జనరల్, దోనిపాముల బిసి మహిళ, కొండాపురం బిసి జనరల్, పుల్లెంల బిసి జనరల్, తాస్కానిగూడెం బిసి మహిళ, తిమ్మారెడ్డిగూడెం బిసి మహిళ, గుండ్రపల్లి జనరల్, గొల్లగూడెం జనరల్ మహిళ, ఇడికుడ జనరల్ మహిళ, జోగుగూడెం జనరల్, పడమటితాళ్లపల్లి జనరల్, ఉడతలపల్లి జనరల్, తుమ్మలపల్లి జనరల్. ఈ విదంగా 19 గ్రామపంచాయతీలకు ఎస్సీ 4, బిసి 8, జనరల్ 7 సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ప్రకటించారు.

## డాన్‌బోస్కో కళాశాలలో బతుకమ్మ సంబరాలు



చండూరు,27సెప్టెంబర్,ప్రభాతవార్త: చండూరు మున్సిపల్‌లో గల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ విల్సన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజలకు ఒక పవిత్రమైన పండుగని, ప్రకృతిలో ఉన్న పువ్వులను దేవతగా అలంకరించి బతుకమ్మ పండుగ జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా కష్టాలు! తప్పడం లేదు తిప్పలు మహిళ రైతులకు

నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్20



నిడమనూరు మార్కెట్ కార్యాలయంలో అగ్రికల్చర్ కార్యాలయంలో రైతులు మహిళా రైతులు ఉదయమే టోకెన్ల కోసం శనివారంబారులు కట్టి క్యూలైన్లో నిలబడ్డారు. అన్నదాతలకు ఎరువు కష్టాలు తప్పడం లేదు, రెండు నెలలు దాటుతున్న ఇంకెన్నాళ్లు తిప్పలని మహిళా రైతులు వాపోయారు. నిడమనూరు వ్యవసాయ సహకార సంఘం కార్యాలానికి శనివారం20 మెట్రిక్ టన్నుల (444) బస్తాలు. యూరియా వచ్చిందన్న సమాచారం,, తెలుసుకున్న గ్రామస్తులు శనివారం సైతం ఆటోలలో, మోటారు వాహనాలపై యూరియా బస్తాలను , ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది. ఒక్కొక్కరికి రెండు బస్తాలు చొప్పున ఇచ్చారు.

# సంస్కృతికి మకుటం.. సంబరాల పాఠం

## రెండో తరగతి తెలుగు వాచకంలో బతుకమ్మ పాటలు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** :చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువును, సంస్కృతిని నేర్పించాలనే ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలనిస్తోంది. ఈ మేరకు ప్రాథమిక తరగతుల్లోని తెలుగు పాఠ్యపుస్తకాల్లో ఒక్కో తరగతిలో ఒక్కొక్క సంస్కృతి, సంప్రదాయాలు, ప్రభుత్వ పథకాలపై విద్యార్థులకు అవగాహన కలిగించేలా పాటలు, పాఠ్యాంశాలు పొందు పరిచారు. జాబిలి2 పేర రూపొందించిన రెండో తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో బతుకమ్మ సంబరాలను అయిదు పాఠ్యాంశాలుగా చేర్చారు. విద్యార్థులు పాటలను నేర్చుకోవడంతోపాటు బతుకమ్మ ప్రాముఖ్యం, సంస్కృతిని వంట పట్టించు కున్నారు. బతుకమ్మను పేర్చేందుకు పూలను కోసుకురావడం నుంచి మొదలుకొని బతుకమ్మను పేర్చడం, బతుకమ్మలెత్తుకొని ఊరి మధ్యలోకి తీసుకెళ్లి పెట్టడం, బతుకమ్మలాడటం, నిమజ్జనం చేసే వరకు వరుస క్రమంలో పాఠ్యాం శాలను పొందుపరిచారు.. తెలుగు వాచకంలో మొదటి పాఠ్యాంశమైన రంగురంగుల పూలు లో బతుకమ్మను పేర్చేందుకు ఉపయోగించే 22 రకాల పూల పేర్లు వచ్చేలా తోటలో పూలన్నీ వలలో, బతుకమ్మనే ఆడిగే వలలో, తంగేడు, గుమ్మడీ వలలో, బంతీ, చామంతులూ వలలో, కలువలు, పొగడలూ వలలో, రుద్రాక్ష, వరహాలూ వలలో, ముత్యాలు, గునుగులూ వలలో, రంగురంగుల పూలూ వలలో, చక్కని పిలగాండ్లూ వలలో అనే పాటను రూపొందించారు. సంస్కృతి సంప్రదాయం ప్రకారం ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను కోసుకొచ్చి బతుకమ్మను అందంగా అలంకరించే విధానాన్ని తీరైన పువ్వులనూ కోల్ ఏరీ తెచ్చామూ కోల్, రంగుల పూలన్నీ కోల్ రాసులుగా పోసీ కోల్, సిబ్బిల ఆకులూ కోల్



సిత్రంగా పరిచీ కోల్, దోసిట్ల పూలన్నీ కోల్ దొంతులుగా పేర్చీ కోల్, అమ్మమ్మ చెప్పంగా కోల్ అందంగా తీర్చీ కోల్, ఇంట్లోని వారంతా కోల్ పూజలె చేయంగా కోల్, గౌరీశంకరున్నీ కోల్ భక్తితో కొలువంగా కోల్, ఘనమైన బతుకమ్మా కోల్ ఫలములనివ్వమ్మా కోల్ అంటూ రెండో పాఠం బతుకమ్మను పేరుద్దాం అనే పేరిట చక్కగా వివరించారు. ఈవిధంగా అందంగా అలంకరించిన బతుకమ్మలను ప్రత్యేక పూజలు చేసి ఓచోట పెట్టి చారిత్రక, వీర గాథలను బతుకమ్మ పాటల రూపంలో పాడుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ ఆడే సంప్రదాయం విద్యార్థులకు తెలిసేలా బతుకమ్మ ఆడుదాం అనే మూడో పాఠంలో స్పష్టంగా పేర్కొ న్నారు. బతుకమ్మ సంబరంలో తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా చిన్నారులు, మహిళల అలం కరణను ఓణీలు జడకుచ్చులు ఉయ్యాలో, ఒయ్యార మొలకంగ ఉయ్యాలో, బుట్ట బొమ్మలోలే ఉయ్యాలో, బుజ్జిపాపలు కదలి ఉయ్యాలో, అద్దాల రవికెలు ఉయ్యాలో, ముత్యాల చీరెలు ఉయ్యాలో, నడుముకూ వడ్డాణం ఉయ్యాలో, నాణ్యమైన నగలు ఉయ్యాలో, నిండైన గాజుల్ల ఉయ్యాలో, బతుకమ్మలెత్తిరి ఉయ్యాలో, నడిచేటి పాదాలు ఉయ్యాలో, నదులను బోలు ఉయ్యాలో.. అంటూ బతుకమ్మలెత్తుదాం అనే పాఠ్యంశంలో పేర్కొన్నారు. నిద్దుర పొమ్మంటు చందమామ,







జోలపాటలు పాడి చందమామ, పోయిరా గౌరమ్మ చందమామ, మరలిరావె తల్లి చందమామ.. అంటూ సద్దుల బతుకమ్మ రోజున నిమజ్జనం గురించి పోయిరా గౌరమ్మలో పొందుపరిచారు. ఇలా తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపంగా నిలిచిన బతుకమ్మ పండుగపై సంపూర్ణ అవగాహనను పెంచుకున్న చిన్నారులు పాఠశాలల్లో, ప్రస్తుతం చిన్నారులు ఆయా గ్రామాల్లో బతుకమ్మలను పెట్టిన చోట ఇవే పాటలను చదువుకుంటూ చిందులేసుకుంటూ సంబరంగా ఆడిపాడుతున్నారు.




## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు

**చిట్యాల, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**



స్థానిక కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆరవ రోజు అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజ నేయులు గౌడ్, దుబ్బాక అమరేందర్ రెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, సహ అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్, రేగొండ వేణుమాధవ్, రుద్రారపు జ్యోతి, కుమ్మరి దేవి, తడక కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## ధొరను ఢీకొన్న వీర వనిత చాకలి ఐలమ్మ

నార్కెట్ పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27



భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తనదంటూ ఒక ముద్ర వేసుకున్న వీరవనిత చాకలి ఐలమ్మ అని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు అన్నారు.ఐలమ్మ 130 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని అమ్మనబోలు రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. గ్రామంలో ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంగి దండాలు పెట్టే రోజుల్లో ఆమె శివంగిలా గర్జించి ఆమె కొంగు నడుముకు బిగించి దొరను ఎదిరించి నేను పండించిన 40 ఎకరాల పంటను దొరగడికి పంపించను అని ఎదురు తిరిగిన వీరవనిత చాకలి ఐలమ్మ.అలాంటి ఐలమ్మను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐలమ్మ గారి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెడతామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇంతవరకు విగ్రహం ఏర్పాటు చేయలేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు ఆమంచి అంజయ్య, దామర వేణు, రమేష్,నరసింహ, శంకరయ్య, వెంకన్న లింగస్వామి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డీఎస్పీగా ఆంజనేయులు ఎంపిక

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27



మండలంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన జేరిపోతుల ఆంజనేయులు గురువారం విడుదలైన గ్రూప్ వన్ ఫలితాల్లో డీఎస్పీగా 142 ర్యాంక్ సాధించాడు. ఆంజనేయులు తల్లిదండ్రులు సాధారణ వ్యవసాయ కూలీలు .1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చేరి చదవగా, ఇంటర్ విద్యాభ్యాసం నల్లగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివారు. బిటెక్ విద్యాభ్యాసం రామానంద తీర్థ కళాశాలలో చదివారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని కలలు కన్న 2016 నుంచి పలు పోటీ పరీక్షలు రాశాడు.గ్రూప్ 2 కోచింగ్ తీసుకుని 686 ర్యాంక్ సాధించాడు. గ్రూప్ 1 కోసం ఎలాంటి ప్రత్యేకంగా ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా పలు కోచింగ్ సెంటర్ లలో ప్రాక్టీస్ పరీక్షలు రాసి తన ప్రావీణ్యాన్ని మెరుగు పరుచుకున్నాడు. ఈ సందర్భంగా జేరిపోతుల ఆంజేయులు మాట్లాడుతూ తన కుటుంబ ఆర్థిక పరిస్థితులు బట్టి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాని నా లాంటి యువత లక్ష్యసాధనకు ఎలాంటి కృషి చేస్తే ఏదైనా సాధించొచ్చని తాను అలాగే గ్రూప్ 1సాధించానని అన్నారు. పేద ప్రజలకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరే విధంగా కృషి చేస్తానని తెలిపారు.డీఎస్పీ ఆంజనేయులు ఎంపిక పట్ల హర్షం: గురువారం విడుదల చేసిన గ్రూప్ 1ఫలితాల్లో చౌడంపల్లి గ్రామానికి చెందిన జేరిపోతుల ఆంజనేయులు ఎంపిక కై డీఎస్పీ గా నియామకం కావడం పట్ల కుటుంబ సభ్యులు,చౌడంపల్లి గ్రామ ప్రజలు, స్నేహితులు అందరు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**కట్టంగూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త,** మండలంలోని బొల్లేపల్లి గ్రామానికి చెందిన పోగుల లింగయ్యగౌడ్ కుమారుడి వివాహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూ వరులను ఆశీర్వదించి, శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వెంట నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహాగౌడ్, నోముల వెంకటేశ్వర్లు, పెద్ది మల్లేష్ గౌడ్, అంతటి శ్రీను, అయితగోని సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసం...!!


ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 27

పోషణం మాసం సందర్భంగా నకిరేకల్ ప్రాజెక్టు ఐసిడిఎస్ నకిరేకల్ సెక్టార్ అంగన్వాడి టీచర్లు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ పోషణ మాసం సందర్భంగా పోషకాహారం గురించి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎమ్మెస్ ఓ కిరణ్ కుమార్, టీఎంసీ పద్మ, వార్డ్ కౌన్సిలర్ వెంకన్న, అంగన్వాడి టీచర్లు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం....

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27



మండలంలోని అమ్మనుబోలు గ్రామ (ఆమ్లెట్ )వెంకటాపురం గ్రామానికి చెందిన మంద స్వామి కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణాల వల్ల మరణించాడు. అతని క్లాస్మేట్స్ జెడ్ పి హెచ్ ఎస్ అమ్మనబోలు ఎస్ ఎస్ సి 20022003 విద్యార్థులు అతనికి 30000/ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అందించిన వారిలో మిత్రులు వాటం కొండలు, షేక్ ఖాసీం, ఇటుకల బాల సరస్వతి, దుప్పెల్లి శ్రీనివాస్, మిరియాల రాము పాల్గొనడం జరిగింది.

# సంస్కృతి, సంప్రదాయాలకు కాంగ్రెస్ పెద్దపీట

### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవిమంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు .. బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న మహిళలకు చీరలు అందజేసిన మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ. ప్రభాతవార్త .సెప్టెంబర్ 27** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తుందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని కవిత అన్నారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం( ఇందిరా భవన్) లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. బతుకమ్మ పండుగలతో విష సంస్కృతి కొత్త పుంతలు తొక్కుతూనే ఆవేదన వ్యక్తం చేశారు. డిజె సౌండ్ తో దాండియా ఆటపాటలతో బతుకమ్మ పండుగ సంస్కృతిని విచ్ఛిన్నం చేస్తున్నారని అన్నారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ముందుకు పోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడంతో పాటు, మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగే బతకమ్మ సంబరాలలో మహిళలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా చీరలను అందజేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా, గాజుల సుకన్య, కందిమల్ల నాగమణి రెడ్డి, ఎస్కే జాను, ఎగ్గడి సుజాత, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, చింతపల్లి సదాలక్ష్మి, బొట్టుపల్లి జానకి, పబ్బుత్ రెడ్డి జయమ్మ, పెరిక లక్ష్మీబాయి, నవనీత, సుజాత, సూ రెడ్డి సరస్వతి, రుద్రమ్మ రుద్రమ్మ రామ తులసి, రామ తులసి, నిర్మల, హైమావతి, మీరా, మహాలక్ష్మి, త్రిపురారం పద్మ, పింకీ తదితరులు పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూపా, గాజుల సుకన్య, కందిమల్ల నాగమణి రెడ్డి, ఎస్కే జాను, ఎగ్గడి సుజాత, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, చింతపల్లి సదాలక్ష్మి, బొట్టుపల్లి జానకి, పబ్బుత్ రెడ్డి జయమ్మ, పెరిక లక్ష్మీబాయి, నవనీత, సుజాత, సూ రెడ్డి సరస్వతి, రుద్రమ్మ రుద్రమ్మ రామ తులసి, రామ తులసి, నిర్మల, హైమావతి, మీరా, మహాలక్ష్మి, త్రిపురారం పద్మ, పింకీ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక కోర్సుల్లో శిక్షణతో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు

### .. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ. ప్రభాతవార్త .సెప్టెంబర్ 27** వివిధ సాంకేతిక కోర్సులలో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగాలు పొందవచ్చని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఐటిఐ ప్రాంగణంలో సుమారు 42.5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 2400 కోట్ల రూపాయల వ్యయంతో 65 ఏటిసి కేంద్రాలను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన అనంతరం నల్గొండలో మంత్రి నల్గొండ ఏ టి సి ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ టాటా సహకారంతో ఏటీసీలు ఏర్పాటు చేయడం జరిగిందని, నల్గొండ ఏ టి సి ని సుమారు 42.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమాజంలో నిరుద్యోగ సమస్య వల్ల యువత పక్కదారి పడుతుందని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏటీసీలను ఏర్పాటు చేశారని, యువతకు టీఎస్పీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తునే ఒక వైపు ప్రైవేట్ సెక్టార్ లో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు. యువత కష్టపడి చదవాలని, తద్వారా ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు. ఏ టి సి పక్కనే 20 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన న్యాక్ భవనంలో మహిళలకు పెద్ద ఎత్తున శిక్షణ కార్యక్రమాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు." మీ భవిష్యత్తు మీ కష్టం పైన ఆధారపడి ఉంది. అందువల్ల నాలుగు సంవత్సరాలు బాగా కష్టపడి చదువుకుంటే 40 సంవత్సరాలు సుఖపడతారు" అని ఈ సందర్భంగా మంత్రి యువతకు తెలిపారు. నల్గొండ జిల్లా జల సంరక్షణలో జాతీయ అవార్డు సాధించడం పట్ల ఆయన జిల్లా కలెక్టర్. ఇలా త్రిపాఠీ ని అభినందించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఒకేషనల్ శిక్షణ ఉంటే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. డిగ్రీ ఇతర చదువుల ద్వారా మాత్రమే కాకుండా సాంకేతిక విద్య ద్వారా ప్రభుత్వ ఉద్యోగం తో పాటు, ప్రైవేటు ఉద్యోగాలు పొందవచ్చన్నారు. ఏటీసీలలో శిక్షణ పొందిన వారికి భవిష్యత్తులో పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మ, ఏ టి సి ప్రిన్సిపల్ నరసింహ చారి, లైబ్రరీ చైర్మన్ ఆఫీజ్ ఖాన్ ,డిసిసి డైరెక్టర్ సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ సంతోష్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలు ఎస్సీలకు కేటాయించక పోవడం దారుణం

### ఎర్ర కృష్ణ జాంభవ్

**దేవరకొండ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ఉన్న 8 మండలాలలో ఏ ఒక్క మండలం కూడా జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలు ఎస్సీలకు కేటాయించక పోవడం చాలా దారుణమని డివై జెఏసి రాష్ట్ర చైర్మన్ బహుజన మేధావి, వ్యాసకర్త, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ అన్నారు. పట్టణంలో స్థానికంగా ఉన్న ఆయన కార్యాలయంలో శనివారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ నియోజకవర్గం లో ఎస్సి జనాభా లక్ష  ్యకు పైగా ఉందని, దాదాపు 50 వేల ఓటర్లకు పైగా ఉన్న ఎస్సి జనాభాకు నియోజక వర్గం లో 2 స్థానంలో ఉన్న ఎస్సి జనాభాకు ఒక్క స్థానాన్ని కేటాయించక పోవడం ఎస్సి లను అన్యాయం చెయ్యడమే అవుతుందని తెలిపారు. దేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి నేటి వరకు ఎస్సి లను రాజకీయంగా అవకాశం ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పారు. రోటేషన్ పద్దతిలో ఇప్పటి వరకు ఎస్సి లకు అవకాశం రాని మండలాలు చాలా ఉన్నాయి అని, అయినా కూడా ఎస్సి సమాజాన్ని రాజకీయంగా సమాధి చేసే విదంగా నేటి ప్రకటన ఉందని, స్థానిక పోరులో ఎస్సి ల ప్రతినిధ్యం లేకుండా కుట్ర చెయ్య డాన్ని మేము



పూర్తిగా ఖండిస్తున్నా మన్నారు. నేడు ప్రకటించిన స్టానిక రిజర్వేషన్ లను పునః సమీక్షా చేసి నియోజకవర్గం లో ఎస్సి లకు జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు కేటాయించాలని అధికారులను, ప్రజా ప్రతి నిధులను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గతంలో కూడా స్థానికంగా ఉన్న అధికారులను కలిసి నియోజకవర్గం లో ఉన్న ఎస్సి లకు జరుగుతున్న రాజకీయ అన్యాయాన్ని లిఖిత పూర్వకంగా వివరించడం జరిగింది అని, అయినా కూడా ఎస్సి లను గతంలో లాగానే అన్యాయం చేయడం సరికాదని కృష్ణ అన్నారు.

## నల్లగొండ వార్త

# ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించడమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 27 :** పేదవారెవరు గుడిసెల్లో నివసించ రాదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే ప్రతి నియోజక వర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని అశోక ఫంక్షన్ హాల్ లో నల్గొండ మండలం, అన్నారెడ్డి గూడెంకు చెందిన 75 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశారు. గ్రామంలో ఇంకా మిగిలిపోయిన పేదవారికి కూడా ఇండ్లను ఇస్తామని మంత్రి తెలిపారు. అన్నారెడ్డి గూడెంకు 17 ఇందిరమ్మ ఇండ్లను సైతం మంజూరు చేశామని ,సొంత జాగా ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో మండలంలో రెండు, మూడు గ్రామాలలో కూడా ఇండ్లు కట్టి ఇవ్వలేదని అన్నారు. తమ ప్రభుత్వం ప్రతి నియోజక వర్గంలో 3500 ఇండ్ల చొప్పున మూడేళ్లలో ఇండ్లు లేని పేద వారందరికీ ఇండ్లు కట్టిస్తామన్నారు. పేదవారు ఎవరు గుడిసెల్లో నివసించరాదన్నది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అని తెలిపారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఆ ఇండ్లకు విద్యుత్తు, కలర్లు వేసుకోవాలని, దసరా లోపు గృహప్రవేశాలు చేయాలని, ఇందుకుగాను ప్రతి ఇంటికి తన వంతుగా 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తానని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లేనివారికి రేషన్ కార్డులు ఇచ్చిందని, పదేళ్లలో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక ప్రతిష్టాత్మక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. తాను ఎస్ఎల్బీసీ నిర్మాణానికి 2000 కోట్ల రూపాయలను తీసుకు రాగా, గత ప్రభుత్వం నిరక్ష్యంల్ల చేయడం వల్ల అది పూర్తి కాలేదని తెలిపారు. ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్ చేయించడం జరుగుతున్నదని,, నల్గొండ మండలంలో వందకోట్ల రూపాయలతో డబుల్ రోడ్ల నిర్మాణాలు చేపట్టామని వెల్లడించారు. రెవిన్యూ అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదు లక్షల నాలుగువేల రూపాయల వ్యయంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పారదర్శకంగా కేటాయించినట్లు తెలిపారు. ఒక్కో ఇంటిపై 5, లక్షల 4000 రూపాయలతో పాటు అదనంగా లక్ష 25 వేల రూపాయలు ఖర్చు చేసి లబ్ధిదారులకు ఇండ్లను అప్పగించనున్నట్లు చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హాఫీజ్ ఖాన్ ,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ,ఇతర ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ ఈ ఈ తదితరులు హాజరయ్యారు.

# పానగల్ యూపీ హెచ్ సీ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 27: నల్లగొండ** పట్టణంలోని పానగల్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వైద్యులు, సిబ్బంది, చిన్నారులతో కలిసి బతుకమ్మలను పేర్చి దుర్గమ్మ పాటలతో ఉత్సాహంగా గడిపారు. పానగల్ అర్బన్ ఆస్పత్రి డాక్టర్ నసేహా తబస్సుమ్, ఐఎన్ టీ యూసి జిల్లా అధ్యక్షులు బైరబోయిన బిక్షం, హెచ్ఈఓ శ్రీనివాసులు, ఏఎన్ఎంలు మంజుల, శిరీష, జ్యోతి, అనిత, ధనమ్మ, గౌతమి, ల్యాబ్ టెక్నీషియన్ తరాల సురేష్ యాదవ్, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రథమ స్థానం

### పిఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి

*భూదాన్ పోచంపల్లి సెప్టెంబర్ 2 7 ప్రభాతవార్త*

:గత సీజన్ లో ధాన్యం కొనుగోలు చేయడంలో పోచంపల్లి వ్యవసాయ సహకార సంఘం మొదటి స్థానంలో ఉన్నామని పి ఎస్ సి ఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి అన్నారు.శనివారం మున్సి పల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, అనంతరం చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... గత రబీ సీజన్ లో కాంటల ద్వారా 360000 క్వింటల ధాన్యం కొనుగోలు చేసి యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి స్థానం నిలిచామని. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా నూతన షెడ్లను నిర్మాణం చేసి తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు రైతులకు రుణాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో రుణాలు



అందించామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మార్కెటింగ్ కమిటీ కార్యదర్శి మద్ది అంజిరెడ్డి ,సద్దిపల్లి బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, నల్ల కిష్టమ్మ, రామస్వామి చంద్రశేఖర్ రెడ్డి, సిద్ధ గొని రాజ మల్లేష్ గౌడ్,మైళ్ళ గణేష్, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కూసుకుంట్ల అలివేలుమంగ కొండల్ రెడ్డి, ఎడ్ల సహదేవ్, కంబాలపల్లి సత్తయ్య యాదవ్, గుర్రం నర్సి రెడ్డి, సిబ్బంది శ్రీధర్, నాని, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

### కలెక్టర్ ఎం .హనుమంతరావు

*భువనగిరి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

కొండా లక్ష ్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన కృషి మరువలేనిది. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన తపన సమాజానికి ఆదర్శప్రాయమైందని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష ్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి సాహితీ మాట్లాడుతూ, బాపూజీ



తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి పునాది వేశారని, ఆయన చూపిన మార్గంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు.కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొని బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు.

## రామన్నపేట మండలానికి సంబంధించిన స్థానిక రిజర్వేషన్ల వివరాలు

*రామన్నపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవారా*

మన్నపేట జెడ్పిటిసి స్థానం ఎస్సీ కి , ఎంపీపీ స్థానం ఎస్సి కి కేటాయించినట్లు శనివారం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే రామన్నపేట మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా రామన్నపేట పట్టణ గ్రామపంచాయతీ జనరల్ కు కేటాయించగా, కొమ్మాయిగూడెం జనరల్, సిరిపురం జనరల్, ఇంద్రపాలనగరం బిసి జనరల్, బోగారం జనరల్, నిధానపల్లి ఎస్సి మహిళ, నీర్నెంల బీసీ జనరల్, శోభనాద్రిపురం ఎస్సీ మహిళ, లక్ష్మాపురం బీసీ మహిళ, కొత్తగూడెం జనరల్ మహిళ, దుబ్బాక ఎస్సీ జనరల్, మునిపంపుల బీసీ జనరల్, పల్లివాడ బీసీ జనరల్, ఎన్నారం జనరల్ మహిళ, బాచుపల్ ఎస్సీ జనరల్, సూరారం ఎస్సీ జనరల్, తుర్కపల్లి జనరల్ మహిళ, కక్కిరేని బీసీ జనరల్, జనం పల్లి జనరల్ మహిళ, ఇస్కిల్ల బీసీ మహిళ, ఉత్తటూరు జనరల్ స్థానాలకు కేటాయించారు. రామన్నపేట ఎంపీటీసీ ఒకటి స్థానానికి జనరల్ మహిళ, రెండవ స్థానానికి బీసీ మహిళ, మూడవ స్థానానికి జనరల్ బోగారం నిదానపెల్లి కి బీసీ జనరల్ , ఇంద్రపాలనగరంకు జనరల్, నిర్నెంల శోభనాద్రిపురం స్థానానికి బీసీ మహిళ, లక్ష్మాపురం, కొత్తగూడెం, దుబ్బాక స్థానానికి ఎస్సీ జనరల్, వెల్లకి ఒకటవ స్థానానికి బీసీ జనరల్, వెల్లంకి రెండో స్థానానికి బీసీ మహిళ, సిరిపురం జనరల్ మహిళ, మునిపంపుల, పల్లివాడ జనరల్ ఎన్నారం, కుంకుడు పాముల జనరల్ మహిళ, తుర్కపల్లి, బాచుపల్ల, సూరారం ఎస్సీ జనరల్ కక్కిరేని బీసీ మహిళ, ఇస్కిల్ల, జనంపల్లి, ఉతటూరు ఎస్సీ మహిళ గా రిజర్వేషన్లు కేటాయించారు.

## ఎమ్మెల్యేను విమర్శిస్తే తగి న బుద్ధి చెప్తాం

*మోత్కూర్ సెప్టెంబర్ 27 తుంగతుర్తి*



ఎమ్మెల్యే మందుల సామెల్ పై నారగోని అంజయ్య చేసిన విమర్శలు వెంటనే వెనక్కి తీసుకోవాలని లేదంటే తగిన బుద్ధి చెబుతామని మోత్కూరు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ హెచ్చరించారు. శనివారం మోత్కూరు మండలం పా టిమట్ల క్రాస్ రోడ్లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన మదర్ డైరీ ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గంలో ఎక్కువ సీట్లు గెలవలేకపోయామని మాట్లాడుతున్నారు తప్ప ఎవరిపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామ్యూల్ అనుచిత వ్యాఖ్యలు చేయలేదని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి పదవులు లేకపోయినా కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన నారగోని అంజయ్య ఎమ్మెల్యేలు విమర్శించడం తగలదనికాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన నారగోని అంజయ్య ఎమ్మెల్యేలు విమర్శించడం తగదని అన్నారు. పిఏసిఎస్ అవిశ్వాసం ఎన్నికల్లో టీఆర్ఎస్ కు మద్దతు ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన నారగోని మాకే నీతి మాటలు చెప్తారనే అన్నారు. దళిత ఎమ్మెల్యే మందుల సామేలు ఎదుగుదలను చూసి ఓర్వలేకనే టిఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై తప్పుడు ఆరోపణ చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమం లో పాటిమట్ల, సదర్శపూర్ గ్రామశాఖ అధ్యక్షులు చిరుమర్తి యాదయ్య, పల్లెర్ల భాస్కర్, సీనియర్ నాయకులు గుండా రాములు, చల్ల యాదయ్య,దండెబోయిన సత్తయ్య, జీనుకాల మల్లయ్య, కప్పల లింగయ్య, కురిమెటి యాదయ్య,కురిమెటి ఎల్లయ్య, కురిమెటి కిష్టయ్య,ఆకుల బిక్షం,కురిమెటి విక్రమ్, చిరుమర్తి నవీన్, చిరుమర్తి శంకర్, సిరిపురం యాదయ్య, నాగపూరి సత్తయ్య,

## బీబీనగర్ మండలం జడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు

*బీబీనగర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

బీబీనగర్ ఎంపిపి (జనరల్ మహిళా), జడ్పీటీసీ ( జనరల్) 14. ఎంపిటిసిలు, 34. గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు విడుదలబీబీనగర్ సర్పంచ్, ఎంపీటీసీ ల రిజర్వేషన్ల జాబితా 1. మక్తానంతరం ఎంపిటిసి బిసి (మహిళా) , సర్పంచ్ జనరల్2. వెంకిర్యాల ఎంపిటిసి ఎస్సీ (జనరల్), సర్పంచ్ ఎస్సీ (మహిళా)3.పడమటిసోమారంసర్పంచ్ ఎస్సీ (మహిళా)4. పల్లెగూడెం సర్పంచ్ జనరల్ (మహిళా)5. రుద్రవెల్లి సర్పంచ్ బిసి (మహిళా)6. రాఘవపురం ఎంపిటిసి బిసి (జనరల్) సర్పంచ్ బిసి (జనరల్)7. చిన్నరావులపల్లి ఎంపిటిసి ఎస్టీ (మహిళా) సర్పంచ్ బిసి (జనరల్)8. భట్టుగూడెం సర్పంచ్ బిసి (జనరల్)9. గుర్రాల దండి సర్పంచ్ ఎస్టీ (మహిళా)10. నీలతండా సర్పంచ్ ఎస్టీ (మహిళా)11. జంపల్లి ఎంపిటిసి జనరల్ (మహిళా) సర్పంచ్ జనరల్ (మహిళా)12. మాదారం సర్పంచ్ బిసి (జనరల్)13. రావిపహడ్ సర్పంచ్ జనరల్14. రావిపహడ్ తండా సర్పంచ్ జనరల్ (మహిళా)15. పెద్ద పలుగు తండ సర్పంచ్ ఎస్టీ (జనరల్)16. రామునిగుండ్ల తండ సర్పంచ్ ఎస్టీ (జనరల్)17. మగ్దంపల్లి ఎంపిటిసి ఎస్టీ (జనరల్) సర్పంచ్ జనరల్18. గొల్లగూడెం సర్పంచ్ జనరల్ (మహిళా)19. యెర్రబెట్టు తండ సర్పంచ్ ఎస్టీ (మహిళా)20. అన్నంపట్ల సర్పంచ్ ఎస్సీ (జనరల్)21. బ్రాహ్మణపల్లి ఎంపిటిసి (జనరల్), సర్పంచ్ బిసి (జనరల్)22. బీబీనగర్ ఎంపిటిసి 1. జనరల్ (మహిళా), ఎంపిటిసి 2. ఎస్సీ (మహిళ), ఎంపిటిసి 3. బిసి (జనరల్) సర్పంచ్ బిసి (జనరల్)23. లక్ష్మీ ్మదేవిగూడెం సర్పంచ్ బిసి (మహిళా)24. రహీంఖాన్ గూడ సర్పంచ్ బిసి (మహిళా)25. జియాపల్లి తండ సర్పంచ్ ఎస్టీ (జనరల్)26. మీది తండా సర్పంచ్ ఎస్టీ (జనరల్)27. గూడూరు ఎంపిటిసి బిసి (జనరల్) సర్పంచ్ ఎస్సీ (జనరల్)28. జంపల్లి ఎంపిటిసి జనరల్ (మహిళా), సర్పంచ్ జనరల్ (మహిళా)29. కొండమడుగు ఎంపిటిసి బిసి (మహిళా), సర్పంచ్ బిసి (జనరల్) 30. జియాపల్లి సర్పంచ్ జనరల్ (మహిళా)31. జమిలాపేట్ ఎంపిటిసి జనరల్, సర్పంచ్ ఎస్సీ (జనరల్)32. రాయరావుపేట్ సర్పంచ్ (జనరల్)33. నెమరగోముల ఎంపిటిసి బిసి (మహిళా), సర్పంచ్ బిసి (మహిళా)34. మహాదేవపురం సర్పంచ్ బిసి (మహిళా)




## ఘనంగా కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలు

*బీబీనగర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*



బీబీనగర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు వోవాల్దాస్ శివయ్య ఆధ్వర్యంలో స్థానిక రహదారి బంగ్లా లో శనివారం ఆచార్య కొండా లక్ష ్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ లక్ష ్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంత్రి బాలరాజు, వోవాల్దాస్ వీరస్వామి, వంగరి బద్రేశం, అమృతం శివకుమార్, వంగరి పరాంకుశం, వోవాల్దాస్ సతీష్, కోట సత్తయ్య, వోవాల్దాస్ కొండల్, గుజ్జు వెంకటేష్, వోవాల్దాస్ హరికృష్ణ, శ్రవణ్కుమార్, కోట శంకర్, కోట శ్రీనివాస్, నారాయణ వెంకటేష్, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్, బంద్రాల మైసయ్య, ఇప్ప గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ట్రస్ట్ అధ్యక్షుడిగా గోవర్ధన్

*రామన్నపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*





కొండా లక్ష ్మణ్ బాపూజీ ట్రస్ట్ వెల్లంకి గ్రామ నూతన కమిటీ అధ్యక్షుడిగా కొంగరి గోవర్ధన్ ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశంలో ఈ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పున్న రమేష్ గౌరవ సలహాదారులుగా పిల్లలమర్రి నరేందర్, కార్యనిర్వహక అధ్యక్షుడిగా కొంగరి జానయ్య, ఉపాధ్యక్షులుగా వనం నరసింహ, ఐటిపాముల పెద్దులు, పున్న దామోదర్, ప్రధాన కార్యదర్శిగా వనం పురుషోత్తం, సహాయ కార్యదర్శిగా మిరియాల సత్తయ్య, ప్రచార కార్యదర్శులుగా రావీటి రమేష్ ,సంస్కృతిక కార్యదర్శిగా చిక్క బాబురావు, కోశాధికారిగా గంజి శ్రీనివాస్, ఉప కోశాధికారిగా వనం వెంకటేశం, కార్యవర్గ సభ్యులుగా బోళ్ల భాస్కర్, పున్న వెంకటేశం ,అన్నందాసు అరుణ, రావీటి వందన, కొంగరి గాయత్రిలు ఎన్నికయ్యారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మూసి

*వలిగొండ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :*

గత రెండు మూడు రోజుల నుండి మూసి ఎగువ ప్రాంతం, పరిసర ప్రాంతాలలో కురిసిన భారీ వర్షానికి, ఉస్మాన్ సాగర్, నిజాంసాగర్ గేట్లు ఎత్తివేయడంతో మూసి లోకి కనివిని ఎరగని రీతిలో నీరు చేరడంతో ఉధృతంగా ప్రవహిస్తుంది. వలిగొండ మండల పరిధిలో ఉన్న మూసీ నది గత 15 20సంవత్సరాల నుండి ఇంత భారీ ఎత్తున మూసి ప్రవ హించలేదని ప్రజలు అనుకుంటున్నారు. మండలంలోని సంగం, వేములకొండ గ్రామాల పరిధిలో ఉన్న కాజ్ వేల పై నుండి ఉధృతంగా ప్రవేశములతో రాకపోకలను నిలిపివేశారు. పోలీసు, రెవిన్యూ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. మత్స్య కార్మికులు, గొర్రె కాపరులు మూసి పరివాహక ప్రాంతానికి వెళ్ళవద్దని, ప్రజలు భారీ వర్షాల కారణంగా ఇండ్ల నుండి బయటకు రావద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.



# మిర్యాలగూడ అభివృద్ధికే జీవితం

.. కళ్యాణలక్ష్మి ్మ చెక్కుల పంపిణీ .. గర్భిణీలకు సామూహిక శ్రీమంతం చీరల పంపిణీ

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధికే జీవితం అంకితం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ఉద్ఘాటించారు. శనివారం మిర్యాలగూడలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుంది అన్నారు. పేదింటి ఆడపడచులకు కళ్యాణలక్ష్మి ్మ, గృహ లక్ష్మి ్మ పథకం కింద ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రేషన్ కార్డుల జారీ, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నో ఏండ్లు గా అమలుకి నోచుకోని బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థ ల ఎన్నికల్లో 42శాతానికి పెంచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కింది అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు గుర్తించి ఆదరించాలని కోరారు. కొద్ది రోజుల రాజకీయ జీవితంలో తాను ఎంతో నేర్చుకున్నానని మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ పేర్కొన్నారు. మొత్తం 400 మంది లబ్ధి దారులకు రూ. 4కోట్ల 64 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి ్మ షాదిముబారక్ చెక్కులు, 250 మంది లబ్దిదారులకు 90 లక్షల 50వేల రూపాయల విలువగల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసారు.



అనంతరం మిర్యాలగూడ మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో బ్యాంక్ లింకేజి క్రింద 19 మహిళా సంఘాలకు రూ. 3 కోట్ల,64 లక్షల రూపాయలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో చేపట్టిశ్రీ శ్రీనివాస కల్యాణ శుభమస్తు పెళ్ళి కానుకను విజయదశమి నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భార్య మాధవి తో కలిసి గర్భిణీ స్త్రీ లకు సామూహిక శ్రీమంతం చేపట్టి చీర సారెలు ఇచ్చారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీ ఎస్పీ రాజశేఖర్ రాజు తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ రజనీకాంత్ ఆర్ఐ లు ఠాకూర్ రామక్రిష్ణ, కృష్ణ య్య, సత్యనారాయణ. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. గాయం ఉపేందర్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్. మాజీ ఎంపీపీ షేక్ జిందా. మెప్మా టిఎంసి బక్కయ్య. తాజా మాజీ కౌన్సిలర్ శేఖర్ రెడ్డి. 25 వార్డు ఇంచార్జ గోదాల జానకి రామ్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు కాకునూరు బసవయ్య గౌడ్. నాయకులు సారెడ్డి శంకర్ రెడ్డి. బెడు దూరి వెంకటరెడ్డి. సూది రెడ్డి శేఖర్ రెడ్డి. పోలగాని వెంకటేష్ గౌడ్, జోష్ గౌడ్. భాస్కర్ నాయక్. నాగరాజ్ యాదవ్. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# బస్సు ప్రయాణంలో అప్రమత్తంగా ఉండాలి

టూ టౌన్ సిఐ సోమనరసయ్య

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*



దసరా దీపావళి పండుగల వేళ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని మిర్యాలగూడ టూ టౌన్ సీఐ సోమనర్సయ్య కోరారు. మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు ఆదేశాల మేరకు శనివారం మిర్యాలగూడ బస్టాండ్ ప్రాంగణంలో సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి ప్రయాణికుల భద్రత గురించి మాట్లాడారు. ప్రయాణికులు బస్టాండ్ ప్రాంగణంలో అపరిచిత వ్యక్తులతో మాట్లాడవద్దని, వారు ఇచ్చే తిను బండరాలు తీసుకోవద్దన్నారు. బస్సు ఎక్కేటప్పుడు గుంపులుగా కాకుండా వరుస క్రమంలో వెళ్లాలని, బంగారం వెండి సెల్ ఫోన్ తదితర విలువైన వస్తువులను తమవెంటే ఉంచుకోవాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు అత్యవసర సహాయం కోసం డయల్ 100 లేదా సమీపంలోని పోలీసు స్టేషన్ లేదా షీ టీం పోలీసులను ఆశ్రయించాలన్నారు. ప్రయాణికుల రక్షణ కోసం మఫ్టిలో పోలీసుల పర్యవేక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్సై రాంబాబు ట్రాఫిక్ ఎస్ఐ చల్ల శ్రీనివాస్ యాదవ్. ఏఎస్ఐలు తోటకూరి మట్టయ్య.పి. వెంకటేశ్వర్లు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలకు అవకాశం

. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



*మిర్యాలగూడ. సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

చదవడం రాయడం వచ్చిన వారికి ఏలాంటి విద్యార్హత లేకుండా నేరుగా టెన్త్ ఇంటర్ పరీక్షలు రాసేందుకు అవకాశం ఉన్నట్లు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఇస్లాం పురం జడ్పి హెచ్ పాఠశాల హెడ్ మాస్టర్ లని సంప్రదించాలని కోరారు. ఆసక్తి ఉన్న పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వ ప్రైవేట్ సెక్టార్లో పని చేసే వారు ప్రమోషన్ల కోసం ఈ నెల 30వరకు పదో తరగతి పరీక్షలకు రూ. 1150, ఇంటర్మీడియట్ కి రూ. 1500 ల ఫీజు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ధర్మ నాయక్, ఎం ఈ ఓ బాలు నాయక్, మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి, డి ఈ వెంకన్న, ఏ ఈ నవీన్, సీనియర్ అసిస్టెంట్ శంకర్, మెప్మా టిఎంసి బక్కయ్య, సీఈఓ శ్రీనివాస్, మెప్మా రిసోర్స్ పర్సన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ ఎన్నికలు

*మిర్యాలగూడ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి సెప్టెంబర్ నెలలో చివరి ఆదివారం పాలకవర్గానికి ఎన్నిక నిర్వహించి నూతన కార్యవర్గం మిల్లర్లు ఎన్నుకోనున్నారు. ఈ ఎన్నికల్లో 20252027 నూతన కార్యవర్గ ఎన్నికల్లో 90 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ నూతన పాలకవర్గం ఎన్నికలు ఈనెల 28న ఉదయం 10 గంటలకు మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం కె ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పందిరి రవీందర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించనున్నారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మధ్యాహ్నం 12:30 గంటల వరకు పూర్తి చేసి ఓటింగ్ మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు. మిల్లర్స్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కార్యదర్శి 1, కార్యదర్శి 2, కోశాధికారి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ వేసే సమయానికి ఏ స్థానానికి ఎవరెవరు పోటీ చేస్తారో అనే విషయం పై ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల ప్రక్రియ ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుండగా మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్ ప్రక్రియతో పాటు ఉపసంహరణ ఉంటుంది. అనంతరం పోలింగ్ నిర్వహించి, మధ్యాహ్నం 2;30 గంటల తర్వాత కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పని చేయాలి

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్.

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 27 ప్రభాత వార్త:*



స్వాతంత్ర సమరయోధుడు, నిజాం నిరంకుశ పాలన వ్యతిరేకి, తొలి దశ తెలంగాణ ఉద్యమకారుడు సేవలు చిరస్మరణీయమని, ఆయన స్ఫూర్తితో నేటి యువత పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ 11 0వ జయంతి సందర్భంగా శనివారం ఎమ్మెల్సీ కేతా వత్ శంకర్ నాయక్ , సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటితో కలిసి స్థానికంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1969 తొలి దశ తెలంగాణ మంత్రి పదవినికూడ త్యజించిన త్యాగశీలి అన్నారు. మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశ సేవకు అంకితమైన వ్యక్తి దశాబ్దాల తెలంగాణ కల సా కారం వేల ఆండలేకపోవడం బాధాకరమన్నారు. ఉద్యమాలతో పాటు ప్రజాప్రతినిగా నిరంతరం ప్రజాసేవ కోసం పరితపించిన త్యాగధనులు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్ దేశ రెడ్డి శేఖర్ రెడ్డి 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి. గోవర్ధన చారి, డాక్టర్ రాజు. పద్మశాలి సంఘం నాయకులు చిలుకూరి బాలు. పాండు. కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులున్నారు. అదేవిధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు శేషగిరి శర్మ. అలివేలు. సంగీత. ఎంపీ ఓ మాతంగి రమేష్. కార్యాలయ సూపర్డెంట్ పి కరుణాకర్ రావు. హౌసింగ్ ఏఈ యమునా. సీనియర్ అసిస్టెంట్ జమాల్ బాషా. సిబ్బంది నారాయణదాసు మణికంఠ. పృద్వి. శ్రీనివాస్ చారి ఉన్నారు.

# ఆత్మకూరు(ఎం) మండలానికి సంబంధించిన స్థానిక రిజర్వేషన్ల వివరాలు

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

ఆత్మకూరు(ఎం) జెడ్పిటిసి స్థానం బీసీ మహిళ , ఎంపీపీ స్థానం బీసీ జనరల్ కి కేటాయించినట్లు శనివారం ఎంపీడీవో రాములు నాయక్ తెలిపారు. అలాగే ఆత్మకూరు(ఎం) మండలంలోని 23 గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీలు 8 స్థానాలు ఉండగా అందులో మొత్తం ఓటర్ల సంఖ్య 25533 మందికి గాను పురుషులు12890 మంది ఓటర్లు, మహిళలు 12643 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకోనున్నారనీ తెలిపారు. ఆత్మకూరు (ఎం) పట్టణ గ్రామపంచాయతీ పోతిరెడ్డిపల్లి, పూల్లాయిగూడెం, రాఘవపురం, టి.రేపాక బిసి జనరల్ కు కేటాయించగా, కప్రాయిపల్లి, రాయిపల్లి (ఎస్సీ జనరల్), కూరెళ్ళ, తుక్కాపురం (ఎస్సీ మహిళ), మొరిపిరాల, పల్లెర్ల, పారుపల్లి, సింగారం, తిమ్మాపురం (బీసీ మహిళ), లింగరాజుపల్లి, మోదుగుంట, మోదుబావి గూడెం, సారగండ్లగూడెం, ఉప్పలపాడు (జనరల్), కొరటికల్, పల్లె పహాడ్, రహీంఖాన్ పేట, సర్వపల్లి (జనరల్ మహిళ) స్థానాలకు కేటాయించారు. ఆత్మకూరు (ఎం) ఎంపీటీసీ 8 స్థానాలకు గాను కప్రాయిపల్లి 1 (ఎస్సీ మహిళ) పల్లెర్ల 1 (బీసీ మహిళ), బీసీ జనరల్ 2 స్థానాలకు గాను ఆత్మకూర్ 1 (బిసి జనరల్), కొరటికల్ 1 (బీసీ జనరల్), జనరల్ మహిళ 2 స్థానాలకు గాను రహీంఖాన్ పేట 1(జనరల్ మహిళ), సింగారం 1 (జనరల్ మహిళ), జనరల్ స్థానాలు 2కు గాను కూరెళ్ళ 1(జనరల్), పారుపల్లి 1(జనరల్)గా రిజర్వేషన్ లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పద్మావతి, సూపర్డెంట్ లోకేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, సిపిఎం మండల పార్టీ అధ్యక్షుడు వేముల బిక్షం, పంచాయతీ సెక్రటరీ శేఖర్, మాజీ సర్పంచ్ జన్నాయకుడే నగేష్, గడ్డం దశరథ గౌడ్, దొంతరబోయిన భాస్కర్, బొబ్బల పద్మారెడ్డి, కోరే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఇరువురి కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో పలువురు మృతుల కుటుంబాలను శనివారం మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మచ్చ నాగేష్ తండ్రి మచ్చ వెంకటయ్య, పోకల మల్లమ్మ ఇరువురు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గ్రామ శాఖ అధ్యక్షులు కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, గ్రామ సెక్రెటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సీనియర్ నాయకులు ఆలంశెట్టి పరశురాములు, లక్కర్సు సత్యనారాయణ, ఆకుల వెంకయ్య, మాజీ వార్డ్ నెంబర్ గజ్జెల్లి పరశురాములు, టిఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ముత్తినేని కుమార్, గజ్జెల్లి యాదగిరి, కాలే సురేష్, బోడపట్ల నరేందర్ రెడ్డి, సుబ్బురు శీను, బిస్ రాములు, పంజాల రవి, గజ్జెల్లి నరసయ్య, గజ్జెల్లి ఎల్లయ్య, గజ్జెల్లి స్వామి, ముత్తినేని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ అమలుపట్ల హర్షం

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :*

బీసీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ ను స్థానిక సంస్థల్లో అమలు చేస్తూ జీవో విడుదల చేయడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలో ని బీసీ భవన్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్ట ణ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడు తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగానే బీసీ రిజర్వే షన్ జీవో విడుదలైంద న్నారు. రాబోయే రోజుల్లో బీసీలకు అన్ని రంగాల్లో ప్రభుత్వం స్థానం కల్పించా లన్నారు. రాజ్యాధికారం లక్ష్యంగా బీసీలు ఐక్యతతో ముందు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటే శ్వర్లు, ఉపాధ్యక్షులు



చేపూరి నరసింహచారి, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి, రావినూతల ఇందిరా, గోపాలపురం గ్రామ అధ్యక్షులు కాలువ వెంకటేశ్వరరావు, చికూరి అశోక్ గౌడ్, కొట్టు శేఖర్ హనీఫ్, శెట్టి శ్రీనివాస్, బండి నాగేశ్వరరావు, కంచర్ల కుంట్ల లలిత, కంబాల సీతమ్మ, వినోద్, శాసనాల నాగ శ్రీనివాసరావు, భీమిశెట్టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు




# లాటరీ ద్వారా మహిళా వార్డుల రిజర్వేషన్ల ఎంపిక



*నేరేడుచర్ల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలో 19 గ్రామ పంచాయతీల లో 168 వార్డులలో లాటరీ ద్వారా మహిళా వార్డుల రిజర్వేషన్ల ను శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి మోహన్ బాబు, ఎండిఓ డి సోమ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిక చేశారు, గతంలో మహిళా రిజర్వేషన్ కానీ వార్డులను లాటరీ పద్ధతి ద్వారా రిజర్వేషన్లను ఖరారు చేశారు, ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు నూకల సందీప్ రెడ్డి, బచ్చలకూరి ప్రకాష్, సురేష్ రెడ్డి, కొదమగుండ్ల నగేష్, సిరికొండ శీను, పొనుగోటి జంగయ్య, ఇంజమూరి వెంకటయ్య, ఎల్లబోయిన లింగయ్య, పాతూరి శ్రీనివాసరావు, మర్రి నాగేశ్వరరావు, రాపోలునవీన్, తక్కెళ్ళ నాగార్జున, కత్తి శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు

# రహదారిపై గుంత తో ప్రయాణికులు ఇక్కటు

*నేరేడుచర్లసెప్టెంబర్ 27 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలందిర్శించర్ల కందులవారి గూడెం మధ్యలో ఉన్న ఎన్ఎస్ పి కాలువ రోడ్డుపై గుంతతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్ల గురవుతున్నారు, కోటయ్య గూడెం కాలువ పోయే రోడ్డుపై గుంట పడి నెల రోజులకు కాగ పట్టించుకోకపోవడంతో చిన్న చిన్నగా పెద్దగుంటగా మారింది దీంతో ఆ గుంత మూలమలుపులో ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు వెంటనే గుంతను పూడ్చి వేసి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు

# సోమ గాని నరేందర్ గౌడ్ కు సోషియాలజీలో డాక్టరేట్

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణానికి చెందిన జేఏసీ నాయకులు సోమగాని నరేందర్ గౌడ్ కు ఉస్మానియా విశ్వవిద్యాల యం 12 న డాక్టరేట్ ప్రకటించి శనివారం ప్రెస్ నోట్ ను విడుదల చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగంలో మాజీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సి పాల్ ప్రొఫెసర్ చింత గణేష్ పర్యవేక్షణలో సామాజిక తెలంగాణ పీపుల్స్ ఆస్పిరేషన్స్, పొలిటికల్ పాజిబిలిటీస్ అండ్ హింద్రాన్సెస్ ఏ సోషియో లాజికల్ స్టడీ ఆఫ్ నల్ల గొండ డిస్ట్రిక్ట్ "అనే అంశంలో పరిశోధన చేసి పీహెచ్డీ పూర్తి చేసినందుకు గాను ఈ డాక్టరేట్ లభించిం ది. పీహెచ్డీ పట్టా పొందిన సోమ గాని నరేందర్ గౌడ్ ను కుటుంబ సభ్యులు మిత్రులు, వివిధ ప్రజా సంఘాల పలు రాజకీయ పార్టీల నాయకులు అభి నందించారు.

# శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు





*నేరేడుచర్ల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా ఆరవ రోజు శనివారం నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో, శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో అమ్మవార్లను శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు, ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసచార్యులు, ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, శ్రీ విజయ దుర్గ ఆలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన వారాహి అమ్మవారి విగ్రహాన్ని వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతో మంగళ వాయిద్యాలతో ప్రతిష్టించారు, భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి బారులు తీరారు, అనంతరం మహా అన్న ప్రసాద వితరణ చేశారు, ఆయా పూజా కార్యక్రమంలో ఎస్ ఐ రవీందర్ ఆలయ కమిటీ చైర్మెన్ లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, కొణతం చిన్న వెంకటరెడ్డి రెడ్డి, నాగండ్ల శ్రీధర్, కే సూరిబాబు, రాచకొండ రామ్మోహన్ రావు, కొణతం కృష్ణారెడ్డి, కట్ట గణేష్ రెడ్డి, ఎంబీఏ సీతారాంరెడ్డి, పులిజాల వెంకటరమణారావు, కొణతం రాంరెడ్డి, కొణతం సత్యనారాయణ రెడ్డి ఆరెక్రృష్ణారెడ్డి, వీరమల్లసత్యనారాయణ, గుర్రం మార్కండేయ, నోముల మల్లేశం, పెర బోయిన వీరయ్య, భువనగిరి అంజయ్య, గూండా సత్యనారాయణ, రాచకొండ విజయ్ కుమార్, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, మర్రు శ్రీనివాసరావు, మా శెట్టి మోహన్, ఏమి రెడ్డి శంకర రెడ్డి, శావయ్య, తదితరులు పాల్గొన్నారు

# వేపకాయల బతుకమ్మ ఉత్సవములు



*మేళ్ళచెర్వు సెప్టెంబర్ 27 ప్రభాత వార్త*

స్థానిక శ్రీ దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలోశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామ పంచాయితీ ఆవరణములో శ్రీ నగర్కాలనీలో, ప్రియ నగర్ కాలనీలో మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం వేపకాయల బతుకమ్మ ఉత్సవములు ఘనంగా జరిగాయి బతుకమ్మ తల్లికి పాలు, బెల్లం, బియ్యం పిండితో చేసిన వేపకాయలను నైవేద్యముగా ఆరగింపు చేశారు. మేళ తాళములతో భజన కోలాటములతో స్థానిక చెరువులలో సాంప్రదాయ ప్రకారంగా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వేలాది మంది మహిళలు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మండలంలో ఎంపీటీసీలో రిజర్వేషన్ లు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 27 ప్రభావత వార్త*

నేరేడుచర్ల మండలంలోని 7 ఎంపీటీసీల రిజర్వేషన్ ల వివరాలను ఎండిఓ సోమ సుందర్ రెడ్డి శనివారం సాయంత్రం తెలిపారు, పెంచికల్ దిన్న ఎస్ సి మహిళ, సోమారం ఎస్ సి జనరల్, దిర్శించర్ల బీసీ మహిళ, దాచారం బీసీ జనరల్, కల్లూరు బీసీ జనరల్, చిల్లేపల్లి జనరల్, మేడారం జనరల్ మహిళ రిజర్వేషన్లు ఖరారు అయినట్లు తెలిపారు

# నేరేడుచర్ల మండలంలోని సర్పంచుల రిజర్వేషన్లు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలంలోని 19 గ్రామ పంచాయతీల రిజర్వేషన్ లవివరాలను ఎండిఓ సోమ సుందర్ రెడ్డి శనివారం తెలిపారు, మండలంలోని 19 గ్రామ పంచాయ తీలకు గాను 5 గ్రామపంచాయతీలు ఎస్ సి, 2 గ్రామపంచాయతీలు ఎస్ టి, 8 గ్రామపం చాయతీలు బిసి, 4 గ్రామపంచాయతీలు జనరల్ స్థానాలుగా ఎంపికయ్యాయి, బక్కయ్య గూడెం జనరల్ మహిళ, బోడలుదిన్న బీసీ మహిళ, బూర్గుల తండా ఎస్ టి జనరల్, చిల్లేపల్లి జనరల్ మహిళ, దాచారం ఎస్ సి జనరల్, దిర్శించర్ల బీసీ మహిళ, ఫతేపురం బీసీ మహిళ, జానల్ దిన్న ఎస్ సి మహిళా, కల్లూరు బీసీ మహిళ, మేడారం జనరల్, ముకుందాపురం ఎస్ సి జనరల్, పెంచికల్ దిన్న ఎస్ సి జనరల్, పులగం బండ తండా జనరల్, రోడ్ల వారి గూడెం ఎస్ టి మహిళ, సోమవారం బీసీ జనరల్, వైకుంఠాపురం ఎస్ సి మహిళ, ఎల్లారం బిసి జనరల్, లాల్ లక్షీ మ్మపురం ఎస్ సి జనరల్, గా రిజర్వేషన్లు ఖరారు అయినట్లు తెలిపారు

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*



ప్రముఖ సా్వ తం్ర త్య నమరయెాధుడు తెలంగాణ ఉద్యమ కారుడు మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష మ్రణ్ బాపూజీ జయంతిని శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ,ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు ఆధ్వర్యంలో కొండా లక్ష మ్రణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించార, బిసి సంఘం నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, చిలకరాజు శ్రీను, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నరసింహ, రెబ్బ రమేష్, చిలివేరు శేఖర్, చిట్టిప్రోలు ఉపేందర్, నక్క శ్రీను, ఏలే శివ, యరమద సైదులు, కొండా రామకృష్ణా, నామ రవి, కనకయ్య, బత్తినీ శ్రీనివాస్, రావిరాల సత్యం, గంజి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

# క్రీడా పోటీల ద్వారా నైపుణ్యం పెంపొందుతుంది



*నేరేడుచర్ల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

క్రీడా పోటీల ద్వారా క్రీడాకారులు నైపుణ్యం పెంపొందుతుందని నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ అన్నారు, ఆయన సోమవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో వాలీబాల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా వాలీబాల్ పోటీలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల ద్వారా గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు, ఈ పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమములో మాజీ జెడ్ పి టి సి రాపోలు నర్సయ్య మార్కెట్ డైరెక్టర్ పి సైదిరెడ్డి ఎస్ గోపాల్ రెడ్డి కె సైదిరెడ్డి జి వీరాస్వామి పార్థనబోయిన నాగరాజు ఎన్ మనోజ్ మండల ఐఎన్ టియుసిఅధ్యక్షులు ఎన్ ఎన్ శ్రీనివాస్ఎం వెంకట్ క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**ఆలేరు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :**

ఆచార్య కొండ లక్ష్మణ్‌బాపూజీ ఆశయ సాధన కృషి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య అన్నారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలు పురస్కరించుకొని, శనివారం ఆలేరు పట్టణంలో కొండ లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ఉద్యమమే ఊపిరిగా జీవించిన ఉద్యమ కాగడ,పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవితం ప్రతి ఒక్క తెలంగాణ పౌరునికి స్పూర్తిదాయకమని అన్నారు.ఒక మారుమూల ప్రాంతంలో జన్మించి భారత స్వాతంత్ర ఉద్యమానికి,నిజాం నిరంకుశ వ్యతిరేక విధానాల ఉద్యమానికి,తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమాలకు,చేనేత సహకార ఉద్యమా



నికి ఊపిరి నందించిన మహనీయుడు.శాంతియుత మార్గంలో తెలంగాణ ఉద్యమాన్ని నడిపి తెలంగాణ జాతిపిత అయ్యాడని స్మరించుకొన్నారు. ఈయన జీవితం ప్రతి ఒక్క పద్మశాలి బిడ్డకు స్పూర్తిదాయకమై సమాజాన్ని సన్మార్గంలో నడిపే నాయకులు తయారవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ చింతకింది మల్లేశం,చింతకింది మురళి,కందగట్ల నరేందర్, బేతి రాములు,బింగి నరసింహులు,బడుగు జహంగీర్, ఆడెపు బాలస్వామి,బేతి శ్రీనివాస్,గుజ్జ అశోక్,మెరుగు కృష్ణమూర్తి, దొంత వెంకటేష్, ఏళ్ల అంబదాసు తదితర పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత

ప్రభుత్వ విప్

**ఆలేరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**



సాంకేతిక విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఐటిఐ లో నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణ యువతకు అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచనలో ముఖ్యమంత్రి ఐటిఐ లో ఏటీసీలను నిర్మించినట్లు తెలిపారు.ఏటీసీలలో శిక్షణ పొందిన యువతకు నేషనల్ మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.సాంకేతిక విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు 40 కోట్లతో ఏర్పాటు చేసిన ఏటీసీలో అధునాతన సాంకేతిక కోర్సుల్లో విద్యార్థులకు ఏడాది రెండేళ్ల పాటు శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే ఏటీసీలో అధునాతన సాంకేతిక పరికరాలను పరిశీలించారు.టెక్నికల్ ఇన్స్ట్రక్టర్ల యంత్రాల పనితీరును శిక్షణ వివరాలను వివరించారు.ఆలేరు ఐటిఐ ప్రిన్సిపల్ బి హరికృష్ణ మాట్లాడుతూ ఏటీసీలో శిక్షణ కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.భవిష్యత్తులో ఏటీసీల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్గా అప్గ్రేడ్ చేసేలా చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కో ఆపరేటివ్ అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్రెడ్డి,విద్యార్థులు,తల్లిదండ్రులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఉచిత హెల్త్ క్యాంపు

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**

ఆచార్య లక్ష్మణ్ బాపూజీ బాపూజీ 110 జయంతి సందర్భంగా శనివారం యాదగిరి గుట్ట పట్టణ కేంద్రంలోని అఖిలభారత పద్మశాలి అన్న సత్రం ఆధ్వర్యంలో స్త్రీ ధరణి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.సత్రం ఉపాధ్యక్షులు చుంచు నాగభూషణం బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ ఆచార్య కొండ లక్ష్మణ్‌బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్రసాధన కోసం అలుపెరుగని పోరాటం చేశారని,97 కులాలకు ప్రాతినిధ్యం కల్పించాలని వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం రోగులకు బీపీ,షుగర్ టెస్టులు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి బడుగు మల్లేశం, పద్మశాలి సంఘం పట్టణఅధ్యక్షుడు ఎర్రగుంట్ల వెంకటేష్,శ్రీ ధరణి హాస్పిటల్ వైద్య నిపుణులు జనరల్ సర్జన్ డాక్టర్ రేవంత్,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాకేష్ గౌడ్, గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి, ఆర్థోపెడిక్ డాక్టర్ జగదీష్ బాబు, డాక్టర్ రమేష్ ,హాస్పటల్ ఎండి శ్రీకర్ అండ్ శ్రీలక్ష్మి, డాక్టర్ అంబటి చిన్న



కిష్టయ్య, సీఈవో మద్దెల కరుణాకర్, సహాయ కార్యదర్శి గుజ్జ బలరాం, గజ్జి సూర్యనారాయణ,కోడూరి రాజు,ధర్మకర్తలు గుజ్జనిర్మల,అంకం నరసింహ, పులగం బిక్షపతి,కైరంకొండ మధు,పులగం కైలాసం,బొమ్మ సూర్యనారాయణ,మిర్యాల లక్ష్మి,ఎర్రగుంట్ల శేఖర్,మెరుగు మధు,రచ్చ లక్ష్మీబాయి,గోర్ల జ్యోతి,మెరుగు కిష్టయ్య,హేమలత, భాగ్యలక్ష్మి,గుర్రం స్రవంతి,రవి, మహేష్,నరేందర్,శంకర్ ,స్వాతి, సంతోష, సత్రం మేనేజర్ పాండురంగం, గ్రామస్తులు కర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలను పంపిణీ చేసిన కల్లూరి బ్రదర్స్

**తుర్కపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి,గ్రామ మాజీసర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో తమ సొంత ఖర్చులతో గ్రామ మహిళలందరికీ బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఆడబిడ్డలు అత్యంత వైభవంగా పువ్వులనే పూజిస్తూ జరుపుకునే అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని, అలాంటి పండుగకు మహిళను గౌరవిస్తూ చీరలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్యామ్ రెడ్డి, కె వెంకట నరసింహారెడ్డి, అంజిరెడ్డి, కొండపాక వెంకట్, పాపయ్య, నార నరసింహులు, పల్లెపాటి అనిల్, కరుణాకర్, కరుణాకర్ రెడ్డి, బాలయ్య, వేముల లక్ష్మీనరసయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో మదర్ డైరీ డైరెక్టర్ గా భాస్కర్

**రాజాపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**



రాజపేట మండల కేంద్రానికి చెందిన పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్‌గౌడ్ మదర్‌డైరీ డైరెక్టర్ గా భారీ మెజార్టీతో గెలుపొందారు. శనివారం హయత్ నగర్ లోని మదర్ డైరీలో జరిగిన రెండు జనరల్ డైరెక్టర్,ఒక మహిళ రిజర్వేషన్ స్థానాల ఎన్నికల పోలింగ్ జరగగా,ముగ్గురిలో సంధిల భాస్కర్‌గౌడ్ రికార్డ్ స్థాయిలో మెజార్టీ సాధించాడు.రెండు జనరల్ స్థానాలకు ఐదుగురు పోటీలో ఉండగా మొత్తం 308 మంది పాల చైర్మన్లు ఓట్లు వేయగా ఒక ఓటు తిరస్కరించబడగా 307 ఓట్లలో భాస్కర్ కు 240 ఓట్లు పోలయ్యా యి. దీంతో భాస్కర్ మదర్ డైరీ డైరెక్టర్గా గెలుపొందినట్లు ఎన్నికల అధికారి వెంకట్‌రెడ్డి ప్రకటించారు.భాస్కర్ ఎన్నిక పట్ల అన్ని పార్టీల వారు అభినం దించారు. డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ని భాస్కర్ కలిసి కృతజ్ఞతలు చెప్పారు.ఈ సందర్భంగా భాస్కర్‌ను సత్కరించి అభినం దించారు.సంధిలా భాస్కర్ గౌడ్ ఎన్నిక పట్ల రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ తోపాటు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల సొసైటీ డైరెక్టర్లు సభ్యులు భాస్కర్ ను అభినందించారు.రికార్డ్ స్థాయిలో 72 శాతానికి పైగా సందుల భాస్కర్ గౌడ్ కు ఓట్లు రాగా సందిలా భాస్కర్ గౌడ్ విషయంలో వార్ వన్ సైడు అయినట్లయినది.గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతుల ప్రభావం పార్టీ ప్రభావం,గత కొంతకాలంగా పాడి రైతులకు జరుగుతున్న అన్యాయంపై సందిల భాస్కర్ గౌడ్ చేస్తున్న న్యాయపోరాటం ప్రభావం ఓట్ల రూపేనా స్పష్టంగా కనిపించింది.




## శ్రీ పర్వతవర్ధిని దేవిగా దుర్గామాత దర్శనం

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవీ నవ రాత్రోత్సవాల సందర్భంగా ఆరవరోజు శనివారం అమ్మవారు శ్రీపర్వత వర్ధిని దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం ప్రాతఃకాలపూజ,అర్చనలు, పారాయణాలు శ్రీదేవీ మూలమంత్ర జపం మధ్యాహ్నం శ్రీదేవీ చతుషష్టి ఉపచార పూజ నీరాజన మంత్రపుష్పములు తీర్థప్రసాద వినియోగం జరిగాయి.సాయంకాలం నవావరణపూజ చతుషష్టి ఉపచార పూజ సహస్రనామార్చనలు మంత్రపుష్పములు తీర్థప్రసాద వినియోగం జరిగాయి.ఈ కార్యక్రమంలో అర్చకులు పురోహితులు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## సంధిల భాస్కర్ గౌడ్ గెలుపుతో రాజపేటలో సంబరాలు

**రాజాపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రానికి చెందిన పాల సొసైటీ చైర్మన్ టిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్ మదర్ డైరీ డైరెక్టర్ గా గెలుపొందడంతో శనివారం రాజపేటలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ ఫలితాలు అద్దం పడుతున్నాయన్నారు. రాజపేట పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేశం, రాష్ట్ర మాజీ సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, భాస్కర్, సురేష్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీగా ఎంపికైన బానోత్ సబిత

పేదింటి గిరిజన కుటుంబంలో వికసించిన విద్యా కుసుమం

**తుర్కపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం గొల్లగూడెం రామోజీ తండా కు చెందిన బానోతు సబితా సంతోష్ గ్రూప్ వన్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు సాధించి ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో డిఎస్పీగా ఎంపికయ్యారు. బానోతు సబిత గ్రూప్ వన్ లో 303 అత్యుత్తమ ర్యాంకు సాధించారు.భర్త సంతోష్ ప్రోత్సాహం తన మామ రాజపేట మండలం బేగంపేట ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ టీచర్ గా పనిచేస్తున్న బానోత్ రమేష్ నాయక్,అత్త కుటుంబ సభ్యుల సహకారం,గురువుల ప్రోత్సాహం వల్లే గ్రూప్‌వన్ లో ఉత్తమర్యాంకు సాధించినట్లు బానోతు సబిత తెలిపారు.గిరిజన పేదింటి కుటుంబంలో వెలిగిన విద్యాకుసుమం సబితకు పలువురు అభినందనలు తెలుపుతూ ప్రశంసించారు.

## 8 ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు

**రాజాపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**

రాజాపేట మండలం రఘునాథపురం శివారులోని వాగు నుండి శుక్రవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ఆదర్శంగా ఇసుక తరలింపు జరుగుతుండడంతో పెట్రోలింగ్ పోలీసులకు అందిన సమాచారం మేరకు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై చెప్పారు.

## హంతకులను త్వరగా పట్టుకోవాలి

హత్య ఘటన స్థలం పరిశీలించిన ఎస్పినర్సింహా

సూర్యాపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:

హంతకులను త్వరగా పట్టుకోవాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో కేసారం రోడ్డులో శుక్రవారం రాత్రి జరిగిన హత్య ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడ స్థానికులతో మాట్లాడినారు, హత్య సంఘటన వివరాలు గురించి డిఎస్పి సీఐలను అడిగి తెలుసుకున్నారు. ఆధారాలు సాక్ష్యాలు సేకరించి నిందితులను త్వరగా అరెస్టు చేయాలని ఆదేశించారు. పాత నేరస్తులపై ప్రత్యేక నిగా ఉంచి ఎప్పటికి అప్పుడు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే ఎంత వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. హంతకులను పట్టుకోవడానికి మూడు ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు. ఎస్పి గారి వెంట డి.ఎస్.పి ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రూరల్ ఎస్సై బాలు నాయక్ ఉన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన వారు బాపూజీ

సూర్యాపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:




కొండా లక్ష్మణ్ బాపూజీ, జయంతిని, పురస్కరించుకొని, జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పి నరసింహ. ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ. అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన వారు బాపూజీ అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణతొలి, ఉద్యమకారుడు, దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అన్ని దశల ఉద్యమాలలోనూ స్ఫూర్తిగా నిలిచారని, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, డి సి ఆర్ బి డీఎస్పీ రవి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్ఐ నారాయణ రాజు, ఆర్ ఎస్ ఐ లు అశోక్, సురేష్, రాజశేఖర్, సాయిరాం, సీసీ సందీప్, సిబ్బంది పాల్గొన్నారు

## ప్రశాంత వాతావరణంలో యూరియా టోకెన్లు పంపిణీ

మండల వ్యవసాయ అధికారి మల్లారెడ్డి.

.నూతనకల్.. సెప్టెంబర్ 27 ప్రభాత వార్త..



మండల పరిధిలోని తాళ్ల సింగారం క్లస్టర్ పరిధిలోని రైతు వేదిక యందు యూరియా టోకెన్ల ను శనివారం మండల వ్యవసాయ అధికారి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోని ఆయా గ్రామాల రైతులు మాత్రమే రావడం వలన ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా టోకెన్లు ప్రతి రైతుకు అందజేయడం జరిగిందని, దానితో రైతులు హర్షం వ్యక్తం చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, మండల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సాయి ప్రసాద్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

నూతనకల్.. సెప్టెంబర్ 27 ప్రభాత వార్త..

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి ఎంపీడీవో సునీత పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని వదులుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాల పై అవగాహ

తిరుమలగిరి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు తిరుమలగిరి ఎస్ఐ వెంకటేశ్వర్లు మండల కేంద్రంలోని అనంతారం గ్రామం లో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాబృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, తిగిలీకార్డ్ వివరాలు, వీగిశివివరాలు ఇతరులకు తెలపవద్దు, ఆయన చెప్పారు ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు ఆయన తెలిపారు సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి. మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారువ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ సలీమ్, హరిబాబు, సంజీవ చారి, విజయ్ కుమార్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య, గోపయ్య, కృష్ణ, చారి, పాల్గొన్నారు.

## భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మందుల సామిల్

తుంగతుర్తి. సెప్టెంబర్ 27. ప్రభాతవార్త..

ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టినట్టు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. మండల పరిధిలోని సంగెం గ్రామంలో రూ.20 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి ముగ్గు పోసి శంకుస్థాపన , గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. పేద ప్రజల చిరకాల కోరిక ప్రతి దళిత, గిరిజన, బడుగు బలహీన, మైనారిటీల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని అభివర్ణించారు. పేదవాళ్ల గ్రామాల్లో ఆత్మగౌరవంతో బతకాలి, పది మందిలో తలెత్తుకొని నిలబడలంటే ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని ఆలోచించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించినట్లు తెలిపారు.. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నేటి వరకు తుంగతుర్తి నియోజకవర్గానికి 1800 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశానని తిరుమలగిరిలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మిస్తున్నామని అలాగే అడ్డగూడూరు మండలంలో ఇండస్ట్రియల్ పార్కు కు ఏర్పాటు చేస్తున్నానని అన్నారు . తాను తుంగతుర్తి నియోజకవర్గాని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు అనంతరం డప్పు కళాకారులతో కలిసి డప్పు కొట్టారుఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పంచాయతీరాజ్ డిఈ లింగ నాయక్, ఏఈ మహేష్, హౌసింగ్ ఏఈ పూజ శ్రీ, గ్రామ కార్యదర్శి శేఖర్, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షుడు మారగాని వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఏషమల్ల వెంకన్న, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, సుంకరి జనార్దన్, జిల్లా మహిళా కమిటీ జనరల్ సెక్రటరీ బండారు సావిత్రమ్మ, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పచ్చిపాల సుమతి వెంకన్న, సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్, దాసరి శ్రీను, సంకినేని రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

తిరుమలగిరి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు సందర్భంగా తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మునీర్ హలీ పర్యవేక్షణలో కార్యాలయం సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది బతుకమ్మలను పేర్చి సంబరాలు చేశారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు మహిళలు బతుకమ్మ ఆటపాటలను చూసి ఆనందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల చిన్నంగా ఈ బతుకమ్మ సంబరాలని అన్నారు తెలంగాణలో బతుకమ్మకు ఎంతో ఆదరణ ఉందని మహిళలు సంతోషంతో బతుకమ్మ సంబరాలు చేస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రం కోసం పదవులను త్యాగం చేసిన ఘనత బాపూజీది

తిరుమలగిరి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల కేంద్రంలో పులే అంబేద్కర్ చౌరస్తా లో స్వాతంత్ర సమరయోధుడు , స్వరాష్ట్ర ఆకాంక్షీ కుడు, న్యాయ కోవిదుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమాల ఉపాధ్యాయుడు, సామాజిక మహాసభల రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సామాజిక కులాల నాయకులు, సామాజికవేత్తలు, రాజకీయ నాయకులు, మాట్లాడుతూ. స్వాతంత్రోద్యమంలో గాంధీ తో వివిధ ఉద్యమాల్లో పాల్గొన్నారని ,స్వరాష్ట్ర సాధన లక్ష్యంగా కొండా లక్ష్మణ్ బాపూజీ అనేక ఉద్యమాల్లో పాల్గొని బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమిస్తూ వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, చేనేత కుటీర పరిశ్రమలను అభివృద్ధి పదంలోకి తీసుకొచ్చారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో పదవులను తృణప్రాయంగా వదులుకొని ఉద్యమానికి ఊపిరి పోసారని అన్నారు. నాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ముందున్న నాయకులందరికీ అండదండగా ఉంటూ విప్లవాగ్నిలా విరజిల్లారాని అన్నారు. కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు కందుకూరి సోమన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి ఇన్చార్జ్ ఎల్లంల యాదగిరి, కందుకూరి ప్రవీణ్, రజక సంఘం మండల అధ్యక్షుడు పులిమామిడి సోమన్న, బీసీ హక్కుల సాధన సమితి తుంగతుర్తి నియోజకవర్గం కన్వీనర్ బండారి కిరణ్, పులిమామిడి వెంకన్న, పులిమామిడి బిక్షం, మద్దూరి రాములు, దుస్స రామ్మూర్తి, దుస్సా ఆంజనేయులు, గిలకత్తుల రాముగౌడ్, పులిమామిడి నరేష్, ఆమనగంటి నరసయ్య, ఆమనగంటి కృష్ణ, జంపాల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సర్పంచు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో సర్పంచు పదవులకు ప్రభుత్వం లాటరీ పద్దతిలో రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఈ మేరకు చౌటుప్పల్ ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్‌రెడ్డి లాటరీ పద్దతిలో పదవులకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను చేపట్టారు. గుండ్లబావి(బిసి-జనరల్), ఆరెగూడెం (బిసి-మహిళ), కాట్రేవు (ఎస్సీ-మహిళ), పంతంగి (ఎస్సీ-మహిళ), అంకిరెడ్డిగూడెం(జనరల్), ఎస్.లింగోటం(జ -మహిళ), కుంట్లగూడెం(జనరల్), మందోళ్లగ ూడెం(బిసి-జ నరల్) పెద్దకొండూరు(బిసి-మహిళ), మసీద ుగూడెం(జ నరల్), చిన్నకొండూరు(బిసి-మహిళ), ధర్మోజిగూడెం(ఎస్సీ-జనరల్), కొయ్యలగూడెం(జనరల్ -మహిళ), చింతలగూడెం(జనరల్), దామెర(ఎస్సీ-మహిళ), డి.నాగారం(బిసి-మహిళ), పీపల్‌పహాడ్( బిసి-జనరల్), అల్లాపురం(బిసి జనరల్), యనగంటితండా (ఎస్టీ జనరల్), దండుమల్కాపురం(బిసి-మహిళ), తూప్రాన్‌పేట (జనరల్-మహిళ), ఖైతాపురం(బిసి-మహిళ), ఎల్లగిరి(బిసి-మహిళ), ఎల్లంబావి(జనరల్-మహిళ) గ్రామ సర్పంచు పదవులకు లాటరీ ద్వారా రిజర్వేషన్లను ఖరారు చేసింది.

సంస్థాన్‌నారాయణపురం మండలంలో..

సంస్థాన్‌నారాయణపురం మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో సర్పంచు పదవులకు ప్రభుత్వం లాటరీ పద్దతిలో రిజర్వేషన్లను ఖరారు చేసింది. అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచు పదవికి (బిసి-మహిళ), బోటిమీదితండా (ఎస్టీ-మహిళ), చిల్లాపురం(ఎస్సీ-జనరల్), చిమిర్యాల (బిసి-జనరల్), డాకుతండా (ఎస్టీ-పురుషుడు), గుడిమల్కాపురం(బిసి-జనరల్), గంగమూలతండా(ఎస్టీ-పురుషుడు), గుజ్జ (ఎస్సీ-మహిళ), జనగాం(బిసి జనరల్), కడపగండితండా(ఎస్టీ-పురుషుడు), కడీలబావితండా(జనరల్-మహిళ), కంకణాలగూడెం(బిసి-జనరల్), కొర్ర తండా(ఎస్టీ-మహిళ), కొత్తగూడెం(బిసి-జనరల్), కోతులాపు రం(ఎస ్సీ-మహిళ), లచ్చమ్మగూడెం (జనరల్-పురుషుడు), లింగవారిగూడెం(బిసి-జనరల్), మల్లారెడ్డిగూడెం(జనరల్-పురుషుడు), మర్రిబావితండా (ఎస్టీ-పురుషుడు), మహ్మదాబాద్(ఎస్సీ-జనరల్), సంస్థాన్‌నారాయణపురం (బిసి-మహిళ), పల్లగట్టుతండా (ఎస్టీ-జనరల్), పొర్లగడ్డతండా (జనరల్-మహిళ), పుట్టపాక (జనరల్-మహిళ),రాచకొండ (ఎస్టీ-మహిళ), రాధానగర్‌తండా (ఎస్టీ-మహిళ), సర్వేల్ (బిసి-మహిళ), తుంబావితండా (ఎస్టీ-పురుషుడు), వావిళ్లపల్లి (జనరల్-మహిళ), వెంకంబావితండా (ఎస్టీ-మహిళ), వాచ్యతండా (ఎస్టీ-మహిళ)లకు కేటాయిస్తూ రిజర్వేషన్లు ఖరారు చేసింది.

## ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకై కృషి చేయాలి

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాత వార్త*

: తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆచార్యకొండ లక్ష ్మణ్ బాపూజీ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు, శనివారం పురపాలక కేంద్రంలోని చేనేత సహకార సంఘం అధ్యక్షులు భారత వాసుదేవ్ ఆధ్వర్యంలో 69 వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కొండ లక్ష ్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని చేనేత సహకార క్యాష్ క్రెడిట్ రుణాలు 40 కోట్లు మాఫీ చేసేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, మార్కెట్ కు అనుగుణంగా చేనేత కార్మికులు కళాకారులు విన్నూత డిజైన్లు రూపొందించి చేనేత పరిశ్రమను



అభివృద్ధికి కృషి చేయాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు సిత శ్రీ రాములు, చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి శ్రీనివాస్, బడుగు దానయ్య, పట్టణ నాయకులు భారత లవ కుమార్, తడక రమేష్, సీత సత్యనారాయణ, సూరపల్లి శ్రీనివాస్, అంకం మురళి, సీత చక్రపాణి, సిద్దుల రామచంద్రయ్య, గంజి అంజయ్య, గుండు వెంకటేష్, పగడాల బుచ్చమ్మ, భారత భారతమ్మ, రుద్ర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశావహుల్లో టెన్షన్ ...టెన్షన్

నోటిఫికేషన్ విడుదలపైనే ఆసక్తియాదాద్రి భువనగిరి జిల్లాలో ఖరారైన ఎంపీపీ, జడ్పిటిసి రిజర్వేషన్ల

స్థానాలుఎంపీపీ స్థానాల్లో ఆరు జనరల్, బిసి 7 ,ఎస్సీ 3 ,ఎస్టి1 చొప్పున కేటాయింపులుజడ్పిటిసి

స్థానాల్లో బీసీ 7, ఎస్సీ 3 ,ఎస్టీ 1, జనరల్ స్థానాలకు 6 చొప్పున కేటాయింపులు

*భువనగిరి ,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

గత కొంతకాలంగా రిజర్వేషన్ల ప్రకటనపై నెలకొన్న రాజకీయ నాటకీయ పరిణామాలకు శుక్రవారం ప్రభుత్వం తెరదించుతూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు సారధ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాలకు సంబంధించిన ఎంపీపీ ,జడ్పిటిసి స్థానాలకు రిజర్వేషన్లను అఖిలపక్షాల నేతల సమక్షంలో ప్రకటించారు. మహిళా రిజర్వేషన్ స్థానాలను మాత్రం ప్రతి కేటగిరిలో 2019లో జరిగిన మహిళా రిజర్వేషన్ల స్థానాల్లో మినహాయించి మిగిలిన స్థానాల్లో మహిళలకు డ్రా పద్ధతిలో రిజర్వేషన్లను కేటాయించారు. ఇదే విధానంలో ఎంపీపీ, జడ్పిటిసి ,సర్పంచ్, ఎంపీటీసీ ,వార్డు సభ్యులకు రిజర్వేషన్లను ప్రకటించారు.యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాలకు మండల పరిషత్ అధ్యక్షుల స్థానాలు, జడ్పిటిసి సభ్యుల స్థానాలకు రిజర్వేషన్లు ఇలా ఖరారయ్యాయి.అడ్డగుడూరు మండలంలోఎంపిపి (బిసి), జడ్పిటిసి (బిసి జనరల్),ఆలేరు మండలంలోఎంపిపి (బిసి మహిళ)జడ్పిటిసి (బిసి మహిళ),ఆత్మకూరు (ఎం) మండలంలోఎంపిపి (బిసి జనరల్),జడ్పిటిసి (బిసి మహిళ),భూదాన్ పోచంపల్లి మండలంలోఎంపిపి (బిసి మహిళ)ఖిజడ్పిటిసి (బిసి జనరల్),భువనగిరి మండలంలోఎంపిపి (జనరల్),జడ్పిటిసి (జనరల్ మహిళ),బీబీ నగర్ మండలంలోఎంపిపి (జనరల్ మహిళ),జడ్పిటిసి (జనరల్ ),బొమ్మల రామరం మండలంలోఎంపిపి (ఎస్ టి),జడ్పిటిసి (ఎస్ టి),చౌటుప్పల్ మండలంలోఎంపిపి (బిసి మహిళ),జడ్పిటిసి (బిసి మహిళ),గుండాల మండలంలోఎంపిపి (బిసి జనరల్),జడ్పిటిసి ( బిసి జనరల్),మోటాకొండూరు మండలంలోఎంపిపి (బిసి జనరల్),జడ్పిటిసి (జనరల్ మహిళ),మోత్కుర్ మండలంలోఎంపిపి (ఎస్ సి ),జడ్పిటిసి ( ఎస్సి జనరల్),నారాయణపూర్ మండలంలోఎంపిపి ( జనరల్),జడ్పిటిసి (జనరల్ ),రాజపేట మండలంలోఎంపిపి ( ఎస్ సి మహిళ),జడ్పిటిసి (ఎస్ సి మహిళ),రామన్నపేట మండలంలోఎంపిపి (ఎస్ సి),జడ్పిటిసి ( ఏస్సి ),తుర్కపల్లి మండలంలోఎంపిపి (జనరల్),జడ్పిటిసి ( జనరల్ మహిళ)ఖివలిగొండ మండలంలోఎంపిపి (జనరల్ మహిళ),జడ్పిటిసి ( బిసి జనరల్)ఖియాదగిరిగుట్ట మండలంలో ఎంపిపి ( జనరల్ మహిళ),జడ్పిటిసి (జనరల్ )ల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ అధికారులు అఖిలపక్షాల నేతల సమక్షంలో అధికారికంగా ప్రకటన చేశారు.

## త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలి రైతలకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

### రైతులతో కలెక్టరేట్ ముందు సీపీఎం ధర్నా

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

ప్రభుత్వం త్రిబుల్ ఆర్ కోసం భూసేకరణలో భాగంగా చిన్న,సన్న కారు రైతులు పంట భూములు కోల్పోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్న కారణంగా అలైన్మెంట్ మార్చాలని శనివారం కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని తుర్కపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరి, వలిగొండ, చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లో వేల ఎకరాలు రైతుల పట్టా భూములు త్రిబుల్ ఆర్ భూ సేకరణలో కోల్పోతున్నారని ప్రధానంగా చిన్న,సన్నకారు రైతులే నిర్వాసితులవుతున్నారని, భూములు కోల్పోతున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని, గతంలో అధికారంలోకి రాకముందు జిల్లా పరిధిలోని భువనగిరి, మునుగోడు శాసనసభ్యులు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ముందు ప్రకటించిన అలైన్మెంట్ కాకుండా 28 కిలోమీటర్లు కుదించడం వల్ల పట్టణ, మండల కేంద్రాలకు చేరువలో ఉన్న సారవంతమైన వరి, పత్తి పండే భూములు అత్యధికంగా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సేద్యయోగ్యం కానీ భూములను తీసుకోవాలని చట్టం చెబుతున్నా కొందరు పారిశ్రామికవేత్తలు రాజకీయ నాయకులు సంపన్న వర్గాలను కాపాడేందుకు అలైన్మెంట్ ను మార్చి రైతాంగానికి ఎక్కువ నష్టం కలిగించాలని చూస్తున్నారని, దీన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ డిమాండ్ పై సమస్త రైతాంగాన్ని కదిలిస్తూ అక్టోబర్ 6న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతులు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి.. నిర్వాసిత రైతులు దబ్బెడ రాములు, అవిశెట్టి పాండు,నాయకులు దొంతగాని పెద్దులు,గంగదేవి సైదులు, మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్ , పల్లెర్ల అంజయ్య, ఈర్లపల్లి ముత్యాలు,గంటపాక శివ, తదితరులు పాల్గొన్నారు.




## జెడ్పీటిసి, ఎంపిపి, ఎంపిటిసి స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలో 12 ఎంసిటిసి స్థానాలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసింది. చౌటుప్పల్ జెడ్పీటిసి పదవికి బిసి మహిళ, ఎంపిపి పదవికి బిసి-మహిళలకు కేటాయించారు. డి.నాగారం ఎంపిటిసి స్థానాన్ని (ఎస్సీ), చిన్నకొండూరు(ఎస్సీ-మహిళ), ఆరెగూడెం(బిసి), పంతంగి(బిసి), దండుమల్కాపురం(బిసి), పెద్దకొండూరు(బిసి-మహిళ), తూప్రాన్‌పేట(బి సి-మహిళ), కొయ్యలగూడెం(జనరల్), నేలపట్ల(జనరల్), పీపల్‌పహాడ్(జనరల్), జైకేసారం(జనరల్-మహిళ), ఎస్.లింగో టం(జనరల్ -మహిళ)లకు కేటాయించారు.

సంస్థాన్‌నారాయణపురం..

సంస్థాన్‌నారాయణపురం మండల ఎంపిపి, జెడ్పీటిసి పదవులను జనరల్ కేటగిరీలకు కేటాయించారు. నారాయణపురం-1 ఎంపిటిసి స్థానాన్ని (బిసి-మహిళ), నారాయణపురం-2(ఎస్టీ-మహిళ), గుడిమల్కాపురం(ఎస్టీ జనరల్), సర్వేల్-1(ఎస్టీ జనరల్), సర్వేల్-2(బిసి జనరల్), గుజ్జ(ఎస్సీ-మహిళ), కంకణాలగూడెం(ఎస్సీ జనరల్), పుట్టపాక(బిసి-జనరల్), జనగాం(బిసి-జనరల్), వావిళ్లపల్లి(బిసి-మహిళ), చిల్లాపురం(బిసి-జనరల్), పొర్లగడ్డతండా( మహిళా జనరల్), పల్లగట్టుతండా(జనరల్) స్థానాలకు కేటాయించారు.

## ఏకరూప దుస్తుల పంపిణీ

*చౌటుప్పల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హామాలీలు, దడువాయి, చాటవాలకు ఏకరూప దుస్తులను శనివారం మార్కెట్ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేయడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మార్కెట్ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, డైరెక్టర్లు ఎండి.గౌస్‌ఖాన్, వెంకట్‌రెడ్డి, సుర్వి వెంకటేశం తదితరులున్నారు.

## స్థానికం మరింత ఆలస్యమేబీసీ రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

*భువనగిరి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో కీలక ప్రకటన వెలువడింది .దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో శనివారం జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. గవర్నర్ వద్ద రిజర్వేషన్ బిల్లు పెండింగ్‌లో ఉండగానే ప్రభుత్వం జీవో (ఆదేశాలు) జారీ చేయడం సరైన పద్ధతి కాదని హైకోర్టు స్పష్టం చేసింది.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌పై కూడా కోర్టు స్పందించింది. అవసరమైతే ఎన్నికలను వాయిదా వేసి, చట్టపరమైన ప్రక్రియను పూర్తిచేయాలని సూచించింది.కోర్టుల జోక్యం ఉండకూడదనుకుంటే, ప్రభుత్వం ఎన్నికలను కనీసం 10 రోజులు వాయిదా వేయాలని హైకోర్టు సూచించింది.బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వ స్పష్టమైన నిర్ణయం ఏంటో తెలియజేయాలని హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ ఆమోదం లభించకముందే తీసుకున్న నిర్ణయాలు తరువాత వివాదాలకు దారితీయవచ్చని కోర్టు హెచ్చరించింది.విచారణలో ప్రభుత్వ తరఫు న్యాయవాదులు రిజర్వేషన్ల అమలు కోసం తీసుకున్న చర్యలను వివరించగా, పిటిషనర్ల తరఫు న్యాయవాదులు చట్టపరమైన లోపాలను ఎత్తిచూపారు. ఈ అంశంపై మరిన్ని వాదనలు విన్న హైకోర్టు, తదుపరి విచారణకు అక్టోబర్ 8కి వాయిదా వేసింది. గత వారం రోజులుగా స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం పల్లెల్లో వేడెక్కినట్లు కనిపించింది. శనివారం ఏకంగా ఏ గ్రామ పంచాయతీ ఏ కేటగిరికి ,ఏ జడ్పిటిసి స్థానం ,ఏ మండల పరిషత్ స్థానం, ఏ వార్డు స్థానం ఏ సామాజిక వర్గానికి రిజర్వేషన్లు దక్కుతుందో అఖిల పక్షాల నేతల సమక్షంలో అధికారికంగా అధికారులు ప్రకటన చేశారు .దీంతో రిజర్వేషన్లు తమకు అనుకూలంగా కలిసి వచ్చాయని భావించిన స్థానిక నేతలకు బీసీ రిజర్వేషన్ల జీవో జారీపై శనివారం సాయంత్రం హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేయడంతో కొంత నిరుత్సాహం నింపినట్లయ్యింది. దీంతో ఎన్నికల వాతావరణం ఒక్కసారి చల్లబడ్డట్లు కనిపిస్తుంది.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

*రామన్నపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్తప్రముఖ*

స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ తొలి, మలి, చివరి ఉద్యమ నాయకులు, సహకార సంఘాల సాధకుడు ఆచార్య కొండ లక్ష్ మ్రణ్ బాపూజీ 110వ జయంతి ఉత్స వాలను శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వెల్లంకి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెల్లంకి చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్ మ్రణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేమవరం సుధీర్ బాబు, సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోచబోయిన మల్లేశం, వనం సత్తయ్య, కొంగరి గోవర్ధన్, వనం పురుషోత్తం, కొంగరి జానయ్య, అయిటిపాముల పెద్దలు, సంఘం ప్రధాన కార్యదర్శి కైరం కొండ నాగభూషణ్, మాజీ ఎంపిటిసి బడుగు రమేష్, పున్న వెంకటేశం, రాపోలు స్వామి, కందుల హనుమంతు, జెల్ల శ్రీనివాస్, మిర్యాల జానకి రాములు, ముసం నారాయణ, భోగ భద్రయ్య, కోడి పాండు నాథ్, వనం నరసింహ, రవ్వ నరసింహ, కైరంకొండ నందు, మహేశ్వర అశోక్, గంజి చంద్రయ్య, రాపోలు బలరాం, పాండు, రుద్ర గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం కొండా లక్ష్మణ్ బాపూజీ

జిల్లా బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు,న్యాయవాది గొట్టిపాముల బాబురావు

*భువనగిరి ప్రభాతవార్త*

కొండ లక్ష్ మ్రణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా శనివారం భువనగిరి పట్టణకేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో జిల్లా బీసీ గొట్టిపాముల బాబురావు ఆధ్వర్యంలో సంఘం గౌరవ అధ్యక్షులు, న్యాయవాది గొట్టిపాముల బాబురావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ కొండ లక్ష్ మ్రణ్ బాపూజీ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహా నాయకుడని నూతనంగా ఏర్పడ్డ భువనగిరి నియోజకవర్గానికి మొదటి ఎమ్మెల్యేగా విజయం సాధించి హరిజన,గిరిజన,,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు.కార్మికులు,కష్టజీవుల కోసం ఎంతగానో తపించి వారి యొక్క అభివృద్ధికి కృషి చేశారని,తెలంగాణ



రాష్ట్రం ఏర్పాటు చేయాలని1969లో మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమానికి ఊపిరి ఊపిరి పోసారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ఎలాంటి పదవిని తీసుకోకుండా పోరాటం చేసిన నిస్వార్థ అభ్యుదవాది అని అన్నారు.ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ప్రజా సమస్యల కోసం పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెరుగు మధు, మాటూరి అశోక్, చింతకింది శ్రీధర్, శ్రీరామ్ సత్తయ్య, కస్తూరి శివ తదితరులు పాల్గున్నారు.

## భువనగిరి మండల రిజర్వేషన్ల ఖరారు

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

భువనగిరి జడ్పిటిసి, ఎంపీపీతో పాటు మండల పరిధిలోని 13 ఎంపీటీసీ స్థానాలకు, 34 సర్పంచ్ స్థానాలకు గాను శనివారం ప్రకటించిన రిజర్వేషన్ల ఖరారు వివరాలు. భువనగిరి జెడ్పిటిసి జనరల్ మహిళ, ఎంపీపీ జనరల్ మహిళ, నందనం ఎంపీటీసీ ఎస్సీ జనరల్, సర్పంచి బీసీ మహిళ, తుక్కాపురం ఎంపీటీసీ ఎస్సీ మహిళ, సర్పంచి ఎస్సీ జనరల్, అనాజిపురం ఎంపీటీసీ ఎస్టీ జనరల్, సర్పంచి ఎస్టీ జనరల్, ముత్తిరెడ్డిగూడెం ఎంపిటిసి జనరల్ మహిళ, సర్పంచి జనరల్, బస్వాపురం ఎంపిటిసి జనరల్, సర్పంచి జనరల్, వీరవెల్లి ఎంపీటీసీ బీసీ జనరల్, సర్పంచి బీసీ జనరల్, చందుపట్ల ఎంపీటీసీ బీసీ మహిళ, సర్పంచ్ బీసీ మహిళ, బొల్లెపల్లి ఎంపీటీసీ బీసీ జనరల్, సర్పంచి బీసీ జనరల్, పచ్చర్లబోడు తండా ఎంపీటీసీ జనరల్ మహిళ, సర్పంచి ఎస్టీ మహిళ, అనంతారం ఎంపీటీసీబీసీ మహిళ, సర్పంచ్ ఎస్సీ మహిళ, బియ్యం తిమ్మాపురం ఎంపీటీసీ జనరల్, సర్పంచి జనరల్, హనుమాపురం ఎంపిటిసి బీసీ జనరల్, సర్పంచి బీసీ మహిళ, కూనూరు ఎంపీటీసీ బీసీ జనరల్, సర్పంచ్ ఎస్సీ జనరల్,మన్నే వారి పంపు సర్పంచ్ బీసీ మహిళ, తాజ్పూర్ సర్పంచ్ జనరల్ మహిళ, రెడ్డి నాయక్ తండ సర్పంచ్ జనరల్ మహిళ, ఆకు తోట బావి తండా, సర్పంచ్ జనరల, సూర్య పల్లి సర్పంచ్ బీసీ జనరల్, సిరివేణి కుంట సర్పంచ్ జనరల్, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ బీసీ జనరల్, నమాజ్ పల్లి సర్పంచ్ బీసీ జనరల్, ఎర్రంబెల్లి సర్పంచ్ బీసీ జనరల్, గౌస్ నగర్ సర్పంచ్ బీసీ జనరల్, బండ సోమవారం సర్పంచ్ బీసీ జనరల్, ముస్తాల పెల్లి సర్పంచ్ ఎస్సీ మహిళ, చీమల కొండూరు సర్పంచ్ ఎస్సీ జనరల్, రామచంద్రాపురం సర్పంచ్ జనరల్ మహిళ, కేసారం సర్పంచ్ జనరల్ మహిళ, బాలంపల్లి సర్పంచ్ జనరల్, జమ్మాపురం సర్పంచ్ జనరల్, వడాయిగూడెం సర్పంచ్ జనరల్ మహిళ, గంగసానిపల్లి సర్పంచ్ ఎస్సీ మహిళ, వడపర్తి సర్పంచ్ బీసీ మహిళ, పెంచికల్ పాడ్ సర్పంచి బీసీ మహిళ గా ఉన్నాయి.

## మండలంలో ఖరారైన రిజర్వేషన్లు ఇవే

*గుండాల ,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :*

ఎట్టకేలకు ఉత్కంఠతకు తెరదించుతూ అధికారులు రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను ప్రకటించారు .మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు ,తొమ్మిది ఎంపిటిసి స్థానాలకు అధికారులు రిజర్వేషన్లను ఖరారు చేశారు.ఎంపీటీసీల రిజర్వేషన్లు ఇవే.. మండలంలోని వస్తాకొండూరు ఎంపీటీసీ స్థానం( ఎస్సీ మహిళ),పెద్దపడిశాల ఎంపీటీసీ స్థానం (బీసీ మహిళ ),గుండాల ఎంపీటీసీ స్థానం (బీసీ మహిళ ),అంబాల ఎంపీటీసీ స్థానం( జనరల్),సుద్దాల ఎంపీటీసీ స్థానం(బీసీజనరల్),సీతారాంపురం ఎంపీటీసీ స్థానం (జనరల్),మరిపడిగ ఎంపీటీసీ స్థానం (బీసీ జనరల్),వెల్మజాల ఎంపీటీసీ స్థానం (ఎస్సీ జనరల్),అనంతారం ఎంపీటీసీ స్థానం (జనరల్ మహిళ)ల కు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.సర్పంచి రిజర్వేషన్లు ఇలా ...మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీల సర్పంచ్ల స్థానాలు రిజర్వేషన్లు ఇలా కేటాయించారు.బండకొత్తపల్లి (బీసీ జనరల్)ఖి వస్తాకొండూరు (జనరల్),పెద్దపడిశాల (జనరల్ మహిళ),వంగాల (జనరల్ మహిళ),తుర్కలషాపురం (ఎస్సీ మహిళ),పాచిల్ల (జనరల్),గుండాల (జనరల్),నూనెగూడెం ( బీసీ మహిళ),గంగాపురం (బీసీ మహిళ)ఖిరామారం (బీసీ జనరల్),అంబాల (బీసీ మహిళ)ఖిమాసాన్ పల్లి (బిసి మహిళ),మరిపడిగ (ఎస్సీ జనరల్),సీతారాంపురం (జనరల్ మహిళ),వెల్మజాల (ఎస్సీ మహిళ),కొమ్మాయిపల్లి (ఎస్సీ జనరల్),అనంతారం (ఎస్సీ జనరల్)ఖిసుద్దాల (బీసీ జనరల్),బ్రాహ్మణపల్లి (బీసీ జనరల్), బురుజు బావి( జనరల్) కేటగిరీలకు కేటాయిస్తూ అధికారులు రిజర్వేషన్లను ఖరారు చేశారు.

## వలిగొండ మండల జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానిక సంస్థల రిజర్వేషన్ వివరాలు

*వలిగొండ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :*

వలిగొండ మండల స్థానిక సంస్థల రిజర్వేషన్ వివరాలు. జడ్పిటిసి బీసీ జనరల్, ఎంపీపీ జనరల్ మహిళ, వలిగొండ ఎంపీటీసీ 1 జనరల్ మహిళ, ఎంపీటీసీ 2 జనరల్, ఎంపిటిసి 3 బీసీ జనరల్, నా తల్లి గూడెం ఎంపీటీసీ జనరల్, గోకారం ఎంపీటీసీ జనరల్ మహిళ, గొల్లెపల్లి ఎంపిటిసి బీసీ జనరల్, సంగం ఎంపీటీసీ ఎస్సీ జనరల్, పొద్దుటూరు ఎంపీటీసీ బీసీ మహిళ, పైల్వాన్ పురం ఎంపిటిసి జనరల్, రెడ్ల రేపాక ఎంపీటీసీ బీసీ మహిళ, పులిగిల్ల ఎంపీటీసీ జనరల్ మహిళ, ఎం తుర్కపల్లి ఎంపీటీసీ బీసీ మహిళ, వెల్వర్తి ఎంపిటిసి బీసీ జనరల్, చిత్తాపురం ఎంపీటీసీ ఎస్సీ, అరూర్ ఎంపీటీసీ జనరల్, వేములకొండ ఎంపీటీసీ ఎస్సీ మహిళా, దుప్పల్లి ఎంపిటిసి బీసీ జనరల్ స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.

## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేత



*బీబీనగర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

:మండలం లోని వెంకిర్యాల గ్రామం శ్రీ లక్షీ మ్ర నారాయణ స్వామి ఆలయంలో శనివారం గ్రామానికి చెందిన కొండూరి జ్యోతి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అభిష్టి సిద్ధి లింగేశ్వర ఆలయంలో జరుగుతున్న సలహార నిర్మాణం, గణపతి, ఆంజనేయస్వామి, నవగ్రహ మండపం గోపుర నిర్మాణం కొరకు 50,116 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి ఇందిరా నారాయణరెడ్డి, నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్, మాజీ సర్పంచ్ అరిగే సుదర్శన్, మాజీ ఉప సర్పంచ్ కొండూరి వెంకటేష్ గౌడ్, బాల్ రాజ్, ఈవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*



ప్రజలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ సుధీర్ కుమార్ అన్నారు. మండలంలోని మూసి పరివాహక ప్రాంతాలైన గుర్రాల దండి తదితర గ్రామాల్లో సందర్శించి త్వరగా వరద ఉధృతి తలెత్తిన ఇబ్బందులను సిబ్బందితో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సిబ్బంది తీసుకోవాల్సి న జాగ్రత్తలపై సూచనలు అందజేశారు. ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ ఏ ఓ కే. హరీష్ కుమార్, భువనగిరి డివిజనల్ ఇంజనీరింగ్ వెంకటేశ్వర్లు, బీబీనగర్ ఏడి వి. మచందర్, ఏఈ మనోహర్ రెడ్డి, కాంట్రాక్టర్ పర్వతం మల్లేష్ తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

వివిధ సాంకేతిక కోర్సు లలో శిక్షణ పొందడం ద్వారా ఉద్యోగాలు పొందే అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఐటిఐ ప్రాంగణంలో సుమారు 42.5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టాటా సహకారంతో ఏటీసీలు ఏర్పాటు చేయడం జరిగిందని,సమాజంలో నిరుద్యోగ సమస్య వల్ల యువత పక్కదారి పడుతుందని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏటీసీలను ఏర్పాటు చేశారని, యువతకు టీఎస్పీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తునే ఒక వైపు ప్రైవేట్ సెక్టార్ లో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు.యువత కష్టపడి చదవాలని, తద్వారా ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు.మీ భవిష్యత్తు మీ కష్టం పైన ఆధారపడి ఉందని రెండు సంవత్సరాలు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకునే ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ ఒకేషనల్ శిక్షణ ఉంటే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. డిగ్రీ ఇతర చదువుల ద్వారా మాత్రమే కాకుండా సాంకేతిక విద్య ద్వారా ప్రభుత్వ ఉద్యోగం తో పాటు, ప్రైవేటు ఉద్యోగాలు పొందవచ్చు అని అన్నారు. ఏటీసీలలో శిక్షణ పొందిన వారికి భవిష్యత్తులో పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలోభువనగిరి ఏ టి సి ప్రిన్సి పల్ కే పి జయ, శిక్షణ అధికారి రామానంద్,జిల్లా లైబ్రరీ చైర్మన్ తి.శస్త్రి ,టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ భావని, ఐటిఐ బోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చెరువు లీకేజ్ కి మరమ్మతులు చేపట్టిన అధికారులు

*బీబీనగర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని పెద్ద చెరువు నిండుకుండలా మారి అలుగు పోస్తున్నది. అలుగు వద్ద లీకేజీ ఏర్పడడంతో ఇరిగేషన్ అధికారులు ముందస్తు గా పరిస్థితిని గమనించి లీకేజీని పూడ్చేందుకు చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం ఇరిగేషన్ ఈఈ కుర్షిద్, డి ఇ వెంకటస్వామి, నరసయ్య, ఏఈ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ శివ లు చెరువు కట్ట వద్ద పరిస్థితిని సమీక్షి ంచి ముందస్తు చర్యలు చేపట్టారు. ఇలాంటి ప్రమాదం చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకున్నారు.



## తలకిందులైన రాజకీయ సమీకరణలు

ప్రత్యర్థుల అంచనాలు తారుమారుమదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు భారీ షాక్

బీఆర్ఎస్ శ్రేణుల్లో అంబరానంటిన సంబరాలు

*భువనగిరి, సెప్టెంబర్ 27ప్రభాతవార్త:*

రాజకీయ సమీకరణలతో మదర్ డైరీ ఎన్నికల్లో అంచనాలు తారుమారయ్యాయి. కాంగ్రెస్‌కు పెద్ద దెబ్బ తగలగా, బీఆర్ఎస్ ఘన విజయం సాధించింది. ఉమ్మడి నల్లగొండ–రంగారెడ్డి జిల్లాలకు చెందిన పాల సంఘాల ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు రెండు స్థానాలను కైవసం చేసుకుని పార్టీ శ్రేణుల్లో ఆనందం నింపారు. ఈ ఎన్నికల్లో మొత్తం మూడు డైరెక్టర్ స్థానాల కోసం తొమ్మిది మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. శనివారం వెలువడిన ఫలితాల ప్రకారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలోని రచ్చ లక్ష్మీ ్మ నర్సింహారెడ్డి 154 ఓట్లు, సందిల భాస్కర్ గౌడ్ 240 ఓట్లు, కర్నాటి జయశ్రీ 176 ఓట్లు సాధించి విజేతలుగా నిలిచారు. మిగతా అభ్యర్థుల ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి: గట్ల రాధిక 55, మోతే పూలమ్మ 3, సూదగని విజయ 63, కుంచాల ప్రవీణ్ రెడ్డి 9, పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి 16, శీలం వెంకట నర్సిరెడ్డి 152 ఓట్లు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మద్దతుతో పోటీ చేసిన కుంచాల ప్రవీణ్ రెడ్డికి కేవలం 9 ఓట్లు రావడం కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర నిరాశ కలిగించింది. పార్టీ బలపరిచిన అభ్యర్థి ఘోర ఓటమి పాలవ్వడంతో, స్థానికంగా కాంగ్రెస్ ప్రభావం గణనీయంగా తగ్గిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక బీఆర్ఎస్ శ్రేణుల్లో మాత్రం విజయోత్సాహం నెలకొంది. ఈ ఫలితాలతో మదర్ డైరీ ఎన్నికల్లో పార్టీ తన పట్టు మరింత బలోపేతం చేసుకుందని, రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ ప్రభావం స్పష్టంగా కనిపించనుందని అంచనా. రాజకీయ వర్గాలు ఈ ఫలితాలను రానున్న తీవ్ర ప్రభావం చూపుతోందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు .కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం వచ్చిందని, బీఆర్ఎస్ మాత్రం బలోపేతం అవుతున్నదని భావిస్తున్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ని స్ఫూర్తి గా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలి

*సూర్యాపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:*




కొండా లక్ష ్మణ్ బాపూజీ ని స్ఫూర్తి గా, తీసుకొని వారిఆశయాలను, కొనసాగించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. సమీకృత కార్యాలయాల జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించిన 110 వ కొండా లక్ష ్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా జిల్లా, కలెక్టర్, హాజరై, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష ్మణ్ బాపూజీ మహాత్మా గాంధీని స్ఫూర్తి గా తీసుకొని ఆనాడు పరిస్థితులు చాలా కఠినంగా ఉన్నాయని వాటి నుంచి ప్రజలను బయటకు తీసుకొచ్చేందుకు, ప్రజలకు హక్కులు కల్పించేందుకు న్యాయవాదిగా, ప్రజాప్రతినిధిగా, మంత్రిగా ప్రజల సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతగానో పోరాడినారని కొనియాడారు. మహనీయుల చరిత్రలు కొత్తతరానికి తెలియజేయాలనీ, మనమందరం కలిసి వారి ఆశయాలు కొనసాగించేందుకు కృషి చేయాలని సూచించార ు. అదనపు, కలెక్టర్, కే. సీతారామారావు మాట్లాడుతూ కొండ లక్ష ్మణ్ బాపూజీ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ, సహకార సంఘాల కోసం మొట్టమొదటగా బీజం వేశారని, తెలంగాణ తొలి మలి దశ ఉద్యమ చరిత్రలో వారి పేరు అనంతరం. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో , ఉషశ్రీ, రూప, స్వస్తిక్లకు, ఉపకారవేతనమును, కలెక్టర్, చేతులమీదుగా, అందజేశారు. బిసివెల్ఫేర్అధికారి, నరసింహారావు, మాజీ మున్సిపల్ కమిషన్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బీసీ సంఘం నాయకులు చల్లమల్ల నరసింహా, రామప్రభు, శారదా దేవి, పద్మశాలి నాయకులు అప్పం శ్రీనివాస్, పెండెం కృష్ణ, బంటు కృష్ణ, బయ్య మల్లికార్జునయాదవ్, వెంకటేశ్వర్లు, నగేష్, సైదులు, తల్లమల హుస్సేన్, యుగంధర్, లక్ష ్మణ్, లింగయ్య, టీఎన్జీవో సెక్రటరీ దున్న శ్యామ్, తదితరులు కొండ లక్ష ్మణ్ బాపూజీ గారి పోరాట చరిత్రను, త్యాగాలను, స్మరించుకుంటూ ఈ కార్యక్రమం లో మాట్లాడారు.

## భారీ వర్షాలదృష్ట జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎగువ ప్రాంతాల్లో అధిక వర్షాల వల్ల ఉధృతంగా ప్రవహిస్తున్న మూసి నదులోకి ఎవరు వెళ్ళవద్దు. జిల్లా ఎస్పీ నరసింహ

*.సూర్యాపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:*



మూసి నదిలో వరద ఉధృతి దృష్ట్యా జిల్లా ఎస్పీ శనివారం సూర్యాపేట రూరల్ పరిధి ఎదురువారిగూడెం బీమారం వంతెన వద్ద మూసి నది ప్రవాహాన్ని పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల దృష్ట్యా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, మూసి ప్రాజెక్ట్ అధికారులతో సమన్వయంగా పని చేయాలని అన్నారు. పరిస్థితులు అంచనా వేస్తూ మూసి పరివాహక గ్రామాల ప్రజలను జాగ్రత్త పరచాలని ఆదేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల మూసినది ఎగువ ప్రాంతంలో విస్తారంగా కురుస్తున్న బారి వర్షాల ప్రభావంతో మూసి ప్రాజెక్టు పూర్తిగా నిండి ఉన్నది, అధికారులు దిగువకు ప్రాజెక్ట్ నీటిని వదులుతున్నారు కావున మూసి దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ కోరారు. దీని ప్రభావంతో జిల్లాలో మూసి దిగువ పరివాహక ప్రాంత సూర్యాపేట రూరల్, పెననహాడ్, నేరేడుచర్ల, పాలకవీడు, మఠంపల్లి మండలాలో గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఉధృతంగా ప్రవహిస్తున్న నది దాటుతూ వాగులు దాటుతూ అలాగే చేపల వేటకు వెళుతూ మృత్యువాత పడుతున్న సంఘటనలు చూస్తున్నాం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావున ప్రజలు మూసీ నది, బిక్కేర వాగు పరిసర ప్రాంతాల వారు జాగ్రత్తలు పాటించాలని పోలీసు వారు చూశాను పాటించాలని అన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 కు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ 8712686026 ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలి. ఎస్పీ వెంట సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట రూరల్ ఎస్సై బాలునాయక్, సిబ్బంది ఉన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలి

.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్.



*. నూతనకల్.. సెప్టెంబర్ 27 ప్రభాతవార్త..*

కళ్యాణ లక్ష్మి ్మ పథకం పేదింటి ఆడబిడ్డలకు ఒక గొప్ప వరమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నూతనకల్, మద్దిరాల మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి ్మ ,షాదీ ముబారక్, సీఎం సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. తెలంగాణలో ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే విజయం అని, రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నూతనకల్, మద్దిరాల మండలాలలో ఉన్న సీలింగ్ భూముల గురించి అసెంబ్లీలో చర్చించి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించేందుకు కృషి చేశానని, అట్టి భూములను ప్రభుత్వం సర్వే చేస్తుందని, సర్వే అనంతరం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, మద్దిరాల తహసిల్దార్ అయేషా ఫర్విన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు కృష్ణా నాయక్, జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, ఇరుగు కిరణ్ కుమార్, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, కట్ట మల్లారెడ్డి, పగిళ్ల అశోక్ రెడ్డి, లింగాల రామచంద్రయ్య, చిర్ర శ్రీనాథ్, పసుల వెంకన్న, పసుల రవి, కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్27(ప్రభాత వార్త )*



జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలో స్వంచందంగా ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొని లబ్ధిదారులను ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు భైరబోయిన మహారాజ్ ముదిరాజ్, మధుకర్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీక బతుకమ్మ పండుగ

అంబరానింటిన బతుకమ్మ సంబరాలు

.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*.సూర్యాపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:*

బతుకమ్మ పండుగ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. శనివారం, కలెక్టరేట్, కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ సతీమణి తో కలిసి పాల్గొని గౌరమ్మ కి పూజనిర్వహించి, ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి మన తెలంగాణ లోనే వుందని, మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను అలకరించి గుమ్మడి బొడ్డెమ్మ, పసుపు గౌరమ్మ కొలువు దీరగా బతుకమ్మ చుట్టూ మహిళలు పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ఆడబిడ్డలు వైభవంగా బతుకమ్మ పండుగ చేయటం కనువిందుగా ఉందని అన్నారు. ప్రజలందరూ ఆనందంగా నవ్వుతూ, సుఖ సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాక్షి ంచారు. కలెక్టరేట్ మహిళా ఉద్యోగులతో కలిసి కలెక్టర్ సతీమణి బతుకమ్మ ఆడినారు. కలెక్టరెట్ ప్రాంగణం అంత బతుకమ్మ ఆడుతూ పాటలు పాడటంతో వేడుకలు అంబరాన్ని, అంటకుల, బతుకమ్మ వేడుకలలో మొదటి బహుమతి మహిళ, శిశు సంక్షేమ శాఖ కు, ద్వితీయ బహుమతి డి ఆర్ డి ఏ శాఖ కు, తృతీయ బహుమతి ఐ డి ఓ సి (డి ఎం హెచ్ ఓ, ట్రెజరి, బాల సద న్, రెవిన్యూ ) సిబ్బంది కి , ప్రత్యేక బహుమతి టి ఎస్ ఎస్ కళాకారులకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి డబ్ల్యూ ఓ దయానందరాణి, డి సి ఓ పద్మ, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.



## అకాల వర్షాలు వరదలకు పూడిపోయిన వ్యవసాయ బావి

**60 సంవత్సరాల నుండి రెండు రైతు కుటుంబాల ఆధారం కరువు**

**రాజాపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**



రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన చిగుళ్ల చంద్రపాల్, మల్లయ్య లకు సంబంధించిన వారు ఆధారపడి జీవిస్తున్న 60 సంవత్సరాల వ్యవసాయ బావి ఇటీవల వర్షాల వరదల వల్ల కూరుకుపోయింది. రెండు కుటుంబాలు ఆరు దశాబ్దాల కాలం నుండి ఆ వ్యవసాయ బావి పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. నాలుగు ఎకరాలలో పంటలు పండించుకుంటూ ఇంకొకరికి చేతులు చాచకుండా బ్రతుకు వెల్లదిస్తున్నారు. అనుకోని ప్రకృతి వైపరీత్యం ఆ రెండు కుటుంబాల జీవనాధారంపై వేటు వేసింది. కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ఆ రెండు కుటుంబాలు శనివారం తహసీల్దార్ ఇంద్రాకర్ అనితకు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ స్పందించి రెండు కుటుంబాలను ఆదుకోవాలని, వ్యవసాయబావి పునరుద్ధరణ జరిగేలా చర్యలు తీసుకొని మునిగిపోయిన మోటార్ల కు బదులుగా కొత్త మోటర్లు మంజూరీ చేసి ఆదుకోవాలని సిపిఐ మండలశాఖ కార్యదర్శి చిగుళ్ల లింగంపలువురు నాయకులు కోరుతున్నారు.

## లలిత త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి అలంకరణ

**తుర్కపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో శ్రీ దుర్గాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి అమ్మ వారు 6వరోజు లలిత త్రిపురసుందరీదేవి గా అలంకారంలో దర్శన మిచ్చారు. అమ్మవారికి పెసర గారెలు, పులి హోర ను నైవేద్యంగా సమర్పించారు. పూజా కార్యక్రమంలో అన్న ప్రసాద దాతలు మాజీ సర్పంచ్ సొక్కుల లతా మోహన్ రెడ్డి, జూపల్లి రేణుక శ్రీనివాస్, పాంగల ఆశ బాల నరసింహ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భవాని మాత మాల వేసుకున్న స్వాములు దిలీప్ కుమార్ భవాని, బాల నరసింహ భవాని, బన్నీ భవాని, సాయి భవాని, శశి కుమార్ భవాని, శ్రవణ్ కుమార్ భవాని, మహాలక్ష్మి మాత వైష్ణవి మాత, ధరణి మాత, భావన మాత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మహిళ మృతి

**రాజాపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**



విద్యుత్ షాక్ కు గురై నకిరేకల్ కు చెందిన మహిళ మృతి చెందిన సంఘటన శనివారం రాజాపేట మండలకేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలంలోని గొర్రెకలపల్లి గ్రామానికి చెందిన సంపంగి తిరుపతయ్య అండాలు దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి జీవనోపాధి కోసం రాజాపేటకు వలస వచ్చారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు వున్నారు. గ్రామంలో రాళ్లను కొడుతూ జీవనం సాగిస్తున్నారు. రాజాపేట లో ఓ బ్రిక్స్ కంపెనీ వద్ద పూరి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. కాగా సంపంగి అండాలు (47) ఉదయాన్నే మంచి నీళ్ల కోసం పక్కనే ఉన్న ఓ ఇంటికి వెళ్లి తీసుకొని వస్తున్న క్రమంలో కిందికి వేలాడుతున్న కరెంట్ వైర్ ను పైకి ఎత్తుతున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురై అపస్మారక స్థితికి చేరుకుంది. పక్కనే ఉన్నవారు గమనించి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

## మండలంలో ఎంపీటీసీ రిజర్వేషన్ల ఖరారు

**నడిగూడెం , సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**

మండలంలో 8 ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్ ఖరారు చేశారు. వివిధ రాజకీయ పక్షాల నాయకుల సమక్షంలో ఎన్నికల సంఘం జారీ చేసిన జీవోలో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం రిజర్వేషన్లు ఖరారు చేశారు. కాగిత రామచంద్రపురం ఎంపీటీసీ స్థానం బిసి, కరివిరాల ఎస్సీ, సిరిపురం జనరల్, వల్లపురం బీసీ, బృందావనపురం బీసీ మహిళ, నడిగూడెం జనరల్ మహిళ, రామాపురం జనరల్, రత్నవరం ఎస్సీ మహిళకు రిజర్వేషన్ చేశారు. ఎస్సీలకు రెండు స్థానాలు బీసీలకు మూడు స్థానాలు జనరల్ కు మూడు స్థానాలు రిజర్వేషన్ చేస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నడిగూడెం ఎంపీపీ బీసీ మహిళకు, జడ్పిటిసి బీసీ జనరల్ కు రిజర్వేషన్ చేస్తూ ప్రతిపాద నసిద్ధం చేశారు.

## ఘనంగా ముగిసిన అఖండ హరినామ సంకీర్తన మహోత్సవం

**రాజాపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో 24 గంటలు నిరంతరంగా సాగిన అఖండ హరి నామ సంకీర్తన మహోత్సవ కార్యక్రమం శనివారం సాయంత్రం ముగిసింది. శుక్రవారం సాయంత్రం 100వ, హరినామ సంకీర్తన హరే రామ హరే కృష్ణ భక్త బృంద ద్వితీయ వార్షికోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెడదీపు సత్యనారాయణ తెలిపారు. సుమారు 12 గ్రామాల భజన మండలి బృందం అఖండనామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెడదీపు సత్యనారాయణ చెప్పారు. సాయంత్రం పూర్ణాహుతి సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం శ్రీకృష్ణనంద మఠం సాధుమాత చే ప్రవచన కార్యక్రమాలు జరిగాయి. అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని జెల్ల స్వాతి పరమేష్ గౌడ్ దంపతులు నిర్వహించగా నిర్వాహకులు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఎలాంటి అద్భుత కార్యక్రమాలతో గ్రామ ప్రజలు గ్రామం ఎంతో సుఖసంతోషాలతో కొనసాగుతారని పలువురు నిర్వాహకులను ప్రశంసించారు.

## మోటకొండూరు మండల జడ్ పి టి సి,ఎం పి టి సి, సర్పంచుల రిజర్వేషన్లు విడుదల

**మోటకొండూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**

మోటకొండూర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలనుకుంటున్న స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు బీసీలకు 42 శాతం అనుకూలంగా ప్రకటించారు. మోటకొండూరు జడ్ పి టి సి జనరల్ మహిళ,ఎం పి పి బి సి జనరల్,ఎం పి టి సి రిజర్వేషన్లు మోటకొండూరు 1 బి సి జనరల్,మోటకొండూరు 2 జనరల్,కాటపల్లి బి సి జనరల్,చాడ బి సి మహిళ, చందేపల్లి జనరల్ మహిళ ,అమ్మనబోలు జనరల్,మాటూరు ఎస్ సి మహిళ గా ప్రకటించారు.మండలంలోని సర్పంచులు మోటకొండూర్ జనరల్ మహిళా,అరేగూడెం జనరల్ మహిళ, గిరబోయినగూడెం బి సి జనరల్ ,సికిందర్ నగర్ జనరల్,కాటేపల్లి జనరల్ మహిళా,ముత్తిరెడ్డిగూడెం బి సి జనరల్,నాంచారిపేట బి సి జనరల్, కదిరేణిగూడెం బి సి మహిళ, కొండాపూర్ జనరల్, చామపూర్ జనరల్, చందేపల్లి ఎస్ సి జనరల్,తేర్యాల బి సి మహిళ,అమ్మనబోలు ఎస్ సి మహిళ,అబిద్‌నగర్ జనరల్ మహిళ, మాటూర్ బి సి జనరల్, పెద్దబావి శాఖంపల్లి బి సి మహిళ, ఇక్కుర్తి ఎస్ సి జనరల్,చాడ జనరల్,వర్టూర్ బిసి మహిళ రిజర్వేషన్లు ప్రకటించారు.కానీ కోంత మంది తమకు అనుకూలంగా లేవని కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం.ఏదిఏమైనా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైతేగాని ఒక నిర్ణయానికి వచ్చినట్లు అవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## జెడ్ పి టి సి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచుల రిజర్వేషన్ ఖరారు

**తుర్కపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచుల రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. జెడ్పిటిసి జనరల్ మహిళ, ఎంపీపీ జనరల్, 10 ఎంపీటీసీల లో తుర్కపల్లి ఎస్సీ జనరల్, వాసాలమర్రి ఎస్టీ జనరల్, మాదాపూర్ ఎస్టీ మహిళ, దత్తాయి పల్లి బిసి మహిళ, వీరారెడ్డిపల్లి బీసీ మహిళ, ములకలపల్లి బీసీ జనరల్ ,రుస్తాపూర్ బీసీ జనరల్, గంధ మల్ల జనరల్ మహిళ, ధర్మారం జనరల్, నాగాయపల్లి ఎస్టీ జనరల్ గా రిజర్వేషన్లను ప్రకటించారు .సర్పంచుల రిజర్వేషన్ వివరాలు మాదాపూర్ బీసీ జనరల్, చిన్న లక్ష్మాపురం బీసీ మహిళ ,దత్తాయి పల్లి ఎస్సీ మహిళ, మల్కాపూర్ ఎస్సీ జనరల్, పల్లె పహాడ్ ఎస్సీ మహిళ, తిరుమలపూర్ బిసి మహిళా, వెంకటాపూర్ బీసీ మహిళ, ఇందిరానగర్ బీసీ జనరల్, తుర్కపల్లి బీసీ జనరల్, రుస్తాపూర్ బీసీ జనరల్, వేల్పు పల్లి బిసి మహిళ, ధర్మారం జనరల్ మహిళ, గంధ మల్ల జనరల్, గొల్లగూడెం ఎస్టీ జనరల్, గోపాల్పురం జనరల్, కోణాపురం జనరల్ ,కొండాపురం జనరల్ మహిళ, నాగాయపల్లి జనరల్ ,వాసాలమర్రి జనరల్ మహిళ ,వీరారెడ్డిపల్లి జనరల్ మహిళ ,ఇబ్రహీంపూర్ బీసీ మహిళ, వెంకటాపూర్ బీసీ మహిళ, ములకలపల్లి ఎస్టీ మహిళ గుజ్జవాని కుంట తండా ఎస్టీ మహిళ, రామోజీ నాయక్ తండా ఎస్టీ జనరల్ ,మోతీరామ్ తండా ఎస్టీ మహిళ, జెతిరామ్ తండా జనరల్, పెద్దతండ ఎస్టీ మహిళ, బద్దూతాండా ఎస్టీ మహిళ, రాంపూర్ తండా బీసీ జనరల్ ,భోక్లా తండా ఎస్టీ జనరల్, బబులు నాయక్ తండ ఎస్టీ మహిళ ,బిలియా నాయక్ తండా ఎస్టీ జనరల్ గా అధికారులు రిజర్వేషన్లను ఖరారు చేశారు.

## నేరేడుచర్ల మండలంలో ఎంపీటీసీలో రిజర్వేషన్ లు

**నేరేడుచర్ల ,సెప్టెంబర్ 27, ప్రభావతవార్త:**

నేరేడుచర్ల మండలంలోని 7 ఎంపీటీసీల రిజర్వేషన్ ల వివరాలను ఎండిఓ సోమ సుందర్ రెడ్డి శనివారం సాయంత్రం తెలిపారు, పెంచికల్ దిన్న ఎస్ సి మహిళ, సోమారం ఎస్ సి జనరల్, దిర్శించర్ల బీసీ మహిళ, దాచారం బీసీ జనరల్, కల్లూరు బీసీ జనరల్, చిల్లేపల్లి జనరల్, మేడారం జనరల్ మహిళ రిజర్వేషన్లు ఖరారు అయినట్లు తెలిపారు.

## యాదగిరిగుట్ట దేవస్థానంకు ఎక్సలెన్సీ అవార్డ్

**సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రదానం**

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 28: ప్రభాతవార్త:**




అంతర్జాతీయ పర్యాటక దినోత్సవములలో భాగముగా తెలంగాణ టూరిజమ్ ఎక్సెలెన్స్ అవార్డ్ కు తొలి పుణ్యక్షేత్రముగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం ఎంపికఅయింది. శనివారము సాయంత్రం సంప్రదాయవేదిక సాయంత్రంశిల్పారామములో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కార్యనిర్వహణాధికారి జి. రవి, ఎ ఇ ఓ లు జూశెట్టి కృష్ణ, గజవెల్లి రఘు ఈ అవార్డును అందుకొన్నారు. ఇట్టి అవార్డుకు ఈ క్షేత్రమునకు ఎంపిక చేసినందుకు తెలంగాణ టూరిజం శాఖ వారికి ధన్యవాదములు తెలుపుతూ, అవార్డు రావడం ఎంతో ఆనందదాయకమని దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి. రవి నాయక్ అన్నారు .యావత్ దేవస్థాన సిబ్బంది సంతోషాన్ని వ్యక్తపరచారు.

## లండన్ లో శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి కల్యాణోత్సవం

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి కల్యాణోత్సవములో భాగంగా శనివారం లండన్ నగరంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. మిల్టన్ కేన్స్ ప్రాంతంలో శ్రీ స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా, శాస్త్రబద్ధంగా జరగగా ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు మేయర్ జేమ్స్ ల్యాంక్ హిస్టరీ, కౌన్సిలర్ పిందర్, చౌహన్ లతోపాటు పుర ప్రముఖులు అనేకమంది విచ్చేసి శ్రీ స్వామివారి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆశీర్వచనము తీర్థప్రసాదవితరణ జరిగింది.

## రాజపేటలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**రాజాపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు. శనివారం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద రాజపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భోగా జ్ఞానేందర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్రను వివరిస్తూ రాష్ట్ర సాధనలో ఉద్యమించిన స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం అందరూ పాల్గొనాలన్నారు, బిర్రు శ్రీనివాసులు, ఎక్కలదేవి లక్ష్మయ్య, బిర్రు లవన్, పొన్న సంతోష్, డాక్టర్ చిన్నం సంతోష్, బిర్రు శ్యామ్, చిన్నం శేషాద్రి ఉపేందర్, ఎక్కలదేవి మధు తదితరులున్నారు.

## ఎట్టకేలకు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

**అనంతగిరి సెప్టెంబర్ 27 ప్రభాత వార్త:**

ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. శనివారం ఎన్నికల అధికారులు రిజర్వేషన్ల ప్రక్రియను ప్రకటించారు. 9 ఎంపీటీసీ స్థానాలు, 20 గ్రామపంచాయతీ స్థానాల్లో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ వివరాలు ఇలా ఉన్నాయి అనంతగిరి మండలం జడ్పీటీసీ ఎస్సీ జనరల్, ఎంపీపీ ఎస్సీ జనరల్ కాగా ఎంపీటీసీలు అమీనాబాద్ బీసీ మహిళ,అనంతగిరి బీసీ మహిళ,ఖానాపురం ఎస్సీ మహిళ,పాలవరం ఎస్టి జనరల్,మొగలాయి కోట జనరల్,శాంతి నగర్ బీసీ మహిళా,త్రిపురవరం ఎస్సీ జనరల్,వాయిల సింగారం ఎస్టీ మహిళా,గొండ్రియాల బీసీ జనరల్ గా రిజర్వేషన్లు ప్రకటించగా సర్పంచులు కొత్తగూడెం ఎస్టీ జనరల్,గోండ్రియాల ఎస్సీ జనరల్,లక్కవరం బీసీ మహిళ,శాంతినగర్ బీసీ జనరల్,మొగలాయి కోట బీసీ జనరల్,బొజ్జగూడెం తండా జనరల్,కిష్టాపురం బీసీ జనరల్,పాలవరం బీసీ జనరల్,పాలవరం తండా జనరల్,చనుపల్లి బీసీ జనరల్,అనంతగిరి ఎస్సీ మహిళా,అమీనాబాద్ బీసీ మహిళా,ఖానాపురం బీసీ మహిళా,వెంకట్రామాపురం బీసీ జనరల్,పాత గోల్తాండ జనరల్ మహిళా,కొత్త గోల్తాండ ఎస్టీ జనరల్,వసంతాపురం ఎస్టీ జనరల్,వాయిల సింగారం ఎస్సీ జనరల్,త్రిపురవరం ఎస్సీ జనరల్,అజ్మీర తండా ఎస్టీ జనరల్ బీసీ జనరల్ గా రిజర్వేషన్లు ప్రకటించారు. గత రెండు సంవత్సరాల నుండి మండలంలోని గ్రామాల వారిగా ఎదురుచూస్తున్న కొందరి ఆశావాహుల ఆశలు గల్లంతయ్యాయి.అనుకున్న రిజర్వేషన్లు రాకపోవడంతో సందిగ్ధంలో పడ్డారు. ముఖ్యంగా ఓసి సామాజిక వర్గాల్లో పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు మొండి చూపించడంతో పలువురు ఆశావాహులు నిరాశకు గురయ్యారు. మరోవైపు మండలానికి కొత్త నాయకత్వం రాబోతున్నందుకు పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో హుండీలోని నగదు చోరీ



**పెద్దవూర సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**

శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రిపూట గుర్తుతెలియని దొంగలు పడి హుండీలోని నగదు చోరీ చేసిన సంఘటన చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెప్పలమడుగు శివారులోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులుహుండీతాళాలు పగులగొట్టిఅందులో పదివేల రూపాయలు దొంగిలించినట్లు తెలిపారు. . శనివారం ఉదయం 6 గంటల సమయంలో గుడిని శుభ్రం చేయడానికి వెళ్లిన జానపాటి వెంకన్న హుండీ తాళాలు పగలగొట్టి ఉండడం గమనించి గుడి చైర్మన్ యాదాల గంగరాజుకు సమాచారం ఇచ్చారు. దీంతో గంగరాజు, గ్రామస్తులు కలిసి వెళ్లి గుడిలో తాళం పగలగొట్టిన హుండీని గమనించి అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై ప్రసాద్ తెలిపారు

## జిల్లా టైక్వాండో ఆల్ఫా విద్యార్థి ప్రతిభ.

**త్రిపురారం. ప్రభాతవార్త:**



అంశం ఏదైనా ఆల్ఫాదే అగ్రస్థానం అనే విషయం మరోసారి రుజువైంది. నల్గొండ పట్టణంలో అండర్ 14 17 విభాగాల్లో శనివారం నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా టైక్వాండో 2025 2026 ఛాంపియన్స్ టోర్నమెంట్ లో మండల కేంద్రంలోని ప్రముఖ విద్యా సంస్థ ఆల్ఫా పాఠశాలకు చెందిన ఎండి సమీర్ ఖాన్ జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సోహెల్, ప్రిన్సిపాల్ ఎంఎ సలీంలు తెలిపారు. శనివారం వారు స్థానికంగా మాట్లాడుతూ సుమారు 150 మంది క్రీడాకారులు టోర్నమెంట్ లో పాల్గొన్నగా 48 మంది క్రీడాకారులు బంగారు పథకాలు సాధించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. అందులో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి సమీర్ ఖాన్ బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే అవకాశం దక్కినందుకు ఆయనని వారు అభినందించారు. ఈ విజయానికి కారణమైన వరల్డ్ విన్నర్ టైక్వాండో కోచింగ్ యూనస్ కమల్ కృషి అద్వితీయమన్నారు. బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సమీర్ ఖాన్ ను ఉపాధ్యాయులు అభినందించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**నిడమనూరు ప్రభాతవా సెప్టెంబర్27**

నిడమనూర్ మండల పరిషత్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. చిత్రప టానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ సుజాత, జూనియర్ అసిస్టెంట్ కీర్తి, సంజయ్ కుమార్, శశాంక్ పుల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి రిజర్వేషన్ల జోలికొస్తే సహించం



**హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :**

లంబాడీల ఎస్టీ రిజర్వేషన్ల జోలికి వస్తే సహించేది లేదని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణ లోని టౌన్ హాల్ జరిగిన గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నగేష్ రాథోడ్ అధ్యక్షతన శనివారం జరిగిన లంబాడ గిరిజన ఆత్మీయ సమావేశములో పాల్గొని ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ కోయ, గోండు జాతుల వెనక లంబాడీలకు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న రాజకీయ నాయకుల భరతం పడతామని అన్నారు. సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు చేస్తున్న చర్యలు గమనిస్తున్నామని వారికి సరైన సమాధానం చెప్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లంబాడ జాతి సుమారుగా 90 నియోజకవర్గాలలో ప్రజా ప్రతినిధులను ఎంపిక చేయడంలో కీలకంగా ఉన్న విషయం గమనించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడి జాతి వర్గాలకు న్యాయం చేసి రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న వారిని అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి గిరిజన నాయకులు వెంకటేశ్వర్లు నాయక్, బాణావత్ జగన్ నాయక్, గుగులోతు కృష్ణ నాయక్, డాక్టర్ వెంకటాద్రి నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి వెంకట్రాం నాయక్,డాక్టర్ జిలేంద్రుడు, అజ్మీర నాగరాజు నాయక్, గుగులోతు డాక్టర్ మోహన్ రావు నాయక్, చందు నాయక్,నరసింహ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాజు రాథోడ్, నాగు నాయక్ భరత్,పద్మ బాయ్, హేమ్ల నాయక్, లావుడియా శీను, బాణావత్ సైదా, రాజశేఖర్ కోట నాయక్, గుగులోతు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరా వు, మరీ నాయక్, హుస్సేన్ నాయక్, బాస్య నాయక్, పాల్గొన్నారు

## ఫర్టిలైజర్ షాప్ పై అధికారుల తనిఖీలు, స్టాక్ సీజ్

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27**

హాలియా మండల కేంద్రంలోని ప్రియాంక ఫర్టిలైజర్ షాపును మండల వ్యవసాయ అధికారి మల్లేష్, పోలీస్ సిబ్బంది కలిసి శనివారం ఆకస్మికంగా అతనికి చేశారు. ఫర్టిలైజర్స్ షాప్ కి నిన్న యూరియా వచ్చింది. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖకు సమాచారం అందించి అమ్మాలి కానీ సంబంధిత షాప్ యజమాని నిన్న సాయంత్రం రైతులకు అమ్ముకున్నారు. ఈ విషయం పై వ్యవసాయ శాఖ కానీ పోలీసు సిబ్బంది లేకుండా అమ్మడం వల్ల ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘన కిందికి వస్తుంది. షాప్ లో ఉన్నటువంటి 47 బస్తాలు యూరియా స్టాక్ సీజ్ చేసి, వ్యాపారికి నోటీస్ ఇచ్చి సీజ్ పోలీసులకు కంప్లైంట్ చేసినట్లు ఏవో మల్లేష్ తెలిపారు.మండలంలోని ప్రతి ఒక్క ఎరువుల షాప్ యజమానులు యూరియా అమ్మకాలు రాత్రులు చేయకూడదని ఒకవేళ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

**హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష ్యంగా ప్రభుత్వం పని చేస్తుందని నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు కాలనీ సమీపంలో ఐటిఐ అడ్వాన్డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువత ఉపాధి అవసరాల కోసం అడ్వాన్న్డ టెక్నాలజీ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుంద న్నారు. పెరుగుతున్న టెక్నాలజీ పరంగా భారత దేశములో ఎన్నో పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు ఈ శిక్షణతో లభిస్తాయన్నారు. టాటా టెక్నాలజీ సౌజన్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 149 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు యువతకు భవిష్యత్తు ను ఉపాధిని చూపుతాయి అన్నారు అడ్వాన్న్డ టెక్నాలజీ సెంటర్లలో విద్య నేర్చుకుని ఉపాధి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కోరారు.

## మునగాల మండల గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు

**మునగాల ,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :**

మునగాల మండల గ్రామ పంచాయతీ స్థానాలు రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆశావహులు హర్షం వ్యక్తం చేస్తున్నారు .42 శాతం బిసి రిజర్వేషన్ ప్రకారం జీవో నెంబర్ 9 ప్రకారం రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ప్రజల్లో బీసీ వాదుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. మండలంలోని 22 గ్రామ పంచాయతీల స్థానాలకు రిజర్వేషన్ల ప్రకారం మునగాల మండల గ్రామ పంచాయతీ రిజర్వేషన్లు ఇలా విడుదల చేశారు. మండలాల్లోని పలు గ్రామపంచాయతీ రిజర్వేషన్లు ఈదుల వాగు తండా జనరల్, నేలమర్రి ఎస్సీ మహిళ, మాధవరం బీసీ జనరల్, వెంకట్రాంపురం ఎస్సీ జనరల్,తాడ్వాయి బీసీ మహిళ,విజయరాఘపురం బీసీ జనరల్ ,రేపాల బీసీ జనరల్, సీతానగరం ఎస్టి,నరసింహులగూడెం బీసీ జనరల్, జగన్నాధపురం బీసీ జనరల్, కలకోవ జనరల్ ,మునగాల జనరల్ మహిళ, నారాయణగూడ ఎస్సీ మహిళ, కృష్ణానగర్ జనరల్ మహిళ , బరాకత్ గూడెం బీసీ మహిళ, గణపవరం బీసీ జనరల్ ,తిమ్మారెడ్డి గూడెం ఎస్సీ జనరల్,కొక్కిరేణి బీసీ మహిళ,ముకుందాపురం ఎస్సీ జనరల్ ,ఆకుపాముల జనరల్, నరసింహపురం జనరల్ ,కోదండరాంపురం జనరల్ మహిళ ,లుగా రిజర్వేషన్లు ఖరారైనట్లు అధికారులు ప్రొసీడింగ్లో తెలిపారు.దీంతో పోటీ దారులు పార్టీ పెద్దల ఆశీస్సుల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు.

## బీసీలకు సముచిత న్యాయం

**నడిగూడెం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్ కల్పిస్తూ జీవో 9 జారీ చేయడం పట్ల బీసీలకు కాంగ్రెస్ సముచిత న్యాయం కల్పించిందని ఆ పార్టీ బీసీ నాయకులు అన్నారు.ఇచ్చిన మాట నిలుపుకోవడం పట్ల హర్షం ప్రకటించారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 రిజర్వేషన్ ఇస్తామని చెప్పిన హామీ నెరవేర్చారన్నారు. ఈ రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికీ అమలు చేయలేదని బీసీ నేతలు అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ శాతం బీసీలు పోటీ చేసి రాజకీయ పదవులు పొందే అవకాశం కాంగ్రెస్ కల్పించిందని కాంగ్రెస్ బీసీ నేతలు అంటున్నారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వము 22 శాతం రిజర్వేషన్లు మాత్రమే బీసీలకు కల్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్టీఆర్ ప్రభుత్వం బీసీలకు 34 రిజర్వేషన్లు కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేయడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ బీసీ నాయకులు అంటున్నారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ బీసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజపేట మండల సర్పంచ్ రిజర్వేషన్లు ఇవే

**రాజాపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**

రాజపేట మండలం సర్పంచ్ రిజర్వేషన్లు 2025 శనివారం అధికారికంగా ప్రకటించారు. బసంతపురం జనరల్, బేగంపేట్ బీసీ మహిళ, బొందుగుల బీసీ మహిళ, బూరుగుపల్లి జనరల్, చల్లూరు బీసీ మహిళ, దూది వెంకటాపురం ఎస్సీ జనరల్, జాల ఎస్సీ మహిళ,కాల్వపల్లి బీసీ మహిళ,కొండ్రెడ్డి చెరువు జనరల్,కుర్రారం ఎస్సీ జనరల్, లక్ష్మక్క పల్లి బీసీ జనరల్, మల్లా గూడెం జనరల్, నర్సా పురం జనరల్ మహిళ,నేమిలా బీసీ జనరల్, కొత్తజాల జనరల్ మహిళ, పాముకుంట బీసీ జనరల్, పారుపల్లి ఎస్సీ మహిళ, పుట్ట గూడెం ఎస్టి మహిళ, రఘునాథపురం జనరల్ మహిళ,రాజాపేట ఎస్సీ జనరల్,రేణిగుంట బీసీ జనరల్, సింగారం బీసీ జనరల్,సోమవారం జనరల్ రిజర్వేషన్లు కాగా ఎంపీటీసీ 11 స్థానాలకు రిజర్వేషన్లు కూడా ప్రకటించారు. సింగారం బీసీ జనరల్, పాముకుంట బీసీ మహిళ,రేణిగుంట బీసీ జనరల్,బేగంపేట బీసీ జనరల్, రాజాపేట ఎస్సీ మహిళ, చల్లూరు బీసీ మహిళ,రఘునాథపురం జనరల్, నేమిల జనరల్ మహిళ, పారుపల్లి ఎస్సీ జనరల్, బందుగుల జనరల్, దూది వెంకటాపురం జనరల్ గా నిర్ణయించారు.

## జెడ్ పి టి సి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచుల రిజర్వేషన్ ఖరారు

**ఆలేరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :**

ఆలేరు మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచుల రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. జెడ్పిటిసి బీసీ మహిళ, ఎంపిపీ బీసీ మహిళా, 7 ఎంపీటీసీల లో శారజీపేట ఎస్సీ మహిళా, గొలనుకొండ బీసీ జనరల్, టంగుటూరు జనరల్, రాఘవాపురం బీసీ మహిళా, కొలనుపాక1,బీసీ జనరల్, కొలనుపాక2,జెనరల్ మహిళా, రిజర్వేషన్లు ప్రకటించారు. .సర్పంచుల రిజర్వేషన్ వివరాలు తూర్పుగూడెం జెనరల్ మహిళా, శారజీపేట ఎస్ సి జెనరల్, కొల్లూరు జనరల్, గొలనుకొండ జెనరల్, టంగుటూరు బీసీ మహిళా, శాల్వనాపురం బీసీ జనరల్, మందనపల్లి ఎస్ సి మహిళా, సాయి గూడెం ఎస్ సి మహిళా, మంతపురి బీసీ జెనరల్, పటేల్ గూడెం ఎస్ సి జెనరల్,గుండ్లగూడెం జనరల్ మహిళా, శ్రీనివాస పురం జనరల్, కంది గడ్డ తండా ఎస్ టీ జనరల్, భైరం నగర్, రాజానగరం బీసీ జనరల్, కొలనుపాక బీసీ మహిళా, రాఘవాపురం బీసీ మహిళా,అధికారులు రిజర్వేషన్లను ఖరారు చేశారు.

## లలిత దేవి అవతారంలో కనకదుర్గమ్మ

*నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్27*



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శనివారం లలితా దేవి అవతారంలో దుర్గ మాతను అలంకరించారు. దుర్గమ్మ మాల వేసిన భక్తులు, మహిళలు అనేకమంది భక్తులు వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు ఘనంగా జరిపించారు ఈ కార్యక్రమంలో నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో జరిగింది..

## యూరియా కష్టాలు! తప్పడం లేదు తిప్పలు మహిళ రైతులకు



*నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్20*

నిడమనూరు మార్కెట్ కార్యాలయంలో అగ్రికల్చర్ కార్యాలయంలో రైతులు మహిళా రైతులు ఉదయమే టోకెన్ల కోసం శనివారంబారులు కట్టి క్యూలైన్లో నిలబడ్డారు. అన్నదాతలకు ఎరువు కష్టాలు తప్పడం లేదు, రెండు నెలలు దాటుతున్న ఇంకెన్నాళ్లు తిప్పలని మహిళా రైతులు వాపోయారు. నిడమనూరు వ్యవసాయ సహకార సంఘం కార్యాలానికి శనివారం20 మెట్రిక్ టన్నుల (444) బస్తాలు. యూరియా వచ్చిందన్న సమాచారం,, తెలుసుకున్న గ్రామస్తులు శనివారం సైతం ఆటోలలో, మోటారు వాహనాలపై యూరియా బస్తాలను , ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది. ఒక్కొక్కరికి రెండు బస్తాలు చొప్పున ఇచ్చారు.

## రిజర్వేషన్లతో ఖంగుతిన్న ఆశావహులు బిసిలకే అగ్ర తాంబూలం ఎస్సీ, ఎస్టీలు ఉన్నచోట జనరల్ ఓసీలకు దక్కిన రిజర్వేషన్లు



*తల్లాడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ ఎంపిటిసిలకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయంలో రిజర్వేషన్లు ప్రకటించడంతో ఆశావాహులంతా ఒక్కసారి ఖంగుతిన్నారు. అనుకున్నదొక్కటి.. అయిం దొకటి... బోల్తా కొట్టిందిలే బుల్‌బుల్ పిట్ట అన్న చందంగా నాయకులందరూ ఒకటి అనుకుంటే రిజర్వేషన్ల పుణ్యమా అంటూ నాయకుల ఆశలన్నీ అడియాశలయ్యాయి. తల్లాడ మేజర్ పంచాయితీ బిసి జనరల్ కాగా, మూడు ఎంపిటిసిలు కూడా బిసిలకు రిజర్వేషన్లు కావడంతో ఆశావాహులు బిక్క ముఖంతో కనిపించారు. అలాగే కుర్నవల్లి, అన్నారుగూడెం, మల్లవరం, పినపాక, గోపాల్‌పేట పంచాయితీలలో ప్రధాన రాజకీయ నాయకుల ఆశలన్నీ బుగ్గిపాలయ్యాయి. అయితే ఆయా గ్రామాల్లోని ఎంపిటిసిలు మాత్రం జనరల్ ఓసి కావడంతో కొంత ఆశాజనకంగానే ఉన్నా సాధారణంగా రాజకీయ నాయకులు గ్రామపంచా యితీల పైనే ఎక్కువ మోజు చూపుతుంటారు. ఇది ఇలా ఉంటే అంబేద్కర్ నగర్‌లో వంద శాతం ఓటర్లు దళితులు కాగా అక్కడ ఓసి జనరల్ కాగా, మల్సూరు తండాలో దాదాపు 98 శాతం గిరిజనులుండగా అది ఓసి కావడంతో రిజర్వేషన్ల వ్యవహార శైలిపై ప్రజలు భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా ఎంపిపి ఎస్సీ మహిళ రిజర్వ్ అయింది. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి, సూపరెంటెంట్ వాణిశ్రీ పర్యవేక్షణలో డ్రా తీసే కార్యక్రమం చేపట్టారు.

## ఫర్టిలైజర్ షాప్ పై అధికారుల తనిఖీలు, స్టాక్ సీజ్



*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27*

హాలియా మండల కేంద్రంలోని ప్రియాంక ఫర్టిలైజర్ షాపును మండల వ్యవసాయ అధికారి మల్లేష్, పోలీస్ సిబ్బంది కలిసి శనివారం ఆకస్మికంగా అతనికి చేశారు. ఫర్టిలైజర్స్ షాప్ కి నిన్న యూరియా వచ్చింది. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖకు సమాచారం అందించి అమ్మాలి కానీ సంబంధిత షాప్ యజమాని నిన్న సాయంత్రం రైతులకు అమ్ముకున్నారు. ఈ విషయం పై వ్యవసాయ శాఖ కానీ పోలీసు సిబ్బంది లేకుండా అమ్మడం వల్ల ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘన కిందికి వస్తుంది. షాప్ లో ఉన్నటువంటి 47 బస్తాలు యూరియా స్టాక్ సీజ్ చేసి, వ్యాపారికి నోటీస్ ఇచ్చి సీజ్ పోలీసులకు కంప్లైంట్ చేసినట్లు ఏవో మల్లేష్ తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్క ఎరువుల షాప్ యజమానులు యూరియా అమ్మకాలు రాత్రులు చేయకూడదని ఒకవేళ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం



*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు కాలనీ సమీపంలో ఐటిఐ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువత ఉపాధి అవసరాల కోసం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుంద న్నారు. పెరుగుతున్న టెక్నాలజీ పరంగా భారత దేశములో ఎన్నో పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు ఈ శిక్షణతో లభిస్తాయన్నారు. టాటా టెక్నాలజీ సౌజన్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 149 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు యువతకు భవిష్యత్తు ను ఉపాధిని చూపుతాయి అన్నారు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో విద్య నేర్చుకుని ఉపాధి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకోసం సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజలకు చేరువ అవుతుందని తెలిపారు. పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను రాష్ట్ర వ్యాపితంగా ప్రారంభించామన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో నిర్మించిన ఈ విద్యా సంస్థలో విద్యార్థులు సాంకేతికంగా ఉపయోగపడే రోబోటిక్స్ అడ్వాన్స్డ్ టెక్నాలజీ లో చేరి నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, ఎరగాని నాగన్న గౌడ్, తన్నీరు మల్లికార్జునరావు, ఎండి అజేష్ పాషా ఇతర నాయకులు పాల్గొన్నారు

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

*నిడమనూరు ప్రభాతవా సెప్టెంబర్27*



నిడమనూర్ మండల పరిషత్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ సుజాత, జూనియర్ అసిస్టెంట్ కీర్తి, సంజయ్ కుమార్, శశాంక్ పుల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వామ్మో ఓజీ బాధుడు

**-థియేటర్ నిర్వహకుల నిర్లక్ష్యం .. ప్రేక్షకుల ప్రాణసంకటం**

**-మొన్న కింద పడి ఇరువురిని గాయపరిచిన సౌండ్‌బాక్స్**

**-నిన్న కురిసిన పైటాప్**

**-వసూళ్ళు ఫుల్ ... సౌకర్యాలు నిల్**

**-ఆగ్రహావేశాలకు గురవుతున్న ప్రేక్షకులు**

**-పట్టింపులేనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని సినిమా థియేటర్ యాజమాన్యాల వింత పోకడ తారా స్థాయికు చేరుతుంది. ప్రేక్షకుడు థియేటర్‌లోకి వస్తే చాలు జేబులు గుల్ల చేస్తారు ... కానీ అందులో కొంత భాగమైన తృప్తి పరచలేకపోతున్నారని పలువురు ప్రేక్షకులు వాపోతున్నారు. వివరాలలోకి వెళితే ... ఇటీవల పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రం స్థానిక ఉదయ్‌భాస్కర్ ఏషియన్ థియేటర్‌లో వేశారు. ఈ థియేటర్‌లో వేసినట్లు సమాచారం అందడమే ఆలస్యం పవన్‌కళ్యాణ్ అభిమానులు టిక్కెట్లు కొనేందుకు బారులు తీరారు. ఇదే అదునుగా చేసుకున్న థియేటర్ నిర్వహకులు, సిబ్బంది ఆన్‌లైన్ బుకింగ్ పేరుతో టిక్కెట్లను వారికి సంబంధించిన వారి ఆధారాలతో బుక్ చేసుకుని అదే టిక్కెట్లను బ్లాక్‌లో అధిక ధరలకు అభిమానులకు అమ్ముతున్నారని రిలీజ్‌కు ముందు రోజే పలువురు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా థియేటర్ సిబ్బందితో వాగ్వివాదానికి దిగి ఇక్కడ టిక్కెట్లు ఇవ్వడం లేదంటూ ఫ్లెక్సీలను సైతం ప్రదర్శించారు. పరస్పర వాగ్వివాదం జరగడంతో సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేశారు. ఇక్కడితో ఈ అంశం సర్దుమణిగింది.



సినిమా వేసిన రోజు అధిక సౌండ్‌కు గాను ఒక సౌండ్ బాక్స్ ఉన్నట్టుండి కింద పడింది. దీంతో దాని కింద ఉన్న ఇద్దరు ప్రేక్షకుల తలపై గట్టిగా పడడంతో తీవ్రమైన గాయమై రక్తస్రావం జరిగింది. ఈ ఘటనకు థియేటర్ సిబ్బంది ఏ మేరకు బాధ్యత వహించారో వారికే తెలియాలి. సినిమాకు ఉన్న సౌండ్ సిస్టమ్‌కు, హాల్‌కు ఉన్న సౌండ్ కెపాసిటీ సరితూగుతుందా లేదా అని ఒకటికి పది సార్లు చూసుకోకుండా ఇష్టానుసారం వ్యవహరించారని అక్కడున్న పలువురు ప్రేక్షకులు మండిపడ్డారు. అదేవిధంగా శుక్రవారం రాత్రి కురిసిన ఎడతెరిపి వర్షానికి సినిమా థియేటర్‌లోని పైటాప్‌కు ఉన్న సీలింగ్ ఊడి వర్షపు నీరు కురిసి ప్రేక్షకులపై పడింది. ముఖ్యంగా ఎఫ్,జీ లైన్‌లో ఉన్న ప్రేక్షకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇక మరుగుదొడ్ల విషయానికి వస్తే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రేక్షక స్థాయికు తగ్గట్టుగా నిర్మించకపోవడం, సరిగ్గా కడగకపోవడం వలన తీవ్ర దుర్వాసనకు గురవుతుంటారు.

***-వసూళ్ళు ఫుల్ ... సౌకర్యాలు నిల్***



థియేటర్‌లోకి ప్రేక్షకుడు ప్రవేశించడమే ఆలస్యం ద్విచక్రవాహనంపై వస్తే పార్కింగ్ పేరుతో రూ.20లు, నేల టిక్కెట్ సైతం సుమారు రూ.110లు, ఇంటర్‌బెల్ సమయంలో సరదాగా తిందామని వెళితే .. బయట దొరికే రూ.5,రూ.10ల చిప్స్ పాకెట్ రూ.30కు అమ్ముతున్నారు. ఒకవేళ కుటుంబంతో వచ్చిన ప్రేక్షకుడు ఆ ధరలు భరించలేక బయట కొందామని అనుకున్నా ... గేటుకు తాళం వేసి బయట కొనకూడదు... మా దగ్గరే కొనాలంటూ హుకుం జారీ చేస్తారు. ఈ విధంగా వచ్చిన ప్రేక్షకుడిని నిలువునా దోచుకుంటున్నా కానీ సౌకర్యాలు మాత్రం సరిగ్గా కల్పించడం లేదని పలువురు వాపోతున్నారు. వీటిపై సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించి ఆహ్లాదకరమైన వాతావరణంలో సినీ ప్రేమికులకు వినోదం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

***-తనిఖీలు గాలికి వదిలేసిన ప్రభుత్వ యంత్రాంగం***

రాను రాను సినిమా థియేటర్ల నిర్వహకుల ఆగడాలకు అంతులేకుండా పోతున్నా సంబంధిత శాఖల ప్రభుత్వ అధికారులు కానీ అటువైపుగా కన్నెత్తి చూడడం లేదని సామాన్యులు ఆవేదన చెందుతున్నారు. పిల్లలతో కలిసి సినిమాకు వస్తే విశ్రాంతి సమయంలో వారికి ఖచ్చితంగా తినుబండారాలు కొనాల్సి ఉంటుందని, కాని వారికి నచ్చిన తినుబండారాలు బయట రేటు కంటే రెండింతలు అధికంగా వసూలు చేస్తున్నారని, ఇష్టమైతే కొనుక్కో లేకుంటే మానుకో అని తెగేసి చెప్పుతుండడంతో చేసేదేమీ లేక చిన్నారులకు సర్ది చెప్పలేక అదిక రేట్లు పెట్టి తినుబండారాలను కొంటున్నామని, మరలా సినిమా థియేటర్లపై కన్నెత్తి చూడడం లేదని సామాన్య ప్రేక్షకులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి, సినిమా థియేటర్ల నిర్వహకులు అధిక ధనార్జన ధ్యేయంగా ప్రేక్షకులను నిలువునా దోచుకోకుండా నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని, సక్రమంగా సౌకర్యాలు కల్పించి ప్రేక్షకుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

# వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో రేబిస్ వ్యాధి పట్ల అవగాహన ర్యాలీ

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:*

ప్రాణాంతకమైన రేబిస్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పిటల్ జనరల్ అండ్ ఛాతి వైద్య నిపుణులుడాక్టర్ నరేష్ మామిడి అన్నారు. సెప్టెంబర్ 28న వరల్డ్ రేబిస్ డే సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో రేబిస్ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల్లో అత్యంత ప్రమాకరమైన వ్యాధి రేబీస్ అన్నారు. వీధి, పెంపుడు కుక్కలకు రేబిస్ నిరోధక వ్యాక్సిన్ వేయించాలని పేర్కొన్నారు. కుక్కలు, ఇతర జంతువులు కొరికినా, గీరినా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రజలకు రేబిస్ నివారణ గురించి తెలిపేందుకే అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. పిల్లి, కోతి కరిచినా కూడా




రేబిస్ వ్యాధి రావచ్చని నిరక్ష ్యం చేయవద్దని తెలిపారు. పెంపుడు జంతువులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెన్నెల ఆసుపత్రి డైరెక్టర్లు బయ్యు నారాయణ యాదవ్, బయ్యు దయాకర్ యాదవ్, ఆసుపత్రి సిబ్బంది నాగరాజు, రియాజ్, నజీర్, చైతన్య, పవన్, సాయి, మాధురి, వంశీ, తదితరులు పాల్గొన్నారు

# జాజిరెడ్డిగూడెంలో ఇందిరమ్మ ఇల్లు ముగ్గు కార్యక్రమం

*జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 27(ప్రభాత వార్త):*

జాజిరెడ్డిగూడెం గ్రామంలో చెనగాని రమాదేవి-శంకర్ గారి ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు ఆదేశానుసారం నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మామిడి వీరయ్య, మాదగాని రమేష్, కుంభం యాగయ్య, నాయకులు ఎల్లంల కొమిరెల్లి, మామిడి సత్యనారాయణ, ఆకారపు శ్రీను,



బింగి కృష్ణమూర్తి, చెనగాని రాములు, మామిడి రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల సోషల్ మీడియా యూత్ కోఆర్డినేటర్ మామిడి అనిల్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లల ఖాజా, మాపసుపులేటి సందీప్, కుంభం రవి, చెనగాని శంకర్, చెనగాని శేఖర్ తదితరులు పాల్గొని సహకరించారు.

# పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

*నాగారం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త.*



పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ అన్నారు శనివారం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో పశు వైద్యాధికారులు నిర్వహించిన శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పశువులను ఎదకు రావడానికి మందులు వాడాలని సూచించారు రైతులు పశు వైద్య శిబిరాలను సద్విని చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు గౌడ్ జిల్లా పశు వైద్య అధికారులు డాక్టర్ వెంకన్న డాక్టర్ బత్తుల రవి నవీను నాగరాజు రవి ప్రసాదు ప్రియదర్శిని మోనిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతిని కాపాడుకోవాలి

*నాగారం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త.*



తెలంగాణ సంస్కృతిని కాపాడుకోవాలని పిహెచ్సి డాక్టర్ ఎనగందుల నాగరాజు అన్నారు శనివారం నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా జరిగే బతుకమ్మ వేడుకలను ఘనంగా రాష్ట్ర ప్రజలందరూ ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి తెలియజేసెల జరుపుకోవాలని సూచించారు అనంతరం బతుకమ్మ ఆటపాటలతో మహిళా సిబ్బందితో కలిసి నృత్యాలు చేశారు ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోత్ బిచ్చు నాయక్ డాక్టర్ హర్షవర్ధన్ హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ పి హెచ్ ఎన్ ఓ అరుణ కుమారి సిబ్బంది ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖరారైన పంచాయతీ రిజర్వేషన్లు

*అడ్డగూడూరు, సెప్టెంబర్ 27 ప్రభాత వార్త:*

స్థానిక సంస్థల ఎన్నికలకు మండల పరిధిలో ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచుల రిజర్వేషన్లు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఖరారు చేశారు. ఎంపీపీ, జడ్పిటిసి బీసీ జనరల్, 7 ఎంపిటిసి స్థానాల రిజర్వేషన్లు అడ్డగూడూరు, కోటమర్తి జనరల్ మహిళ, గట్టుసింగారం, జానకిపురం బీసీ జనరల్, చౌల్లరామారం ఎస్సీ మహిళ, డి. రేపాక ఎస్సీ మహిళ, వెల్దేవి బీసీ మహిళ. 17 గ్రామపంచాయతీలో సర్పంచి రిజర్వేషన్ వివరాలు చౌల్లరామారం, కంచనపెల్లి ఎస్సీ మహిళ, బొడ్డుగూడెం, ధర్మారం ఎస్సీ జనరల్, చిన్నపడిశాల, గట్టుసింగారం, కొండంపేట, జానకీపురం బీసీ మహిళ, డి. రేపాక, వెల్దేవి, మనాయికుంట, బీసీ జనరల్, అడ్డగూడూరు, లక్ష్మీ ్మదేవికాలువ, గోవిందపురం, చిర్రగూడూరూ, కోటమర్తి, ఆజ్మీపేట జనరల్ మహిళ, గ్రామాల వార్డు రిజర్వేషన్లను ఎంపీడీవో నిర్ధారించారు. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతోందని గ్రామాల్లో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది.

# అడవిదేవులపల్లి ఎంపీటీసీ, సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు శనివారం అడవిదేవులపల్లి మండల సర్పంచులు, ఎంపీటీసీల రిజర్వేషన్లను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి ఆధ్వర్యంలో అధికారులు ఖరారు చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ సర్పంచ్, ఎంపీటీసీ పదవులకు రొటేషన్ పద్ధతిలో 2024 బిసి కులగణ న ప్రకారం బిసిరిజర్వేషన్లను లాటరీ పద్ధతిలో తీసినట్లు తెలిపారు. మండల పరిషత్ అధ్యక్ష పదవి జనరల్ కేటగిరీ కేటాయించగా, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ పదవి జనరల్ మహిళకు కేటాయించారు. అధికారులు ప్రకటించిన ఎంపీటీసీల రిజర్వేషన్లను పరిశీలిస్తే అడవిదేవులపల్లి 1 బిసి మహిళ, అడవిదేవులపల్లి 2 ఎస్టీ జనరల్, మొలక చర్ల బీసీ జనరల్, బాల్నేపల్లి ఎస్టీ మహిళ, ఉల్సాయి పాలెం జనరల్ కేటగిరికి కేటాయించారు. అదేవిధంగా సర్పంచుల రిజర్వేషన్లను ఈ క్రింది విధంగా అధికారులు ప్రకటించారు. అడవిదేవులపల్లి బీసీ మహిళ, చాంప్లా తండ బీసీ జనరల్, చిట్యాల బీసీ జనరల్, గోనియా తండా బీసీ జనరల్, జీలకర్ర కుంట తండ బీసీ మహిళ, బాల్నేపల్లి ఎస్టీ మహిళ, మొల్కచర్ల ఎస్టీ జనరల్, ముది మాణిక్యం ఎస్టీ జనరల్, నడిగడ్డ ఎస్టీ జనరల్, కొత్త నందికొండ ఎస్టి మహిళ, ఉల్సాయి పాలెం ఎస్టి మహిళ, బంగారికుంట తండా జనరల్, నల్ల మెట్ట తండ జనరల్ మహిళ కేటగిరీలకు కేటాయించినట్లు తెలిపారు.

# దామరచర్ల ఎంపీటీసీ, సర్పంచ్ రిజర్వేషన్ల ఖరారు

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఖరారు జారిచేసింది. దామరచర్ల మండలంలోని 35 గ్రామపంచాయతీలకు సర్పంచుల స్థానాలకు రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. బాలాజీనగర్ తండా బీసీ (మహిళ), బాండావత్ తండా బీసీ జనరల్, బొత్తలపాలెం బీసీ జనరల్, దామరచర్లబీసీ (మహిళ), దిలావర్పూర్ బీసీ జనరల్, గోన్యాతండా బీసీ మహిళ, జైత్రాతండా బీసీ జనరల్, కొండ్రపోల్‌బీసీ మహిళ, మాన్‌అండా బీసీ జనరల్, నూనావత్ తండాబీసీ జనరల్, తూర్పుతండా బీసీ మహిళ, రాజగట్టు ఎస్సీ జనరల్, తాళ్లవీరప్పగూడెం ఎస్సీ మహిళ, తెట్టెకుంట ఎస్సీ జనరల్, వాడపల్లి ఎస్సీ మహిళ, బెట్టెతండా ఎస్టీ జనరల్, బొట్టిగుట్టతండా ఎస్టీ జనరల్, గణేష్పహాడ్ ఎస్టీ జనరల్, కల్లెపల్లి ఎస్టీ మహిళ, కేశవాపురం ఎస్టీ జనరల్, కేజేఆర్ కాలనీ ఎస్టీ జనరల్, లావూరిబిక్యాతండా ఎస్టీ మహిళ, మంగల్ దుబ్బతండా ఎస్టీ జనరల్, నర్సాపురం ఎస్టీ మహిళ, పుట్టలగడ్డతండా ఎస్టీ మహిళ, రాళ్లవాగుతండా ఎస్టీ మహిళ, శాంతినగర్ ఎస్టీ జనరల్, తిమ్మాపురం ఎస్టీ జనరల్, వీర్లపాలెం ఎస్టీ మహిళ, వాచ్యాతండా ఎస్టీ మహిళ, గాంధీనగర్ జనరల్ మహిళ, ఇర్కిగూడెం జనరల్, కెతావతండా జనరల్, కొత్తపేటతండా జనరల్, పార్తునాయక్‌ండా జనరల్ మహిళ రిర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎంపీటీసీలకు రిజర్వేషన్లు ఖరారు...మండలంలోని 14 ఎంపీటీసీలకు రిజర్వేషన్లు ప్రభుత్వం ఖరారు చేసింది. బొత్తలపాలెం బీసీ జనరల్, కల్లెపల్లి బీసీ జనరల్, కేశాపురం బీసీ మహిళా, తాళ్లవీరప్పగూడెం బీసీ మహిళ, తెట్టెకుంట బీసీ జనరల్, దామరచర్ల1 ఎస్టీ జనరల్, దామరచర్ల 2 ఎస్సీ జనరల్, దిలావర్పూర్ ఎస్టీ మహిళ, కొండ్రపోల్ ఎస్టీ జనరల్, వీర్లపాలెం ఎస్టీ మహిళ, వాడపల్లి1 ఎస్టీ మహిళ, వాడపల్లి2 ఎస్టీ జనరల్, కేజేఆర్ కాలనీ జనరల్ మహిళా, నర్సాపురం జనరల్ రిజర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# బ టేకులపల్లి లో కుంభవృష్టి

*టేకులపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*

:మండలంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం వరకు కుండపోత వానతో అనేక గ్రామాలు తడిసి ముద్దయ్యాయి. మండలంలోని వాగులు, వంకలు, చెరువులు, పొంగి ప్రవహించాయి. దీంతో రైతులు సాగు చేస్తున్న పత్తి, మొక్కజొన్న, వరి పంటలకు తీవ నష్టం కలిగింది. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.

మున్సిపల్ కమీషనర్ సిఏచ్. హన్మంత రెడ్డి.

*సూర్యాపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:*



నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆయన జీవితం ఆదర్శంగా తీసుకొని, ముందుకు నడవాలి అని మున్సిపల్ కమీషనర్ సిఏచ్. హన్మంత రెడ్డి అన్నారు, శనివారం నాడు మున్సిపల్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి జయంతి కార్యక్రమాన్నినిర్వహించి నివాళ్లు అర్పించుట జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఇఇ యం. కిరణ్, డీ. ఇ. సత్యారావు, ఆర్వో కళ్యాణి, మున్సిపల్ సిబ్బంది, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం గేయంగా పనిచేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం మండలంలోని పల్లెపాడు గ్రామంలో లబ్ధిదారుడు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య పాల్గొని రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారునికి పట్టు వస్త్రాలు, గోర్రె పొట్టేలును అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లావణ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచులు సుబ్బారి వెంకటేశం, జె నగేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ యూసుఫ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు, సంఘం నాయకులు రచ్చ గోవర్ధన్, గర్దాస్ లింగయ్య, రచ్చ బిక్షపతి, పారుపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లలిత త్రిపుర సుందర దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత



*తిరుమలగిరి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త.*

దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఆరవ రోజు శనివారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అమ్మవారు లలిత త్రిపుర సుందర దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా అర్చకులు భాస్కర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలిత త్రిపుర సుందర దేవిగా అమ్మవారిని అలంకరించి అమ్మవారికి భక్తులు వివిధ రకాల వంటకాలతో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు వై నరేష్ రాపాక సోమేశ్ జమ్మిలాల్ నవీన్ కిరణ్ మహిళలు కమిటీ నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్వపల్లి శ్రీ లక్ష్మి నృహరసింహ సన్నిధిలో ఘనంగా అమ్మవారి కుంకుమ అర్చన పూజ

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్27(ప్రభాత వార్త )*



జాజిరెడ్డిగూడెం మండలంలో అర్వపల్లి శ్రీ లక్షి ్మ నృహసింహ సన్నిదానంలో ప్రతిష్టంచిన కనకదుర్గ అమ్మ వారికి కమిటీ ఆధ్వర్యంలో అర్వపల్లి మహిళామణులు కుంకుమ అర్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యూత్ కమిటీ సభ్యులు మాలదారులు భక్తులు పిల్లలు ఆనందహోత్స వలతో భక్తి పరవశ్యంతో పూజలు నిర్వహించి లోక కళ్యాణం అందరికి అమ్మ వారి దీవెనలు ఉండాలని కోరుకొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాయిని మనోహర్, జిన్నె అశ్విన్, ఎం సాయి, యస్ మాధవ్, సాయి పెయింటింగ్స్, మాల మతాలు అందరు పాల్గొని తీర్ధ ప్రసాదాలు అమ్మవారి చీరలు పొందారు

# రిజర్వేషన్లపై ఎంపీడీవో కార్యాలయంలో డ్రా

*తిరుమలగిరి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎల్ రమేష్ బాబు ఆధ్వర్యంలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల వార్డువైస్ మహిళ రిజర్వేషన్లపై డ్రా తీయడం జరిగినది. ఎంపీటీసీ లా రిజర్వేషన్ మామిడాల ఎస్టీవెలిశాల ఎస్టి మహిళా తొండా ఎస్సీ తాటిపాముల బీసీ మహిళ గుండెపురి బీసీజలాల్పురం జనరల్ గా డ్రాలో వచ్చాయని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి లాజర్ , తాసిల్దార్ బి హరి ప్రసాద్ ఎంపీ ఓ ఏ భీమ్ సింగ్ మరియు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్ల కేటాయింపు ఖరారు

*ఆత్మకూరు ఎస్, సెప్టెంబర్ 27, ప్రభాత వార్త..*



ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికల కోసం రిజర్వేషన్ల ను శనివారం అధికారులు ఖరారు చేశారు. ఎంపిటిసి, జడ్పీటీసీ, ఎంపీపీ, గ్రామ సర్పంచుల తో పాటు వార్డు సభ్యుల రిజర్వేషన్ లను అధికారులు విభజన కేటాయింపులు చేశారు. ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని 30 గ్రామ పంచాయతీలు, 15ఎంపిటిసి లు 274వార్డుల కు ప్రభుత్వం నూతనం గా ప్రవేశ పెట్టిన 42శాతం బీసీ రిజర్వేషన్ ను ఆధారం చేసుకుని రాజకీయ అఖిల పక్షాల నేతల సమక్షం లో కేటాయింపులు కరారు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి శ్రీనివాస్ నాయక్, ఎంపీడీవో హఫీజ్ ,తహసిల్దార్ హమీన్ సింగ్ ఆధ్వర్యంలో 274 వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేశారు. బీసీ వార్డులు 85, ఎస్సీ 43, ఎస్ టి 82,జనరల్ 64, గా కేటాయించి ఇందులో 33శాతం మహిళా రిజర్వేషన్ కోసం వార్డుల ను డ్రా పద్ధతుల్లో విభజించారు. మొత్తం 274 వార్డుల్లో 156 పురుషులు కాగా 118మహిళల కు కరారు చేశారు. వీటితో పాటు జిల్లా స్థాయిలో సర్పంచ్, ఎంపిటిసి ల రిజర్వేషన్లు కేటాయించారూ. 30గ్రామాల సర్పంచ్ కేటాయింపుల్లో ఎస్సీ 5, బీసీ లు 10, ఎస్టి లు 9, జనరల్ 6, గా కేటాయించారు. అదే విధంగా 15 ఎంపిటిసి స్థానాల కు బీసీ లు 6, ఎస్సీ లు 3, ఎస్టీ లు 2, జనరల్ 4, గా కేటాయించారు. ఇందులో ను 33శాతం మహిళల కు కేటాయించారు. మండల పరిషత్ అధ్యక్షులు గా బీసీ మహిళ జడ్పీటీసీ సభ్యుల గా కూడా బీసీ మహిళ గా కరారు చేశారు.

# శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాల్‌లో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ,డెంటల్ హాస్పిటల్, రాయల్ డయాగ్నోస్టిక్స్, బయోమేల్, గ్యాప్మెడ్, బోర్న్ వే దావాఖానల సౌజన్యంతో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని సుమారు 500 మందికి ఉచిత వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. అలాగే దంత వైద్య విభాగంలో అనేక రోగులు లబ్ధి పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, బీజేపీ గ్రామ శాఖ అద్యక్షులు లోడి వెంకటయ్య గౌడ్ , బండారీ సత్యనారాయణ, మురారీశెట్టి మల్లేశం పాల్గొని శిబిరాన్ని ప్రారంభించి, గ్రామీణ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు నిత్య జీవితంలో అనేక రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నప్పటికీ అందరికీ సకాలంలో వైద్య సేవలు అందించడం కష్ట సాధ్యమవుతోందన్ని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, వైద్య సేవలను సమాజానికి చేరువ చేస్తున్న సంధ్య మల్టీ స్పెషాలిటీ, డెంటల్ హాస్పిటల్ తో పాటు సహకరిస్తున్న సంస్థలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సాయికిరణ్, డా. సుధీర్ రెడ్డి, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కర్తాల శ్రీనివాస్, బయోమెల్ ఎం.డి సిద్ధులు, హాస్పిటల్ సిబ్బంది గంధమల్ల మధు, నరేష్, శిరీష, సౌమ్య, శృతి, గాయత్రి, రాజేష్, శివాజీ యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, ఎండీ అజీమ్, మొలుగూరి సత్యనారాయణ, యాస గోవర్ధన్ రెడ్డి, పంజాల కాశీనాథ్, మజ్జిగ వెంకన్న, కోరే అశోక్, లోడి రవి, మజ్జిగ శ్రీశైలం, పంజాల మధు, యాస శ్రీకాంత్, మరాఠీ శ్రీశైలం, లోడి నిఖిల్, మల్గ క్రాంతి, కోరే మహేష్, పంజాల రాజు, పంజాల వివేకానంద, లోడి మహేష్, నాతి వినయ్, కోరే హరీష్, లోడి మణికంఠ, ఎండీ యూనుస్, చేపూరు సోమేశ్వర్ సాయి, లోడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండల సర్పంచ్ ల రిజర్వేషన్ వివరాలు

*వలిగొండ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త.*

స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచుల రిజర్వేషన్ వివరాలు వలిగొండ బీసీ జనరల్, అక్కంపల్లి జనరల్, ఆరూరు ఎస్సీ జనరల్, చిత్తాపురం ఎస్సీ మహిళా, దాసిరెడ్డిగూడెం ఎస్సీ జనరల్, ఏ జిల్లా గూడెం బీసీ జనరల్, గోకారం జనరల్, గొల్లెపల్లి బీసీ మహిళ, గోపరాజుపల్లి ఎస్సీ జనరల్, గుర్నాథ్ పల్లి బీసీ జనరల్, జాలు కాలువ బీసీ మహిళ, జంగారెడ్డిపల్లి జనరల్, కంచనపల్లి జనరల్, నెమలి కాల్వ ఎస్సి మహిళ, పహిల్వాన్ పురం బీసీ మహిళ, పొద్దుటూరు ఎస్సీ జనరల్, పులిగిల్ల ఎస్సీ మహిళా, రెడ్ల రేపాక బీసీ జనరల్, సంగం బీసీ మహిళ, చేర్చిపల్లి బీసీ జనరల్, లింగరాజు పల్లి జనరల్, లోతుకుంట జనరల్ మహిళ, ఎం తుర్కపల్లి బీసీ జనరల్, ముద్దాపురం జనరల్ మహిళ, మాందాపురం బీసీ మహిళ, మొగిలి పాక బీసీ జనరల్, నాగారం బీసీ జనరల్, నరసయ్య గూడెం జనరల్ మహిళ, నా తాళ్ల గూడెం జనరల్ మహిళ, సుంకిశాల జనరల్ మహిళ, టేకుల సోమవారం బీసీ మహిళ, వెల్వర్తి జనరల్ మహిళ, వేములకొండ బీసీ జనరల్, వెంకటాపురం జనరల్ మహిళ, నర్సాపురం బీసీ మహిళ, దుప్పల్లి జనరల్, వర్కట్పల్లి బీసీ మహిళ గా ప్రభుత్వం రిజర్వేషన్ ఖరారు చేసింది.

# మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

**కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగోని సీతారాములు**

**కట్టంగూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త,** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భారీ బహిరంగ సభలో వైన్ షాపులలో (మద్యం దుకాణాలలో) కల్లుగీసొసైటీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాట ఇచ్చి ఇప్పుడు మాట తప్పడం సరికాదని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు అన్నారు. కట్టంగురు మండల కేంద్రంలో శనివారం స్థానిక సాందీపని హైస్కూల్ లో నిర్వహించిన కల్లుగీత కార్మిక సంఘం 4 వ మండల మహాసభ కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం గౌడ కులస్తులకు 25 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిం దేనని కల్లుగీత సొసైటీలు టీఎఫ్టీఎ గ్రామాలకు మద్యం షాపులలో రిజర్వేషన్ కల్పించాలని, ఇటీవల గౌడులకు 15 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీతా కార్మికులకు ప్రయోజనం ఏమీ ఉండదన్నారు. కల్లుగీత సొసైటీలకు టీఎస్సీ గ్రామాలకు మాత్రమే ఇవ్వాలన్నారు. అదేవిధంగా 25 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్యం షాపులలో రిజర్వేషన్ పెంచితే ప్రభుత్వానికి లాభం తప్ప నష్టం ఉండదన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలన్నారు. ప్రమాదానికి గురైన గీతా కార్మికులకు ఇవ్వాల్సి పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులను వెంటనే విడుదల చేయాలన్నారు. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, రక్షణ కవచాలను తక్షణమే అందించాలని



డిమాండ్ చేశారు. 50 ఏండ్లు నిండిన వృత్తిదారులందరికీ పెన్షన్ వృత్తికి ఉపయోగపడే విధంగా కల్లుగీతా కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందించాలన్నారు. అనంతరం 16 మంది తో నూతన మండల కమిటీ ని అధ్యక్ష, కార్యదర్శును ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ వెంకన్న, కొప్పుల అంజయ్య, నకిరేకల్ మండల అధ్యక్షులు గుడుగుంట్ల బుచ్చిరాములు, కట్టంగూరు మండల కార్యదర్శి దండేంపల్లి శ్రీను, మండల అధ్యక్షులు మాద శ్రీను,జిల్లా ట్రైనర్ కాటమయ్య రక్షణ కమిటీ సభ్యులు పొడిచేటి వీరయ్య, మండల సహాయ కార్యదర్శి గుండాల నాగేష్, మండల కమిటీ సభ్యులు కొప్పుల రాములు, కారింగు సత్తయ్య, పనస యాదయ్య, గుడుగుంట్ల వెంకన్న, బంధారపు అచ్చులు, గుడుగుంట్ల రామస్వామి, నాగయ్య, సైదులు, రాజు, దండేంపల్లి అంజయ్య, సత్తయ్య, పొలాగోని వెంకన్న, మాద రాజయ్య, దోరెపల్లి ఏడుకొండలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నార్మల్ డైరెక్టర్‌గా కర్నాటి జయశ్రీ

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :**



నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం (నార్మల్) డైరెక్టర్‌గా చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన కర్నాటి జయశ్రీ ఉప్పలవెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన జయశ్రీ విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పాల ఉత్పత్తిదారుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. నార్మల్ అభివృద్ధికి సమర్థవంతమైన చర్యలు తీసుకుంటాను అని స్పష్టం చేశారు. తన గెలుపుకు సహకరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకి, తమకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ..**



**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 27 :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ పౌరుషానికి మారుపేరు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన నల్గొండ జిల్లా నుండి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేయడం జిల్లా అదృష్టం అని అన్నారు. స్వతంత్ర సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ సాధన కోసం ముందుండి పోరాడారని, సమైక్రాస్త్రంలో తెలంగాణకు అన్యాయం జరిగితే సహించలేక తృణప్రాయంగా తన మంత్రి పదవికి రాజీనామా చేశారని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకొని తాను సైతం తెలంగాణ కోసం మంత్రి పదవిని రాజీనామా చేశానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ పేరున వ్యవసాయ విశ్వ విద్యాలయానికి పేరు పెట్టడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుపై ఆడిటోరియాన్ని కట్టిస్తామని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి రోజున సుమారు 2400 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటిసిలు ప్రారంభించుకోవడం సంతోషమని తెలిపారు. చదువుకున్న నిరుద్యోగులు ప్రభుత్వంతో పాటు, ప్రైవేట్ లో ఉద్యోగాలు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. తెలంగాణ చరిత్ర ఉన్నంత వరకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనాభా ప్రతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రకటించడమే కాకుండా ప్రత్యేకంగా జీవో తీసుకు వచ్చిందని, ఈ విషయంపై పలుసార్లు క్యాబినెట్ సమావేశంలో ఆలోచించి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల కేంద్రం నుండి వచ్చే ఆరువేల కోట్ల రూపాయలు రాష్ట్రం నష్టపోయిందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి ,బీసీ సంక్షేమ శాఖ అధికారి ,పి డి హౌసింగ్ రాజ్ కుమార్,బి సి సంక్షేమ సంఘం ప్రతినిధులు సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :**



స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ తొలి తరం ఉద్యమ కారుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కంచర్ల గౌతమ్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపారని, బాపూజీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 లో మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలివేసిన గొప్ప నిబద్ధత కలిగిన నాయకుడని పేర్కొన్నారు. 1969 నుండి వరకు తొలి మలి తెలంగాణ ఉద్యమంలో పూర్తిగా నిలిచిన గొప్ప వ్యక్తి అని ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. బాపూజీని స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరు ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కందిమల్ల శిశుపాల్ రెడ్డి, మర్రి జలంధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చిన్నస్వామి నాయకులు ఏర్పుల నరసింహ, గంట్ల రవీందర్ రెడ్డి, ఆవుల జానయ్య, బుంగపట్ల తిమ్మయ్య, గుండెబోయిన నరసింహ, చేకూరి మల్లేష్, గుజ్జరి యాదగిరి, గంజి శ్రీను, జెల్ల నరసింహ, వడ్డేపల్లి మురళి పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళి

**చేనేత భరోసా అమలుచేసి కార్మికులను ఆదుకోవాలి**

**నల్గొండ టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధుడు బడుగు బలహీన వర్గాల పితామహుడు కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో చేనేత వృత్తి రక్షణ చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టిన నాడే వారికి నిజమైన నివాళి అని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ అన్నారు.శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని పాలకేంద్రం దగ్గర గల ఆయన విగ్రహానికి తెలంగాణ చేనేత కార్మిక సంఘం, తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. స్వాతంత్ర పోరాటంలో పాల్గొని నాడు తెలంగాణ పోరాటంలో మంత్రి పదవి కి రాజీనామా చేసిన మహా నాయకుడు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేడు తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత వృత్తిరక్షణ వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రకటించిన పథకాలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. చేనేత భరోసా రుణమాఫీ ప్రకటించి సంవత్సరం పూర్తయిన అమలు చేయలేదని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా జియో టాగ్ కలిగిన చేనేత కార్మికులందరికీ చేనేత భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ



వెంటనే లక్ష రూపాయలు ప్రకటించిన విధంగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత వస్త్రాలకు జీఎస్టీ ని పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు ఆరోగ్య బీమా పథకం చేనేత కార్మికులందరికీ వర్తింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంజి నాగరాజు, మహిళా కార్యదర్శి మిర్యాల శ్రీవాణి, సంఘ సభ్యులు వనం రాములు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పసునూరి యోగానందం, సురపల్లి భద్రయ్య, గంజి రాజేష్, మిరియాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# పిఏపల్లి అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ పండుగ సంబరాలు

**పెద్ద అడిశర్లపల్లి, 27 సెప్టెంబర్ ప్రభాతవార్త:**



పిఏపల్లి మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ లో ఐసీడీఎస్ ప్రాజెక్టు పీఏ పల్లి సెక్టర్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తంగేడు,గునుగు, చేమంతితో పాటు తీరొక్క పూలను సేకరించి బతుకమ్మలను అందంగా పేర్చి అంగన్వాడీ కేంద్రం ఆవరణలో పెట్టి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ పాటలు పాడి బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరిగింది , ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ రజిత మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, తల్లులు, ఆయాలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ జయంతి

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27**

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నార్కట్పల్లి నందు బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి నిర్వహించడం జరిగింది. తర్వాత అనాధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమేష్. మరియు నార్కట్పల్లిమండల పద్మశాలి యువజన సంఘం,అధ్యక్షుడు చెరుపల్లి రఘుపతి, పెండెం వెంకటేశం, గర్దాస్ వెంకటేశ్వర్లు,ఈపూర్ నరసింహ, కొంపెల్లి సైదులు, చిరుమర్తి అశోక్,పాల్గొనడం జరిగింది, నార్కెట్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీ ఉమేష్, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఘనంగా నివాళి అర్పించడం జరిగినది.

## బిజెపి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఘనంగా సన్మానం

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 వ తేదీ నుంచి సేవా పక్షం 2025 కార్యక్రమం లో భాగంగా ఈరోజు నార్కెట్‌పల్లి మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సన్మానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా బీజేపి పార్టీ ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మన ప్రధానమంత్రి 75 వసంతాలు పూర్తి చేసు కుంటున్నందున ఈరోజు దివ్యాంగులను సన్మానించటం జరిగింది అన్నారు. వృద్ధులు వికలాంగులు వితంతు పెన్షన్లు కేంద్ర ప్రభుత్వ నిధుల నుంచే ఇస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేడ బోయిన శ్రీనివాస్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్ మాజీ మండల అధ్యక్షుడు కొరివి శంకర్,మండల ఉపాధ్యక్షుడు నోముల రాజు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మల్లెబోయిన రమేష్,సీనియర్ సిటిజన్ పాల్వాయి భాస్కర్ రావ్, పానుగుండ్ల శివ బొల్లెద్దు రామలింగం, పసునూరి సంపత్,కొత్త మహేష్,దినేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కుంకుమార్చనలు

**భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు**



**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27** సకల శుభాలను కలిగించే దుర్గమ్మ తల్లి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను మండల మంతట ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మి రూపంతో భక్తులకు దర్శనం ఇచ్చారు.మహాలక్ష్మి అవతారం శుక్రవారం కలిసి రావడంతో మరింత శ్రద్ధ భక్తులతో అందరికీ సకల అభీష్టాలు నెరవేరి అష్టైశ్వర్యాలు ప్రాప్తించాలని ఘనంగా పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్యుల వాసవి భవన్ లో. 13వ వార్డు కనకదుర్గ నగర్ లో కొలువుదీరిన కనకదుర్గ అమ్మవారి మండపంలో అమ్మవారి సన్నిధిలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు నీడిగొండ భగవాన్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి శత నామాలతో కుంకుమార్చన నిర్వహించి తమ కుటుంబాలు, అదే విధంగా గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రాహ్మణవెల్లంలలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 27** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని శనివారం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి చెరుపల్లి గోపాలకృష్ణ కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు చెరుపల్లి పరమేశం. పరమేష్ రఘుపతి రాములు చెరుకుపల్లి జై నరసింహ ఆనందు కోడి భవ ఋషి పెండెం నరసింహ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు వేణు విజయ్ రామ చంద్రశేఖర్ ఈపూడి వెంకటేశ్వర్లు. మరియు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జనాభా ప్రతిపాదికన వార్డు రిజర్వేషన్లు ప్రకటించాలి...

**నార్కట్పల్లి ప్రభాకర్ సెప్టెంబర్ 27.**

నార్కట్ పల్లి మండలంలో వివిధ గ్రామాలలో ముఖ్యంగా మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ అయినటువంటి ఎల్లారెడ్డి గూడ గ్రామంలో సంబంధిత వార్డు సభ్యుల రిజర్వేషన్ ఎంపిక విధానంలో అధికార నేపంతో, కొంతమంది వ్యక్తుల సూచన మేరకు, స్థానిక అధికార యంత్రాంగం ,తమ ఇష్టానుసారంగా వాడు రిజర్వేషన్లను ప్రకటించిందని .దీన్ని బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని బహుజన సమాజ్ పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మేడి వాసుదేవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అనే పద్ధతి అమలు చేస్తాం అని ప్రగల్భాలు పలికిన అధికార కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఓట్లు అధికంగా ఉన్నచోట బీసీ రిజర్వేషన్ కేటాయిస్తూ, అదే విధంగా బీసీ ఓటర్లు అధికంగా ఉన్న వార్డులో ఎస్సీ రిజర్వేషన్ కేటాయిస్తూ, ఈ డ్రా తీసే పద్ధతి ఈ ప్రజాస్వామ్య దేశంలో సరైన పద్ధతి కాదని దీని ఉపసంహరించుకొని , తక్షణమే బీసీ జనాభా ఎక్కువ ఉన్నచోట బీసీ రిజర్వేషన్, ఎస్సీ జనాభా ఎక్కువ ఉన్నచోట ఎస్సీ రిజర్వేషన్లు ప్రకటించాలని అధికారులను కోరారు.



అధికార పార్టీ నాయకులు మరియు అధికారులు బహుజన ప్రజల బ్రతుకులతో ఆడుతూ డ్రా తీస్తున్నారని, ఇది చాలా నీచమైన చర్యని వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ ఓట్ల చోరీ జరిగిందని ప్రచారం చేస్తుంటే, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పంచాయతీ ఎన్నికల్లో సీట్ల చోరీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వార్డు రిజర్వేషన్లను హేతుబద్ధంగా మార్చకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఎల్లారెడ్డిగూడెం బిఎస్పి నాయకులు ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల కార్యదర్శి పాలే మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దిలీప్, సీనియర్ నాయకులు మేడి అశోక్, నారపాక రాజు , ఇంద్రకంటి లింగస్వామి లింగస్వామి, దండు ప్రశాంత్, సోషల్ మీడియా భూపాల్ మేడి రామ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఈ కేవైసీ పూర్తి చేయాలి

**డి.ఆర్.డి.ఓ వై.శేఖర్ రెడ్డి**




**కట్టంగూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** మండలంలోని ప్రతి ఒక్క ఉపాధిహామీ కూలీకి ఈ కేవైసీని పూర్తి చేయాలని డి.ఆర్.డి.ఓ. వై.శేఖర్ రెడ్డి సూచిం చారు. శనివారం కట్టంగూర్ మండలం లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛ సేవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధిహామీ కూలీలకు ఈ కేవైసీని పూర్తి చేయాలని, పిఎం ఎస్.బి.వై. చేయాలని, జాబ్ కార్డ్ అప్డేట్ చేయాలని




ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీకి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అదే విధంగా సెర్ప్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. వారిని ప్రతి ఒక్కరూ సంఘంలో లేనివారిని చేర్పించాలని, ఏ ఒక్కరు గ్రామంలో మిగలకుండా చేయాలని సూచించారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా రంగోలి నిర్వహించి, అందరితో ప్రతిజ్ఞ చేపించి, ఎంపిడిఓ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. జల సంచయ్ జలభగీరథ కార్యక్రములో నల్లగొండ జిల్లాను జాతీయ అవార్డు రావడంతో చాలా సంతృప్తగా ఉందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పేరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, ఏపీడి నర్సింహా రావు, డిపిఎం మోహన్ రెడ్డి, మండల విద్యాధికారి అంబటి అంజయ్య, ఎంపీఓ స్వరూపారాణి, ఏపిఓ కె.రామ్మోహన్, ఏపిఎం కే.రాములు, కట్టంగూర్ పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్, సీవోలు, వివో లు ఎఫ్ఏ లు పాల్గొన్నారు.

## లలిత త్రిపురసుందరి దేవిగా దుర్గామాత దర్శనం

**కట్టంగూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త,**

దేవీ శరన్నవరాత్రుల్లో ఆరవ రోజు అయిన శనివారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం, శ్రీఉమా నాగ లింగేశ్వర ఆలయం, శ్రీసాయిమణికంఠ దేవాలయాలలో శ్రీ దుర్గామాత పూజల్లో శ్రీలలిత త్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా శ్రీ ఉమానాగలింగేశ్వర ఆంజనేయస్వామి ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్ శర్మ మాట్లాడుతూ కనకదుర్గ అమ్మ వారు శ్రీ లలితాత్రిపుర సుందరీదేవిగా దర్శనం ఇస్తున్నారని, అమ్మవారు శ్రీ చక్ర అధిష్టానశక్తిగా, పంచదశాక్షరీ మహామంత్రాధి దేవతగా వేంచేసి తనని కొలిచే భక్తులను, ఉపవాసకులను అనుగ్రహిస్తున్నదన్నారు. శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిని ఆశ్రయిస్తే సకల ఈతి,బాధలు తొలగి పోతాయని భక్తుల విశ్వాసమన్నారు. ఆయా దేవాలయాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆలయ పూజారులు శ్రీ రామడుగు శ్రీనివాస్ శర్మ, కొటారు సత్యనారాయణ శర్మ, శ్రీరాముడు అశ్విన్ శర్మ, శ్రీ ఉమా నాగ లింగేశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ ఛైర్మన్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, కడవేరు మల్లికార్జున్ దంపతులు, రాపోలు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి ఆంజనేయులు దంపతులు, గుడిపాటి పద్మ, మద్దెల పద్మ, కడవేరు పూలమ్మ, భక్తులు పాల్గొన్నారు.



## సుధా రాజు 15 వ వర్ధంతి

**నకిరేకల్ లయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో 350 మందికి అన్నదానం**

***ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 27***

లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ మల్టీ నేషనల్ కోఆర్డినేటర్ పిఎంజేఎఫ్ లయన్ ఎస్ మనోహర్ రాజు సతీమణి సుధా రాజు గారి 15వ వర్ధంతి సందర్భంగా నకిరేకల్ లయన్స్ క్లబ్ సెంటీనియల్ క్లబ్ నవ్య క్లబ్ ల ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం నకిరేకల్ మెయిన్ సెంటర్లో 350 మందికి అన్నదానం చేయడం జరిగింది. నకిరేకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఫాస్టు డిస్టిక్ గవర్నర్ డాక్టర్ వై మోహన్ రెడ్డి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కందాల పాపిరెడ్డి డిసి మెంబర్లు ఎర్రన్నశబులింగారెడ్డి శేఖర్ శెట్టి వృద్ధాశ్రమం ట్రస్ట్ చైర్మన్ ఎన్ రామ్మోహన్రావు సెంటీనియల్ క్లబ్ అధ్యక్షుడు కందాల ప్రేమ్ నాథ్ రెడ్డి, క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ బాణాల రామ్ రెడ్డి,లయన్స్ క్లబ్ కార్యదర్శి సూర్యచంద్రరావు, సెంటినియల్ కార్యదర్శి కందాల వెంకటరెడ్డి,లయన్స్ క్లబ్ కోశాధికారి అండెం వెంకన్న,కందాల నారాయణరెడ్డి,కనుకుంట్ల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

